శ్రీ

చిరకారినాటకము.

—————:o:—————

ఇది

బళ్ళారిలోనున్న డిస్ట్రిక్టుకోర్టు వకీలు

“ఆంధ్రనాటక పితామహ” యను బిరుదువహించిన

ధర్మవరము-రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవలన ప్రకటింపఁబడినది

మొదటి కూర్పు.

బళ్ళారి

రమావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

[క్రయము రూ. 1-0-0.]

శ్రీ

పీఠిక.

ఈచిరకారినాటకమునందలికథ భారతమునందలి శాంతిపర్వములోనిది. అందిది మిగుల సంగ్రహముగ నున్నను నిందతివిస్తృతమై నాటకకర్తలకుంగల నిరంకుశస్వాతంత్ర్యమును జాటుచున్నది. నాటకకర్తల కిట్టిస్వాతంత్ర్యముండదేని, దృశ్యప్రబంధముల యుత్పత్తియే లోకమున లేకపోవునని నిస్సందేహముగఁ జెప్పవచ్చును. ఈవిషయము నాటకపాఠకమహాశయులకు విదితమే. ప్రతినాటకకర్తయుఁ బ్రేక్షకులమనంబు నాకర్షించునిమిత్తము మూలములోని కథను నుచితరీతిని బెక్కు-భంగుల విశృంఖలముగఁ బ్రకృతికి నవిరోధముగ మార్చి రస మట్టిపడునట్లు చేయుట సహజము. అట్లు చేసిరనే, యదిసామాజకచిత్తాకర్షమును, రంజకమునునై సమీతార్థనిర్వహణ మొనర్పఁజాలును. నెయ్యేల? ఇంచుకయును, కథాపరిణామమును, సంవిధాననిపుణతయు, బొందక నాటకములు రుచింపవనియు, ప్రదర్శనార్హములుకావనియు నాయాశేము.

2. ఈచిరకారి నాటకమున నీకథావిపరిణామము మెండు. ఇక్క-థావిపరిణామమునకుమూలము. మూలములోని "వినుమొక్క-కారణంబున మునిపత్నిపైఁ గోపించి చంపఁ గొడుకుఁబంచి" ఒక్క-కారణం బనుటయే? దానినాధారము చేసికొని కోపకారణమును వివరించువ్యాజమున విశృంఖలముగ మార్చి పాఠకులకు నీతివృత్తముత్పాద్యమని భ్రమపుట్టునట్లు గనుంగొందు జిత్రముగ నైదంకలముగ రచించిన బ్రహ్మశ్రీ రామకృష్ణకవిగారి ప్రజ్ఞావైశద్యము నెంతని పొగడవలయు.

3. పురుషులకు జారిణీత్వశంకచేఁగాక మఱిదేనను భార్యం జై చంపునంతటి కోపము గలుగదని తెల్పుటకు గాబోలు మోహినికిం బురుషవేషమువైచి చంద్రరేఖతో సరసాలాపము లాడుచు, ముద్దు పెట్టుకొనుచుండ మేధానిధి దర్శించినట్లు యీకథను కల్పించినాఁడు. ఈకల్పన కవియొక్క ధర్మజ్ఞతను, సంస్కర్తృత్వమును, వెల్లడింపుచు, స్త్రీలేవిధమున పరపురుషాను భుక్తలైనను, బహిత్యాజ్యలే? స్త్రీలకు పురుషులతోడి సహాసనక్రీడాసల్లాపాదులు అనర్థక ప్రదములగుటంజేసి బహిత్యాజ్యములని సూచించుచున్నది. ధర్మసంస్కరణము సంఘాభివృద్ధికిని, నీత్యభివృద్ధికిని మార్గములు కావని యెవరు చెప్పగలరు?

4. మూలమున కథానాయకుండగు మేధానిధి మునియని చెప్పియుండ, నిందురాజని చెప్పుటకు హేతువులేక పోలేదు. ముని యని చెప్పిన మునులకు భార్యను వీడి చిరకాలము ప్రవాసము చేయ వలసినంత ప్రసక్తియుండదు. రాజని చెప్పిన వేటకుగాని యుద్ధాదులకు గాని భార్యనువిడిచి ప్రవాసము చేయవలసినంత యవకాశము గలు గుటయేకాక, యీయనల్పకథాకల్పనాచిత్రలేఖనమునకు నుచిత మగు సుధాసఖ్యము నబ్బునుగదా? రాజని చెప్పకపోయిన, మోహిని యవతరించుటెట్లు? మోహినిగానున్న, భార్యతో పురుషవేష మున నేకాంతమున ముద్దులాడుచు సరసాలాపములాడుచు నాట లాడుకొనునంతటి చనువుగల స్త్రీయెట్లు లభింపవలయును? వాస్తవ పురుషుడైన భార్యకు పాతివ్రత్యభంగము గలుగుగదా? పునః పరి గ్రహణాప్తియెట్లగును?

5. శ్రావ్య ప్రబంధములకంటె దృశ్య ప్రబంధములు శ్రేష్ఠము లనుటకు కథాకల్పనయుఁ, దదుచితపాత్రపోషణయు, దానికిఁదగిన వాగ్రచనయు రసావిర్భావచణంబగు పదప్రయోగంబును ప్రదర్శ

నాస్వాస్థ్యమైన సంవిధానము మొదలగునవి కారణములు. రామకృష్ణ కవిగారి యీనాటకముననేగాక యితరనాటకములయందును నివి సంపూర్ణముగనుండి వారి "యాంధ్రనాటక పితామహుడ"ను బిరుదమును సార్థకపఱచుచు, ఆంధ్రము నాటకోచిత భాష కాదను నవాచ్య వాదమును నసత్యము చేయుచున్నవి. వీరి నాటకములు చదువ నపుడెల్ల సాని పెద్దనగారి యుత్పలమాలిక సామాజికుల మనః ఫలకముల నలంకరింపక పోదు. ఈయపూర్వ నిర్మాణచాతురీధురీణత వీరి [illegible]బ్బె నాయని విస్మయము గొలిపెడిని.

6. ఈచిరకారి నాటకమున, చిత్రనళీయాదులందున్నంత భాషా గాంభీర్యమున్నట్లు తోపదుగాని, కథాసంవిధానము, సంవిధాన చాతురి, కల్పనావైదగ్ధ్యము మొదలగునవి నాసికిం గౌరవడవని నా యాశయము. నిక్కమూరసిన నాటకములందివియే ముఖ్యములు. భాషాగాంభీర్యాదు లంతగ పాటింపబడలేదు. ప్రేక్షక జనచిత్తాకర్షణ సామర్థ్యమొక్కటియున్న చాలును. ఇది పైవానికి ధీనమైనను, ముఖ్యముగ ప్రదర్శకుని యాధీనముననుండును. వీనికి ప్రణాళికా వైశద్యము ముఖ్యసహకారి. భాషా గాంభీర్య మించుకేనియు లేక భాషా సౌష్ఠవ మేమూలనోయుడగి, రసోచిత లలితమృదుపద ప్రయోగము సున్నయైయుండినను, సంవిధాన నైపుణ్య ముండుటం జేసియో ప్రదర్శన నైపుణ్యముచేతనో, ప్రేక్షకుల మనంబాకర్షింపజాలి భాషా వేత్తలకుగూడ విస్మయము నాపాదింప సమర్థములై వేనవేలు ద్రవ్యము సంపాదింప సమర్థములై మన్ననకుం బాత్రములై యలరు నాటకము లెన్నియోగలవు. వేషాడంబర మెంత కార్యకారియగునో, మహాశయ తెలుపంగనది కాదు. నాటకములకు ప్రదర్శన నైపుణ్యమే మనోహర వేసము. ఈవేషాడంబర మెంతయున్న నంతయధికముగ

నాటకములు రుచించును. ఒక్కొక్కతరి విద్యావంతునికిని, వేషాడంబరము లేమి విద్యాహీనత నాపాదించునట్లు తన్నైపుణ్యముచే నెన్నియో నాటకములు రసహీనములై ప్రేక్షకుల శిరోవేదనమునకును, పలాయనమునకును హేతువులగుచున్నవి. కావుననే యల్లసాని పెద్దన కృతిరచనకు "వాచక పాఠకోత్తముల్" యని కారణముగా చెప్పినవాఁడు. వాల్మీకి రామాయణమురచించి సమీచీన ప్రదర్శకులకై నిరీక్షించుచుండినది రసికులకు విదితమే? శ్రావ్య ప్రబంధములస్థితియిట్లుండ యింకదృశ్య. ప్రబంధముల నడుమేల యునా? అదియేమి నైపుణ్యమోగాని బళ్ళారి సరసవినోదిని సభవారు యెట్టినాటకమునైనను, తమప్రదర్శన విశేష విధానమున ఉత్తమనాటకము గావించి గ్రంథకర్తకు దిగంత విశ్రాంతకీర్తి గల్పించి సహారధన సన్మానముల కలిగించుచున్నారు. దీనికి యీ కవి గారి శిక్షయే కదా కారణము?

7. ఇందలి యన్యభాషాప్రయోగమునకు జనుల సహాస కరతాళాపేక్షయు, రంగస్థల సిద్ధసహాతి సమాకాంక్షయుగాక మరియేది? వానికదియే ముఖ్యసాధనము. స్వభాషాపద ప్రయోగ రసగ్రహణపారీణత యెవ్వరికో యొక్కరికుండిన యుండుగాని, ప్రేక్షకుల కెల్లరకుంగలదా?

8. ఇట్టి సంవిధాన చాతుర్యముగల యీనాటకమున సావిర్భావ చమత్కృతి లేకయుండునా? వీరి నాటకములు ఆబాల గోపాలము సుప్రసిద్ధములగుటయే పైవిషయము స్థిరపరచుచున్నవి. ఇందలి రసపుష్టిగల పద్యముల పాఠకులే రసాస్వాదనముగావించి సంతసించుదురుగాక. సుప్రసిద్ధులగు ఈ కవిగారినిగురించియు, వీరి నాటకములగురించియు మిక్కిలి యుపోద్ఘాతము వ్రాయ నక్కరలేదని యింతటితో విరమించుచున్నాను.

చింతలపల్లి. నరశింహశాస్త్రులు,
మునిసిపల్ హైస్కూలు
ప్రధానాంధ్రోపాధ్యాయులు.

బళ్ళారి,
4—8—19.

శ్రీ

ఈనాటకమున ముఖ్యపాత్రలు తత్ప్రవేశస్థలములు.

పురుషులు.

1. మేధానిధి—(మిథిలాపురరాజు) అం. I రం. 1, అం. II రం. 3 అం. IV రం. 5, అం. V రం. 2, 4, 6.
2. కళానిధి—(యువరాజు) అం I రం. 1, అం. II రం. 3, అం. IV రం. 1, 3, 4, అం V రం. 3, 6.
3. విశారదుఁడు—(మంత్రగుప్తు పుత్రుఁడగు జయసేనుఁడు చంద్రరేఖ పెంపుడుకొడుకు) అం. II రం. 3, అం IV రం. 4, అం. V రం. 5.
4. శ్వేతకేతుఁడు—(మేధానిధి తమ్ముఁడు) అం II రం. 3.
5. నీతివేది—(మేధానిధి మంత్రి) అం I రం. 2, 3.
6. వసంతుఁడు—(పుష్కరాగ్రహార నివాసి) అం. I రం. 4.
7. మంత్రగుప్తుఁడు—(అవంతిపురపురాజు చంద్రరేఖ అన్న) అం. V రం. 5, 6.
8. సిద్ధుఁడు—అం. V రం. 4.
9. ఋషికొమారుఁడు—అం. IV రం. 5, అం. V రం. 5, 6.
10. మనోహరుఁడు—(విటుఁడు) అం. III రం. 1, 2, 3.
11. నల్గురు విటులు—అం. III రం. 1, 2, 3.
12. పంజు దొంగలు—అం I రం. 5.
13. కాటిపాపలు—అం. II రం. 1.
14. కోమటులు—అం III రం 1.

స్త్రీలు.

15. చంద్రరేఖ—(మేధానిధి భార్య) అం. I రం. 1, 2, 4, అం II రం. 2, 3, అం. IV రం. 2, 4, అం. V రం. 2, 3, 6
16. తిలక—(చంద్రరేఖ సఖి) అం. I రం. 1, 2, 3, అం. II రం. 1, 2, 3, అం. IV రం. 3, అం. V రం. 6.
17. మోహిని—(మల్లికసాని యిడినపేరు) అం. III రం. 2, 3, అం. IV రం. 1, 2, 3, సులోచన—(మేధానిధిబిడ్డ) అం. V రం. 1, 2, 4, 6.
18. మల్లికాసాని—(వేశ్యమాత) అం. III రం. 2, 3.

పంచమాంకము.

రం. 1. నిద్రించుచున్న మోహినిని తిలక లేపబోవ ఆమెనెదపైయున్న మహాస్త్ర కత్తిగల పుష్పమునుచూచి అప్పుడే పోవనొట్టుకొన్న మేధానిధి బిడ్డయగు సులోచనగా నిర్ధరించి జరుగనున్న మోహినీ కళానిధుల వివాహమును మాన్ప నిర్ధరించుకొనుట.

రం. 2. మగరూపమున సులోచన చంద్రరేఖయొద్దనుండుటను చూచి మేధానిధితో చంద్రరేఖను చంప నాజ్ఞయిడుట.

రం 3. తండ్రియాజ్ఞాగ్రస్తుడైన కళానిధియొక్క పరితాపము.

రం. 4. మగరూపమునున్న సులోచనను మేధానిధి చంపబోవ ఆమె తన నిజరూపమును చూప చంద్రరేఖకు విధించిన దండనమునకు తాను దుఃఖించి, దాని మాన్పబోవుట.

రం. 5. మంత్రగుప్త విశారదుల చిత్రసంభాషణము చంద్రరేఖ శిరచ్ఛేదనము చేయబడుట తెలసి యప్పటికి వారలుబోవుట.

రం. 6. విద్యాలయమున తల్లిని చంపలేక పరితపించుచున్న కళానిధిని మేధానిధి సులోచనలు వేళకెదగి నిలుపుదలచేయుట. తిలక, విశారద మంత్రగుప్త లేతెంచుట. తిలక సులోచన యొక్కరినది తెలియచేయ అందరికి నానందము జనించుట. మేధానిధి కళానిధికి చిరకారినాయంబిచ్చుట. అందరికి నానందము కలుగచేసిన దైవమును స్తవమొనర్చుట.

—: మంగళం. ఉత్తర రంగము. :—

శ్రీ

చిరకారి నాటకము.

ప్రథమాఙ్కము-ప్రథమరంగము.

మేధానిధి నగరు.

[చంద్రరేఖ (ఘండుకొని) ప్ర: మేధానిధి.]

చంద్ర—(లేచి) హా నాథా! నిన్నెడఁబాసి యేనొక నిమిషమైన జీవింపఁగలనా?

(అనుబంధము 1.)

మేధా—కాంతామణీ! ఊఱడిల్లుము. ఏనాఁడుగాని మనమెడఁబాయవలయుఁగాక శాశ్వతముగాఁ గలసియుండఁగలవారము కాము. నీవేల రోదించెదవు? ఈ పది సంవత్సరములు పదిదినములుగాఁ గడచనఁగలవు. చూడుమా, మనకళానిధి నిన్న బుట్టినట్లున్నది. అప్పుడే యాఱుసంవత్సరముల వాఁడాయెను.

చంద్ర—నాథా! ఈరాజ్యమెట్లు బాసిపోఁగలవు?

మేధా—తరుణీ! రాజ్యవ్యసనమునకంటె వేఱువ్యసనమున్నదా?

సీ॥ కరుణమూపకయున్నఁ గడుఁగ్రూరచిత్తంబు కరుణమూపఁగఁ జేతఁ
గానితనము। దండనంబొనరింపకుండినఁ బాపంబు దండనం
బొనరింప దుండగంబు। న్యాయంబుతీర్పకున్నను ధర్మలోపంబు
న్యాయంబుదీర్పదుఃఖాతిశయము। ఇఁకభృత్యపాలనమ్మక
యున్నఁగ్రోధంబు భృత్యులనమ్మ దుష్కృత్యగరిమ॥

ప్రథమాంకము-ప్రథమరంగము.

తే॥గీ॥ ఇటులఁజూచినవారాశియటులఁజూడ।
భూరినదితాఁసుదండిఁయఁబోలెసమత।
దాల్చునీయసిధారావ్రతంబుచాలు।
రాజ్యదుఃఖంబుదీనిఁగోరంగఁదగునె॥

కావున నాకేమియు నితరవ్యసనములేదు. శంకింపక నాపయనమునకానతిమ్ము.

చంద్ర—నాథా! నేనెట్లీ పయనమున కీకొందును? నేనును నీవెంటవత్తుఁ దోడ్కొని పొమ్ము.

మేధా—పణీమణీ! సిద్ధపుంగవుఁడు రహస్యమంత్ర పురశ్చరణమునకై నన్నొంటిగా రమ్మనియున్నాఁడు. దుర్గసీమల నియమము నుపాసింపఁదగియున్నది. అనతిమ్ము.

చంద్ర—అకటా! నీముద్దుకుమారునిఁ గళానిధినిమాని నీవెట్లుండఁగలవు? నిన్నుబాసి నేనెట్లుండఁగలను.

మేధా—నీవేలయిట్లలఁత చెందెదవు? నేనొక్కఁడ లేకుండుఁగాక నీకలిమికేమైన దక్కువా? మఱిది రాజ్యమేలెడు. కొడుకు యువరాజయ్యెడు.

చంద్ర—నీవులేని యెల్లకలుములు నేల? నేనుండఁజాల.

మేధా—తరుణీ! మూఁడుదినములనుండి చెప్పుచున్నానే.

చంద్ర—అయిన నీమాటయిన నాదరింపుము. నాగర్భభారము తీరునంతవఱకైన నుండుము. నాల్గునెలలేగదా?

మేధా—చంద్రరేఖా? ఈయాశ్వయుజ మాసముననే నియమోపక్రమము చేయఁదగి యున్నది, గాన విధిలేదు. నాకేమైన ద్వేషమా? గర్భమన్న జ్ఞాపకమునకువచ్చె. నాకీతూరి కూఁతురుగలుగఁగలదని పెద్దలనిరి. అదియె నాకభిలాషము. ఆకూఁతురికి సులోచనయని పేరిడుము. లేకొకవేళ కొడుకేకలిగెనా విశారదుఁడని యిడుము. అనతిమ్ము.

చంద్ర—ఎప్పుడు ప్రయాణము?

మేధా—తొలిజాముననే.

చంద్ర—హా! నాథా! (అని మూర్ఛిల్లును).

మేధా—చంద్రరేఖా! ఇట్టిభ్రాంతి నీకుదగునా?

(అనుబంధము 2.)

యిదిగో కళానిధి వచ్చుచున్నాఁడు. ఊఱకుండుము.

[ప్ర: కళానిధి తిలక.]

కళా—అమ్మా! యిట్లేటికి దుఃఖించెదవు?

తిలక—అయ్యా! నేనంతయుఁజెప్పెద నూరకుండుము. చంద్రరేఖాదేవీ! భోజనము వేళయినది లెమ్ము.

(నిష్క్రమింతురు.)

—o—

ద్వితీయరంగము-మేధానిధినగరు.

—:o:—

[ప్ర: తిలక, చంద్రరేఖ, నీతివేది.]

తిలక—చూచితివా! నీతివేది! ఈచంద్రరేఖాదేవికి మఱఁదియగు శ్వేతకేతుఁడను దురాత్ముఁడు—

నీతి—నీపుణ్యమగు మెల్లఁగమాటలాడుము.

తిలక—ఈసతీమణి పిలుపించినను రాఁడాయె. ఈమెకుమారుని దుడుకులాడె. ఈమెకు బాధకలిగియున్నదని వైద్యుని బిలుపింపుమన్న వైద్యుఁడు రాఁజాలఁడనియె. ఈమె యన్న మంత్రగుప్తరాజు పురమునకైనఁ బోవుదమన్న వాహనములు లేవనియె. ఒకటని చెప్పుదునా?

నీతి—మంత్రగుప్తరాజుపురమున కిప్పుడెట్లుపోవఁగలవు. అతనిశత్రువు సమరసన్నాహము లెన్నియో చేయుచున్నాఁడని యతఁడు జాబువ్రాసియుండ లేవా? కాకున్న నతఁడేవచ్చి మిమ్ముఁబిలుచుకొనిపోయి యుండఁడా?

చంద్ర—నీతివేదీ! నన్ను శాసింప నధికారముగల మామామగారితో మాయత్తగారితో నానాథునితో నిందు సహసాంకమహీశప్వ్రతియైయుండఁగ.

(అనుబంధము 3.)

నీతి—అమ్మా ! ఊఁడిల్లుము.

కం॥ రాకాసితాంశుముఖియుటు ।
శోకంబునఁ దల్లడిల్లకుము చింతగతిగా ।
లోకింపుమూఁడిల్లుము ।
నీకార్యము రాజునొద్ద నేనొనరింతున్ ॥

నీ కింతయు మాటలాడివత్తును పిలవిందు.

(యవనిక పడును).

తృతీయరంగము—అడవి.

[ప్ర: నీతివేది (జాబు పట్టుకొని).]

(అనుబంధము 4.)

నీతి—అహా ! నాయట్టి నిర్భాగ్యుఁ డెవఁడైన నుండునే. ఇక్ష్వాకువంశజుఁడను భూరాత్ముఁడు నాకిట్టి ఘోరదండనమిచ్చునే. ఈనేరమునకా యీదండనము ? కన్నతల్లిఁ బోలె నన్ను వదినగా యింతపరాభవించిన నావిది నేరముకాదా ? పిలువనంపిన వెంటనే యామె యింటికిఁ బోయితినఁట. అందువలనఁ గోండ్లు రాజ్యభ్రష్టుఁడనై పోవలయునఁట. మేధానిధిరాకేందా ! నీకాయసిద్ధికై నోకబంధపడుఁ గాక. నాకును, నీయాలుబిడ్డలకును నెంతదుఃఖము గలిగించితివి. అక్కిందుఁ బెద్ద యుత కింకరుఁడు మాకేద దాఁపురమాయెను. వాఁడే తెంచికొని మారాజునకుఁ దెచ్చి పట్టించి యీతప్పుకొనిపోయి, మమ్ము బలిగాఁ గప్పించెను. అక్కటా ! ఆపత్తికరామణి చంద్రరేఖాదేవి [illegible] ! [illegible] చేసిన

వార్త విన్న [illegible], [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
నేమారువిడిచి. నా సామ్రాజ్యమంత [illegible] నే!
[illegible] [illegible] చెల్లుంరు? హా! దుఃఖము. (నిష్క్రమ్య)॥

తురీయరంగము—అడవి.

[ప్ర: చంద్రరేఖ, తిలక.]

చంద్ర— (అనుబంధము [illegible])

తిలకా! ఏఁటే నాకుమారుఁడు? ఎందున్నాఁడే?

తిలక—(స్వ) హా! పాపిదైవమా! ఏమిగతి తెచ్చితివి?

[ప్ర: నవనీతుఁడను బ్రాహ్మణుఁడు.]

నవ—[illegible]! మీరు పురుషసహితలు కాక యిట్లు కానలో నొంటిగా [illegible] [illegible]?

తిలక—బ్రాహ్మణోత్తమా! అవంతిపుర మెంతదూరమున్నది?

నవ—పదియామడలున్నది. అవంతిపురమున మీ రెవరు?

తిలక—బ్రాహ్మణోత్తమా! [illegible]?

నవ—వేణీప్రయాగాగ్రహారమున నుండువాఁడ. అవంతిపురము మా యల్లుఁడుండు పట్టణము. మంత్రగుప్తరాజున కతఁడు పురోహితుఁడుగానుండెను.

చంద్ర—మంత్రగుప్తరాజునకు క్షేమమా?

నవ—అమ్మా! ఫణికేతుఁడా రాజు [illegible] [illegible], [illegible] చేయగా [illegible] [illegible] [illegible].

చంద్ర—హా! మంత్రగుప్తా—([illegible])

తిలక—బ్రాహ్మణోత్తమా! ఆరాజెప్పుడు రాజ్యభ్రష్టుఁడాయెను?

వవ—అమ్మా! ఆదుఃఖమేమనవలయు. అతనికుమారుఁడు జయసేనుఁడు సంవత్సరము వాఁడుండె. ఆపాపని వర్షవర్ధంతి మహోత్సవము చేయ నెంచియున్న నాఁడే పరాజితుఁడాయె. అమ్మా! ఈతన్వి యెవ్వరు?

తిలక—భూదేవశిరోమణీ! లోకమున నెవరుగాని యీసుందరీమణివలె భంగపాటు గన్నవారు లేరు. ఈమె మేధానిధి రాజుభార్య.

వవ—మంత్రగుప్తరాజుతోఁ బుట్టువా? అయ్యో!

తిలక—అవును. ఆమె మగఁడైదు నెలల యాపన్నసత్వ నీమెడించి సిద్ధుని వెంటఁబోయెను. రాజ్యమేలు మఱదియొనర్చిన యవమానమునకు మనసోపక, యీతన్వి తనసుతునితోఁగూడి నసుఁదోడుగాఁజేకొని, యన్నగారియూరికిఁ బయనమై రాఁగా, దోవలో శ్వేతకేతునివలనఁ బంపఁబడిన కొందఱు దురాత్ములీమెసుతుని నాఁడేఁడుల యీడుగల కళానిధియను వాని నెత్తుకొనిపోయిరి. అప్పుడు మూర్ఛనొందిన చేడియకు మూఁడుదినములకుఁ దెలివివచ్చె. వచ్చెగాని, పిచ్చిపట్టినచందమున మాటలాడసాగె. ఇపుడష్టమాసాంతర్వత్నియై యున్నది. పిడుగుపాటుబోలిన యీవార్త విని మూర్ఛిల్లె. ఈమె బ్రతుకఁజాలదు.

వవ—అమ్మా! యీమె మాతల్లి. మంత్రగుప్తరాజు తండ్రియగు పుష్కరరాజుచేఁ గట్టింపఁబడినందున మాయూరు పుష్కరాగ్రహారము నాఁబరఁగు. మాయింట నీమెకు విడిదిచేయించి ప్రసవించువఱకు బంధువుల యిక్కవ తెలియువఱకు నందేయుండనిమ్ము. పోదము రమ్ము. (యవనికపడును).

పంచమరంగము—అడవి.

—:o:—

[దివ్వటీ దొంగలాగ్గురు.]

దొంగలు— (అనుబంధము 6.)

మీసాల రంగఁడు—పుల్లిగా! ఈపొద్దు మనమేడికి పోదామంట్వి?

చెవుల పుల్లిగాడు } తియ్యన్సీ నీవు జాంజాంగు మరుస్తావు. అగ్రహారంలో పోలిశెట్టింటికి పోదామనుకోవుండ్లే?

మీసా—అవురాపుల్లిగా! అవుతే యీదోవలో యేంశిక్కేటట్టులేదో?

పుల్లి—మీసాలరంగా! మీసాలరంగా! నీకియ్యేకంలేదుపో. పోలిశెట్టిపెట్టె పగలమొత్తితే శిక్కేటంతనీకు యెంటికకాడ యాడశిక్కాలా?

1వ దొంగ—ఓ మీసాలరంగప్పో! ఓ శెవులపుల్లన్నో. ఇక్కడనూడి. యెవతో గుడ్డుపెట్టిండాది. పిల్లోడు పక్కలోవుండాడు.

మీసా—ఎత్తుకోరాశ్శీ.

1వ దొంగ—(పోయితెచ్చును).

చె: పుల్లి—వీనమ్మనాయాలుబవుబాగుండాడ్రా. నిద్దపోతాడా? గుడ్డుపెట్టిండాడా?

మీసా—వరే, వరే, బాగుండాడు. మాము పెంచుకుందామేమిరా పుల్లిగా?

పుల్లి—తీయస్సీ. వోరికైనయిస్తే పది రోలైనాయిస్తారు. యీడాలా్రమాకు?

మీసా—అవురాపుల్లిగా! అందుకే యిక్తకాడొకడుండాలనేది. వరేయెఱ్ఱుగా! యీకుఱ్ఱోణ్ణి గంపకిందేసి మూసిపెట్టు. మనపనిఅయినంక పుల్లిగాడమ్ముకొస్తాడు.

పుల్లి—పోరోరి! మాట్లాడేవు. గంపకిందమూసిపెడ్తే-అరిస్తే-యెవడన్నా నూస్తే-గుమ్ముకోపోతే-పండ్లిగిలించేదికదూ?

మీసా—ఏమిశెయ్యాలా్రమరి?

పుల్లి—వరేయెఱ్ఱుగా! నీవురాకుంటేపోయె. మాయీ పెకిచ్చిరాపో శేపమ్మకొస్తుంది.

మీసా—సై సై పోరాయెఱ్ఱుగా. వొరేయెఱ్ఱగాడొద్దురా వాడులేకుంటే యట్ల. మొనగాడు. కదిరే నీవుపోరా.

పుల్లి—వరే. బైగా! అదేమో యెవతో గుడ్డుపెట్టిందంట్వే. సొమ్ములేమీ లేవేంరా?

బైగా—ఇదిగో కొండొచ్చిండాము.

పుల్లి—యేయి? మాయీ పెచేతికీరా. శేపు పయిట్యాల సూసుకొందాం.

మీసా—యేంరా? పూరుకాటికే వచ్చిండాము యింకపొద్దు పొడిపింతామా?

అందరు—పొద్దుపొడిపీయత్తి. బొడిపీయత్తి. (అందరు దీవటీలు వెలిగింతురు)

(అనుబంధము 6 మూడవచరణం.)

(కోబలి తేబలియని యీలలువేయుచు నిష్క్రమి.)

—: ప్రథమాఙ్కము సమాప్తము :—

శ్రీ

చిరకారి నాటకము.

ద్వితీయాఙ్కము - ప్రథమరంగము.

రుద్రభూమి.

[ప్ర: తిలకగున్దలియు పుట్టి చచ్చినశిశువును గైకొని.]

తిలక—అయ్యో! ఈయింత సంతోషమునకైనను మాచంద్రరేఖ నోఁచదాయె. దుఃఖమును బంచిపెట్టుటకు దైవమున కెవ్వరును లేకపోయిరి కాఁబోలు. కాకున్న నన్నిదుఃఖములు నీమొకేకలుగునా? అకటా! ఎంతముద్దుమోఁమురు. ఈబిడ్డకు వామస్తనమున మత్స్యాకృతిగాఁ బుట్టుమచ్చగలదు. ఇట్లున్న పూర్ణాయువనియు భాగ్యవిశేషమనియుఁ బెద్దలందురు. ఏమదృష్టము! ఏమాయువు! చచ్చియే పుట్టియున్నదిగదా? అయిన నొకటిమాత్రము సంతోషకరము. మాచంద్రరేఖకు నెలదినములనుండి తెలివియొక్కింతయు లేకున్నందున, ప్రసవింపఁజాలదనియు కడుపులోని పిల్లతోడనే మృతినొందుననియు వైద్యులుశంకించిరి. నిన్న రాత్రిగలిగిన పంజుదొంగల యార్భాటమున కులికి యులికిపడుచుండెను. అందువలననే ప్రసవవేదనము కొంత కలిగినాసెను. తెలివిలేకయుండినను చంద్రరేఖ జీవించుటకింత యాకరమైనదే సంతోషము. దీనినిందే యిక్కడ ఖననము చేయుదు. (గుంతతీయుచు) మాచంద్రరేఖ మేలుకనిన నీకొఱకు మరణదుఃఖ మెట్లనుభవింపఁగలదు. ఉన్నయొక కొడుకును బోయెఁగా? ఇదియైనఁ జక్కఁగనుండరాదా?

లోపల సింహగర్జనము.

ఏమిది? భయంకరాకారమగు సింహమొకటి నాకెల్లవారు వచ్చుచున్నది ఇక్కడుపోయి మరల వత్తుఁగాక. (నిష్క్రమించుచుండ శిశువుఁజూచును.)

[ప్ర: కాటిపాపలు, బొమ్మనాయకుఁడు, భైరదేవుఁడు,

వీరలింగము, మొదలగువారు.]

కాటిపాపలు— (అనుబంధము 7.)

బొమ్మ—లింగమయ్యా! జిన్న చింగముదోవు పోయిందెక్కడ?
వీర—బొమ్మనాయకా! ఇక్కడ్నే వనికేశి కూంకారంకూచిండ్లావ్యా?

(శిశువఱచును.)

భైర—లింగమయ్యా! యెక్కడ్నో బుడుత గుంటకొక్కిని కూస్తాది.
వీర—భైర్వదేవా! యాడ్నో తెల్లా.

(అఱచుచున్న శిశువునుసమీపించి.)

కూకణ కాకణ. యిదోరాపాతు.

బొమ్మ—లింగమయ్యా! ఎంతముద్దోస్తు. కూకణ కణకణ.
భైర—బొమ్మనాయకా! ఇదేంపి. గుంతబ్బాతీపింఁడాదు. గొద్దిండావని మొణబోసి వందిండాదు. బుడుతగుంటకొక్కిరింది.
బొమ్మ—లింగమయ్యా! లింగమయ్యా! పమ్మాట. పొమాయ్యపట్నంలో మళ్ళీకాపాణి బోగోందివుండ్లే—శెప్పిండ్లావ్యా.
వీర—అవునోయి బొమ్మనాయకా! పిల్లనుకొణెకి తెచ్చిమ్మండోస్తు. కాకణ కణకణ
భైర—మంచియిద్దెమోయి. నూన్లేశివందుతాయి.

(అనుబంధము 7.) (నిష్క్ర.)

[పునః ప్రవేశము-తిలక.]

తిలక—ఏదోయొక సింహగర్జనముపోలిన యారావమువిని భీతిల్లి వెడలితిని. పోవునప్పుడు శిశువఱచిన శబ్దమువినఁబడియె. మరలవచ్చి చూడఁగదా శిశువు లేకుండెను. ఇది యేమాశ్చర్యము? నాకుసమీపమునందే శిశురావము వినఁబడెను కావున మాచంద్ర

శేఖుబిడ్డయే సజీవయయి యుండవలయు. ఇంతలో దుష్టమృగములేవైనఁ గొనిపో యెనా? లేక యెవ్వరైన జనులిందువచ్చియుండి యెత్తుకొనిపోయియుందురా? ఇందెందును జనులువచ్చిన సవ్వడియే లేదు.

(ప్ర: చెవుల పుల్లిగానిభార్య నారక్క (అఱచుచున్న

పిల్లవానినెత్తుకొని).

నారక్క—(స్వగతం) నాకొండె యెందుకరుస్తావు? చన్నిచ్చిండ్లే? ఈ హీ హీ హీ మాయాతగాడు చెప్తాడు. "వయ్యా" ఉరోగిణ్ణి అమ్ముకొస్తే రెండుగిన్నెలు సారాయి పోయిస్తాడంట. వకమాడ యిస్తాడంట. మాదేంటికో? నాకోకలు కాలుగేశబుడ్లుతాగేది. నాకురెండుగిన్నెలంట ఏంటికో. నాను నాలుగుబుడ్లు తాగుతాం. అవూళ్లో గొల్లపల్లోళ్ళ యింటెతిరునాళ్లు. అమ్ముకొచ్చేందుకు చేసాతుంది.

తిలక—(ఎగురుపడి) అమ్మా! నీవెవరు?

నారక్క—ఎవరైతేనీకేం బాగినాలీ!

తిలక—నీవెవరైన నేమి గాని దారిలో నీకెవరైన నెదురైరా?

నారక్క—కాటిపాపలు పోయిరమ్మా.

తిలక—వారియొద్ద నేమైన నఱచుచున్న పిల్లయుండెనా?

నారక్క—(స్వ) ఇదేందిరాయిది. యిట్లడుగుతాది. (ప్ర) నేనూల్లేదమ్మా.

తిలక—వారెంతదూరముననున్నారు?

నారక్క—కానా—కానా—కానా దవ్వ.

(శి శు వ ఱ చు ను.)

తిలక—(స్వ) ఆహా! ఇదియేదొంగ. (ప్ర) ఎవతె వేనీవు? ఆపిల్లనిందువిడువుము.

నారక్క—(పఱుగెత్తును)

తిలక—(వెంటనంటి పఱుగెత్తి పట్టుకొని) దుర్మార్గురాలా! విడువుమాపిల్లను.

నారక్క—ఏందిమ్మా? యిట్లకోకపట్టి నిలేశిండావు? (స్వ) దీనబ్బదాలు యిది మొగోడబ్బా.

తిలక—నీప్రాణములుతీయుదును. విడువుము.

నారక్క——నేనేం దొంగులుకొచ్చిండ్లే నీకడిగేకి ? ఆడ్యాణ్ణో, పడిణ్ణింది. తల్లిసచ్చిణ్ణింది. మాయాతగాడెత్తుకొచ్చిండాడు.

తిలక——కానీ. నాకు తెలియును. మొదట నాపిల్లనువిడువుము.

నారక్క——ఏమిస్తావు ?

తిలక——నీకేమివ్వవలెను ? విడుతువా లేదా.

నారక్క——యిట్లనె గొంతుపిసికి సంపేస్తాను పదిరోరలిస్తే యిస్తాను.

తిలక——నీపేరేమి ?

నారక్క——ఏమిబాగిశాలీ! బెదిరించేవు. శెప్పుతాలే. నాపేరు నారక్క.

తిలక——ఏనారక్క ?

నారక్క——ఓయన్నల్లాలా ! నేబెదిరేదాన్ని కాను. చెవులపుల్లిగాని లంజనారక్కశెప్పుకో యెవరితో శెప్పుకుంటావో. యిప్డనే గొంతుపిసికి పారేసిపోతాను. నీవు యింకేశెయ్యేమేస్తావు ?

తిలక——(స్వ) ఈపలుగాకిముండ యిట్లనేచేయుటకుఁదగినదే. (ప్ర) అయిన నేమీవలెను ?

నారక్క——పదిరోలు.

తిలక——ఇదిగో ! దీనితీసికొమ్ము. (అని తనచేతి బంగారుకడియమిచ్చును).

నారక్క——(తీసికొని బట్టమూటలోనున్న పిల్లవాని నక్లేదించిపెట్టి పఱుగెత్తిపోవును)

తిలక——(ముడివిప్పిచూచి) ఆహా ! ఇదిమాబిడ్డకాదు. అధికతేజోవంతుఁడగు బాలుఁడు. చూడఁగా రాజకొడుకువలెనున్నాఁడు. వీనిమొలతాటనే దొరతుకట్టియున్నారు. ఇదిరాజచిహ్నముగానున్నది. కొడుకును బోఁగొట్టుకొన్న మారాణికిఁ బ్రొద్దుపోవుటకు వీఁడొక కారణముగానుండఁగలఁడు. అయిన నాబిడ్డయేమాయె ? పిదప విచారింతును. (పోవుచు) ఏమీ——ఏమీ ! నాకొకటితోఁచుచున్నది. అట్లుచేసిన నెట్లుండును ? కాలదేశములన్నియు ననుకూలించినఁజాలితము, ఇప్పుడేల యోచింపవలయు. (నిష్క్రాన్తి).

———o———

ద్వితీయాఙ్కము-ద్వితీయరంగము.

—————:౦:—————

చంద్రరేఖ విడిదియిల్లు.

[ప్ర: చంద్రరేఖ (పండుకొని) ప్రక్కన తిలక.]

తిలక—ఈమూఁడుమాసములలో నొకనాఁడైనను గన్నులు తెఱవని సతీమణి నేఁడింత కన్నులు తెఱచె. మరల మూతలువడియె. కొంతసేఁపు పలుకరించినఁ గన్నులువిచ్చె. ఇపుడు రెండుగంటలనుండి యదియులేకున్నది.

చంద్ర—(పొరలును)

తిలక—(స్వ) కదలుచున్నది. (ప్ర) చంద్రరేఖా! చంద్రరేఖా!

చంద్ర—(కన్నులువిచ్చును).

తిలక—చంద్రరేఖా! నే నెవరెఱుఁగుదువా?

చంద్ర—తిలకా! ఏమె యిట్లాడెదవు?

తిలక—మాయమ్మా! మాతల్లీ! ఇన్నాళ్లకుమాటాడితివా?

(అనుబంధము 8.)

చంద్ర—ఎంతసేఁపైనదే నేనిద్రపోయి?

తిలక—తల్లిరో! మూఁడునెలలాయెనే నీకీ ప్రపంచజ్ఞానములేక?

చంద్ర—తిలకా! నిజమా? నిజమా? ఇన్నాళ్లేమైనది?

తిలక—అమ్మా! నీచరిత్రమునంతయు సావకాశముగాఁ జెప్పెదను. ఇపుడూరకుండు మాయాసమగును.

చంద్ర—మాయన్న వృత్తాంతమేమి? వినివిననట్లున్నది?

తిలక—పిదపవచింతు నిపుడేమియుఁ దలఁచుకొనకుము.

చంద్ర—(కడుపుచూచుకొని) నాకడుపేటికిట్లయినది?

తిల—అక్కా! రెండుమాసముల క్రిందట నీవు ప్రసవించితివి.

చంద్ర—ఏమిపిల్ల?

తిలక—ఇప్పుడూరకుండు మంతయుఁజెప్పెదను. ఏమియుఁదలపకుము.

చంద్ర—తిలకా! చెప్పవే—చెప్పవే. ఆభాగ్యమును నాకులేదుగా?

తిలక—అమ్మా! ఏలదుఃఖించెదవు? నీవుకొడుకుఁగంటివి. సౌఖ్యముగనున్నాఁడు.

చంద్ర—మఱియేల మొదటనేచెప్పవైతివి? ఆహా! తెలిసెను కొడుకన్న నావెనుకటి కొడుకునుదలంచి దుఃఖింతునని చెప్పకుంటివో? ఏఁడీనాపాపఁడు?

తిలక—అమ్మా! ఆబాలుని చరిత్రము విచిత్రము. పుట్టినప్పుడె సంవత్సరమువానివలె నుండెను. అట్టిగర్భముగనుకనే నీకామూర్ఛరోగము ప్రాప్తించె. పుట్టినపుడు పండ్లుసయితము వచ్చియుండె. మూఁడుదినములకే మెడలునిలిపె. నెలదినములలో నడువసాగె. ఇపుడు రెండునెలలాయెఁగదా? నిన్నటినుండి చిట్టిమాటలాడుచున్నాఁడు.

చంద్ర—ఇదేమి విపరీతమో తెలియదు. ఏఁడీ?

తిలక—(తెచ్చియిచ్చును).

చంద్ర—(ముద్దిడి) విపరీతమేటికే? వీఁడుజ్ఞానాధికుఁడు కాఁగలఁడు. పోనీ! కళానిధి వృత్తాంతమేమియుఁ దెలియదా?

తిలక—నీకింత తెలివిగలిగెఁగదా? ఇఁకమీఁదవిచారింతము.

చంద్ర—హా! కళానిధీ! (మూర్ఛిల్లును).

తిలక—అయ్యో! మఱలవచ్చెనే యీపాడుమూర్ఛ.

చంద్ర—(లేచి) తిలకా! ఏమియులేదు. అచింతమానితిని. వీఁడేనాకళానిధి.

(అనుబంధము 9.)

తిలక—అమ్మా! మోహముకాని వ్యసనముకాని మిక్కిలి యొనర్పకుము. నీదేహస్థితికి విరోధము.

చంద్ర—మనమిప్పుడెందున్నామే?

తిలక—పుష్కరాగ్రహారముననున్నాము. ఇంకను నిందేయుండవలయు.

చంద్ర—ఎన్నిదినములుండవలయు?

తిలక—నీనాథుఁడిందు వచ్చువఱకు, లేదా మీయన్నవృత్తాంతము తెలియువఱకు. నేనప్పుడే మనవృత్తాంతము నీతిపేశపుత్రుఁడగు మంత్రవంతునకు వ్రాసినజాబున కేదారాధిరాజు మిథిలకువచ్చిన వెంటనే యిక్కడికిఁ దెలియజేయుమని వ్రాసితిని.

చంద్ర—వీని కేలేమి?

తిలక—నీనాథుఁడాజ్ఞ యిచ్చియుండలేదా? విశారదుఁడని చెప్పియున్నాను.

[ప్ర: సేవకుఁడు]

సేవ—అమ్మా! చంద్రరేఖాదేవీ! మంత్రివంతుఁడీజాబు మీకుఁబంపియున్నాఁడు. (జాబిచ్చును).

చంద్ర—తిలకా! ఇందేమున్నదో చదువుము.

తిలక—(చదువును).

తిలకా! నీవువ్రాసినజాబు చేరెను. నీజాబువచ్చుటకు నాల్గుదినములకు ముందున్నది యున్నట్టు మా శ్వేతకేతురాజుగారి కన్నులుపోయెను. అంతకుఁబూర్వమే నాకు మాతండ్రిగారగు నీతివేదిగారినుండి జాబువచ్చియుండెను. వారు రాజ్య బహిష్కృతులైన పిదప దేవనగరమను గ్రామమునఁ గాపురముచేసిరి. కొన్నిదినములకు శ్వేతకేతురాజుగారివలనఁ బట్టువడి శిరచ్ఛేదనమున కాజ్ఞయీయఁబడియుండిన కళానిధిరాజుగారు దైవవశమున మాతండ్రిగారికి లభించినందున వారు తమయొద్దనే యుంచుకొనియుండిరఁట. ఇప్పటికి మూఁడుదినములక్రిందట మఱల మేధానిధిరాజుగారు మిథిలకువిచ్చేసిరి. వారి యోగాభ్యాసమున నొక్కింత యంతరాయముగలిగినందున సిద్ధపుంగవుఁడు పొమ్మనినాఁడఁట. అయిన నొక పదునాలు పదునేఁడు సంవత్సరములు మూఁడామడలో నూరుగలుగని యరణ్యమున సతీసుతులతోనుండి కొన్ని నియమము లాచరింపవలయునఁట. అందునకు వారు సర్వసిద్ధులైయున్నారు. ఇదియటులుండనిమ్ము. వారువచ్చినవెంటనే గ్రుడ్డితమ్మునిఁజూచి పశ్చాత్తాపముకలిగి సిద్ధపుంగవుని యనుగ్రహమున నెఱిఁగిన మూలికాప్రభావమునఁ గన్నులఁగలిగించిరి. మీఁదు మిక్కిలి క్షమాగుణైక భావ్యులై శ్వేతకేతురాజుగారికే స్థిరపట్టముగట్టి పెంచియున్నారు. నీవువ్రాసి యున్న విచిత్రపుత్రజననవృత్తాంతము మీరెందుండుటయు, నీతివేదిగారియొద్ద కళానిధిరాజుగారుండుటయును వృత్తాంతముల నివేదించితి. మాతండ్రిగారికిని గళానిధిరాజుగారికిని బల్లకులు పోయియున్నవి. మీకును బంపియున్నాను. మీరందఱు దైవానుగ్రహమువలన సౌఖ్యముగ నచిరకాలముననే కలియఁగలరు.

ఇట్లు, మంత్రివంతుఁడు.

చంద్ర—ఆహా! ఎంతసుదినము నేఁడు.

(అనుబంధము 10.)

(యవనిక పడును).

ద్వితీయాఙ్కము-తృతీయరంగము.

—:o:—

మేధానిధినగరు.

[ప్ర: కళానిధి-సేవకుఁడు.]

కళా—సేవకా! ఇప్పుడు మా యమ్మ యెంతదూరముననుండును?

సేవ—పాదచారులప్పుడేవచ్చిరి. ఇఁకనొకగడియలో రాఁగలరు.

కళా—మాయయ్య యేటికిఁబోయినారు?

సేవ—రాజకుమారా! ఎదుర్కొనఁబోయినారు

కళా—నన్నేటికిఁబిలిచుకొనిపోవలేదు?

సేవ—ఇదిగో! వచ్చిరి.

[ప్ర: మేధానిధి, చంద్రరేఖ. (తిలక, విశారదునెత్తుకొని).]

చంద్ర—(కళానిధింగౌఁగిలించి) కుమారా! కళానిధీ! ఎన్ని దినములకు నాకులభించితివి!

(కన్నీరునించి)

(అనుబంధము 11.)

మేధా—సతీసుతులారా! ఏటికి నిటుచేసెదరు? మీదుఃఖములన్నియు నేఁడుకడచనియెను. కుమారా! కళానిధి! నీముద్దుతమ్ముని జూడుము. వీనిజననము పరమాద్భుతదాయకము. తిలక సవిస్తరముగాఁజెప్పినది. ఒకసంవత్సరమువాఁడు మూఁడేండ్లబానివలెనున్నాఁడు. తిలకా! నీవుగదా యింతగారాముగాఁబెంచితివి? సతీమణీ! నీవెంతదుఃఖముపాలైతివి! ఇట్టివేళల నినురక్షింపగన్న తిలక ఋణమెన్నిదినములకుఁ దీర్చుకొనవచ్చును?

[ప్ర: శ్వేతకేతుఁడుదుఃఖముతో.]

(అనుబంధము 12.)

అన్నకో! చంద్రరేఖా దేవీ! నాయట్టి ఘోరకర్ముఁడు, కృతఘ్నుఁడు, చండాలుఁ—డెందైననుండడే? ననుశపించి నాపాపముఁ గడఁజేయుము.

(అని చరణములపైఁబడును).

చంద్ర—రాజేంద్రా! నీవేలయిట్లాడెదవు? సమయదోషము కాక వేఱగునా?

మేధా—శత్రుఘ్నుఁడా! చంద్రరేఖ క్షమించియున్నదిలెస్స చింతింపకుము. నీదు దుర్మంత్రి చేసినపాపము కాక, నీవొనర్చినదికాదు. చంద్రరేఖా! ఇప్పటికయిదామడల దూరముననున్న యరణ్యమున సిద్ధపుంగవు నాసతి మేరకు శాలలనిర్మింప నుత్తరువిచ్చియున్నాను. మనము రేఁపేపోవలయు. సన్నాహములు చేయవలయును.

(యవనికపడును).

—: ద్వితీయాఙ్కము సమాప్తము :—

శ్రీ

చిరకారి నాటకము.

—:8:—

తృతీయాఙ్కము-ప్రథమరంగము.

—:o:—

(మోహిని యింటిముందఱి బయలు.)

[ప్ర: ఇద్దరు విటులు.]

1వ విట—అబ్బా! ఎంతాయాసముగానున్నది.

2వ విట—పోవునులే యాయాసమంతయు.

1వ విట—ఈనాఁడు Carriage కొంచెము విఱిగినది. అబ్బా! ఇప్పుడు తెలిసెను నడువవలెనన్న.

3వ విట—పోనీ! కామసుందరుఁడు నేఁడేమన్నాఁడు?

1వ విట—శంకరుఁడు పోయియున్నాఁడు.

[ప్ర: అఱచుచుఁ గోలటుఁడు.]

గోల—నాయనా! నాయనా! నన్ను విడిచివచ్చితివా?

1వ విట—మాయమ్మా! రావమ్మా! నిన్ను విడిచిపెత్తునా? (ఎత్తుకొని ముద్దాడును).

2వ విట—ఈయబ్బాయి యెవరు?

1వ విట—(నవ్వి) కుమారుఁడు.

2వ విట—మీకుఁబిల్లలు లేరని యనుచుంటిరే?

1వ విట—ఇట్లనే (నవ్వి) కుమారుఁడే.

2వ విట—కొంచమైన మీపోలిక లేదే ?

1వ విట—లేకపోయిన మీరనునదేమి ?

[ప్ర: కామసుందరుఁడు నిప్పుకొనుచు శంకరుఁడు.]

కామ—నీవేమైన ననుము. నేనురాను.

శంక—నీవురాక నేనుపోను.

1వ విట—ఏమి ? ఏమి ?

శంక—ఈమహానుభావుఁడు మిక్కిలి పతివ్రతగాఁడంట. భోగమువారింటికి రాఁడంట.

1వ విట—అయ్యో! అయ్యో! భోగమువారింటికిఁ బోకపోయిన నీపెద్దమనుష్యతన మెందులకయ్యా ?

కామ—అయ్యా! మీరేమైనననుఁడు. నేనురాను.

1వ విట—ఊరకరానన్న విడువవచ్చునా ? ఎందులకు రావు ?

కామ—నేను తల్లిదండ్రులమీఁదివాఁడను. మాతాత నాచిన్ననాఁడే నాతో భోగమువారింటికిఁబోయినఁ గీడు తప్పకవచ్చునని చెప్పుచుండెను.

1వ విట—మంచితాత ! అయ్యో! ఈలోకములోనుండిన ముఖ్యమైన Pleasure ను వలదనుచున్నావే? ఇంతబుద్ధిహీనుఁడెవఁడైనను న్నాఁడా ? మీతాత తనచిన్నతనమున నెందఱు D. G's యిండ్లకుఁ బోయియుండెనో విచారించినావా? తాతయిన తర్వాత, నీతులు చెప్పుటకేమి ?

కామ—అయ్యా! నన్ను క్షమింపుము. ఈవేశ్యలనువారే లేకుండఁజేయవలయునని నాయభిప్రాయము.

1వ విట—భళీ! భళీ! ఇదియసాధ్యమునకేవచ్చెను. ఎందులకయ్యా?

కామ—వారున్నయెడల లోకమున దుశ్చరితము మెండగును.

1వ విట—చూచినపురుషులనందఱను భోగమువారు కొఱికి తిందురా? వారులేకపోయిన నీ Music యెక్కడ, Singing and Dancing parties యెక్కడ. ఏపెండ్లి యేయుత్సవము వారులేకపోయిన జరుగునా ?

కామ—ఊరకమాటలాడిన నేమిప్రయోజనము ? కొఱికికొనియే తినవలయునా ? దృష్టివలన నభిలాషముకలుగును. దుడ్డువలన నాయభిలాషము నెఱవేఱుటకభ్యంతరములేదు. చెడిపోవుటకును నభ్యంతరములేదు.

1వ విట—మంచి శ్రీరంగనీతులు! నీకు రాజ్యము కలుగవలసినదొక్కటి తక్కువ. అప్పుడు వేశ్యలనందఱను బొరకపట్టి యూడ్చెదవు కాంబోలు. అయ్యా! ఊరకే యీవాదమేల? మేము వాదించి వాదించి Decide చేసియున్నాము. లోకములో Dancing Girls మాత్రము లేకపోయినంతట Family ladies చే యుండరని తెలిసికొమ్ము. వారినొక తెగ వారిగాఁ జేసియున్నందున భూమిలోనున్న యనాథ బ్రహ్మచారులకును, విధురులకును విశేష కామాశగలవారికిని Satisfaction కలుగుటకుఁ గారణమైనది.

కాము—ఏమిమాటలాడెదవు? వేశ్యలు లేకపోయినంతట జగమే మునుఁగునట్లెంచుకొనుట విట్యాగ్రేసరులకు మీకొప్పనదే. మీ వాదములోనే మీకు భంగము కలుగుట చూడకపోయితిరే? కులస్త్రీలు వ్యభిచారిణులు కాకుండుటకు వేశ్యలెట్లు కారణమగుదురు? చెడిపోవువారు, చెడినవారు లోకమునందెక్కడను నెందఱో యుందురు. దానిమానుపుట కెట్లుసాధ్యము? నాకుఁ జూడ వేశ్యలుండుటవలననే కులతరుణులు దుష్కృత్యములఁ జేయఁ గారణమయినదని తోఁచుచున్నది. ఎందులకన్న అలుమగలనుకూలదాంపత్యము గలవారుండినపుడు భార్యలు చెడ్డపనులు చేయుటరుదు. భర్తలు మీవంటివారు పెద్దమనుష్యులనిపించుకొననెంచి వేశ్యలయిండ్లకుఁ బోవఁగా భార్యలకింక దిక్కేమికలదు?

1వ విట—Nonsense. ఏమిపిచ్చిమాటలు? వేశ్యలయిండ్లకుఁబోవు మా wives నిట్లాడెదవా? ఇంకొకసారి యీమాటన్న Slipper or whip.

2వ విట—ఏలమీకొట్లాట? ఈ పెద్దమనుష్యునడుగుదము.

[ప్ర: మనోహరుఁడు.]

1వ విట—మనోహరుఁడుగారూ! చూడండి. ఈ పెద్దమనుష్యుఁడు భోగమువారిండ్లకుఁ బోవరాదనుచున్నాఁడు. మేము వాదించిన, మాభార్యలనే యేమేమో యనుచున్నాఁడు.

మనో—భోగమువారలయిండ్లకుఁ బోవరాదనుచున్నాఁడా? భూలోకస్వర్గమే వలదనుచున్నాఁడు. అదియంతయు నుండనీ. ఈ భోగముదానింటిముందఱ వీధిలో నీరచ్చయేమి? లోనికిఁ బోవుదమురండు.

(అందఱు కామసుందరునీడ్చుకొని నిష్క్ర—)

తృతీయాఙ్కము-ద్వితీయరంగము.

హేమనగరము మల్లికాసానియిల్లు.

[ప్ర: మ ల్లి క-మో హి ని.]

(మోహినిపాటపాడి ముగింపఁగా).

మల్లిక—మోహినీ! ఇప్పుడింత చక్కఁగఁబాడుదువే, ప్రభువులయెదుట నంతసంకోచించెదవు.

మోహి—మగవాండ్రయెదుటఁ బాడవలెనన్న నాకేమో సిగ్గగుచున్నది.

మల్లిక—అయ్యో! ఇదేమి యొయ్యారమే? భోగముదానికి సిగ్గయిన నింకఁగాఁపుర మెట్లు?

మోహి—అమ్మా! నీవేమైనననుము. నాతలగొట్టినట్లగును.

మల్లిక—అయ్యో! ఎందఱువిటులనో లోఁజేసికొని యొకరికిఁజెప్పినమాట యొకరికిఁ జెప్పక, యొకరినిఁజూచినకంట వేఱొకరినిజూడక, యొకరిమార్గము మఱియొకరికిఁ దెలియనీక, వారివారి ధనభాగమంతయు నేనుఁగుమ్రింగినవెలగ బేసమువలె రాఁదీసి, ప్రొద్దునకుఁ బదిసొగసులు, పూటకుఁ బదివలపులు, వేళకుఁ బదియొయ్యారములు చూపి మనఁగల మనకులమునకు సిగ్గనుదయ్యము సోఁకునా? ఇట్టిమాటలింక నాడకుము.

మోహి—అమ్మా! ఎన్నిమాఱులో వచించితిఁగదా? నన్నెవరికైనఁ బెండ్లిచేసియిమ్ము.

మల్లిక—పెండ్లి! పెండ్లియనఁగా నెట్టియౌషధమే? ఊరఁబెండ్లియేనీకు. నాగ్రహచారమున కట్టిబిడ్డవుగలిగితివే! ఇన్నాళ్ళు పెంచినది పెండ్లికా? ఇంతముద్దుచేసినది పెండ్లికా? ఇంతవిద్యనేర్పించినది పెండ్లికా? మంచిపెండ్లి నేర్చికొంటివి.

(అనుబంధము 13.)

మోహి—అయ్యో! గ్రహచారమా.

మల్లిక—గ్రహచారము? నీకేమినొప్పలే గ్రహచారమనుటకు? తినియుండఁబట్టదో? ఇదిగో! నినుఁబెండ్లిచేసికొనుమగలు వచ్చుచున్నారు. బుద్ధికలిగి చక్కఁగా నడుచుకొనుము.

[ప్ర: నలుగురు విటులు.]

మల్లిక—(లేచి) దండములండి. రండిదేవర! (మోహినితో) దండముపెట్టవే నీకేమి రోగము?

మోహి—(దూరముపోయి చేతులుజోడించును).

మల్లి—(ముఖముమోదికొని) రండి. ఇంకనుజిన్నపిల్ల. అనుభవశాలినిగాదు.

విటులు—(కూర్చుందురు).

1వ విట—మల్లికాసానీ! సౌఖ్యమా?

మల్లి—మీదయ.

2వ విట—మోహినీ! రా! కూర్చుండుము. దీనికెన్నియేండ్లు?

మల్లి—ఎక్కడిదండీ! మొన్నటికిఁబదునైదునిండె.

3వ విట—మాగినపండే. భలా! కూర్చుండుముమోహినీ. మల్లికాసానీ! ఏమిచెప్పించి యుండలేదో?

మల్లి—(స్వ) చెప్పించి చెప్పించి నాగుంటకూలిపోయినది. (ప్ర) ఏమోపనికిబిడ్డండి. ఒకటితెలిసిన నొకటితెలియదు.

4వ విట—నీకేమో పనియుండెనంటివే. పోలేదా?

మల్లి—అవునండి. మఱచితిని. (నవ్వి) (నిష్క్ర).

3వ విట—మోహినీ! దూరమేలపోయెదవు? వచ్చికూర్చుండియొకపాటపాడుము.

మోహిని—అయ్యలారా! నవుహాస్యమాడకుఁడు. నేను సరసురాలఁగాను.

8వ విట—ఇదియెన్నాళ్లుండునులే. నిన్నేమియు ననము. వచ్చి యొకపాటపాడుము.

మోహిని—(కూర్చుండి)

(అనుబంధము 14.)

8వ విట—ఇదిబాగుగాలేదు. మరియొక్కటికానిమ్ము. మంచిపాటపాడుము.

మోహిని— (అనుబంధము 1౯

3వ విట—ఛీ! ఈపాటలెవ్వరికిఁ గావలయు? ఏది! చెవికింపుగానుండవలయు. మనసులో "చెప్పడెప్పుడ" నిపించవలయు. మరల విననలెననిపించవలయు. పాడినమాత్రముననే ముద్దుపెట్టుకొనవలయు. విననమాత్రముననే గదిలోనికిఁబోయి చిలుకు వేసికొనునట్లుండవలయు.

మోహిని—(సిగ్గుతో) అయ్యలారా! మీకునమస్కరింతు నిట్లుమాటలాడకుఁడు.

4వ విట—మోహినీ! పోనీ! మీతల్లి యానాఁడుచెప్పించెనే యుపరిసురతముపాట. "ఇంకామతి" "ఇంకామతి" యనుచువచ్చుచుండెనే. అదిపాడిన నింకామతి, యింకామతియనియే యనిపించును. అదికానీ!

మోహిని—నాకురాదు.

4వ విట—పోని! నీకిష్టమువచ్చినదేదైనఁబాడుము.

మోహిని— (అనుబంధము 16.)

3వ విట—ఛీ! ఛీ! ఈపాటలెవరికిఁ గావలయును? హరికథకా మీయింటికివచ్చినది?

4వ విట—దీనికేమిరా? "జిగ్గు జిగ్గు" అనుచున్నది?

3వ విట—జిగ్గ నుచున్నదో 'ధగ్గ' నుచున్నదో. మోక్షమార్గములు చెప్పించుచున్నది.

4వ విట—మోహినీ! (అని సమీపమునకుఁబోవును).

మోహిని—నికటమునకురాకుము. ఈసరసములు పనికిరావు.

4వ విట—ఇదేమే ముండమోపి యెగిరిపడినట్లెగిరిపడెదవు?

3వ విట—ఒకమాటచెప్పుము. నీకు "జిగు" యిక్కడనా, యిక్కడనా, యిక్కడనా?

మోహి—(లేచి) ఈదుర్మతము మీకుఁదగదనిచెప్పిన వినరుగా? (ఏడ్చుచుఁబోవును).

[పునః ప్ర: మల్లిక.]

మల్లిక—(ఎదురుపడి) మోహినీ! మోహినీ! ఏమి? ఏమి?

మోహిని— (అనుబంధము 17.)

మల్లిక—ప్రభువులారా! ఏమి చేసితిరి?

3వ విట—తాఁకనైనలేదు. ఊరకయిట్లుమాపితిని ఇంతకే మిడిసిపడినది.

మోహి—అమ్మా! చూచితివేమే. నీయెదుటనే నన్నీదురాత్ములు పరిభవించెదరు?

4వ విట—ఓయబ్బల్లాలా ఎంతపతివ్రతరాయిది!

3వ విట—మల్లికా! సిగ్గిక్కడనా, యిక్కడనాయని యడిగితిని.

మల్లిక—తాఁకనువచ్చితిరిగాని కౌఁగిలింపలేదే. అందులకని దుఃఖించుచున్నది.

4వ విట—మూడఁగాన్పిన్నది. కొంచెము మార్గముపడినపిదప, ముసుఁగులో మున్నాగ్గరి మార్చఁగలదు.

మల్లిక—అయ్యో! అంతపుణ్యము నాకున్నదా?

మోహిని—చీ! పో! అమ్మా నీవునువారిలోఁజేరితివా?

(అనుబంధము 18.)

(విడిపించుకొని నిష్క్రి).

మల్లిక—(ముఖము నెదకొట్టుకొనుచు నెటికలు విరుచును).

2వ విట—మల్లికా! దేవాంగుఁడుక్రోఁతపిల్లను పెంచినట్లీ కన్యాసినినెక్కడఁగంటివే?

1వ విట—ఇదేమి స్త్రీయా! మాచకమ్మా!

మల్లిక—(3వ విటునితో) ప్రభువా! ఈరాత్రి నీవుమాటయిచ్చినంతధనముఁ గైకొని గమ్ము యోచింపకుము.

3వ విట—తెచ్చి?

మల్లిక—అప్పటికి? నేనంతయు సరిచేయుదు. నీకొఱకై నిరీక్షించుచుందును.

3వ విట—వేయిరూపాలుగదా నీవడిగినది?

మల్లిక—అదిసంచకరవు. తర్వాతనీచిత్తమునాభాగ్యము. దానికేమి. ఇంకొక వేయి తెచ్చిన నీకుఁదక్కవగునా?

3వ విట—మిత్రులారా! పోవుదము. (విటులు నిష్క్రి).

మల్లిక— కం॥ ఎంతైనగానినేఁడీ।
యింతింజెఱవట్టిచెఱతునేనిఁబిదపనా।
వంతైనఁగష్టముండదు।
అంతవఱకుదీనిగర్వమణఁగదిఁకేలా॥ (నిష్క్ర)

తృతీయాఙ్కము-తృతీయరంగము.

———:o:———

మోహినిపడకటిల్లు.

[ప్ర: మోహిని (శృంగారింపఁజేయించుకొని).]

మోహి—(మల్లిక పెట్టియుండిన పడకటింటిదీపములఁ గొన్నింటినార్పి) మనసా! భీతిల్లకుము. ప్రాణమునకువచ్చినపుడు నీవెక్కడ వెనుదీయుదువో? నీధైర్యమునమ్మియున్నాను. ఏదోయొక దురుద్దేశమున నీదీపసమితి వెలిఁగింపఁబడియెఁగాని వేఱు కాదు.

ఉ॥ చూపదు జారజారిణులుఁజోరులు మిమ్మును దేఱిచూడఁగా।
నోపరు మీరలుండినను నుత్కటభీతివహించి తీసి యా।
యాపనులన్ఘటింతు రిపు డన్నను నా కగుదుష్టకృత్య మో।
దీపములార మీరు తరితీపునఁజూడఁగ నిచ్ఛయింతురే॥

దీపములారా! మీరిట్టి నీచకృత్యమునుజూచెదరా? వ్యభిచరించువారు, మిమ్ముఁ గంటికెరసుగా భావించి, మీకుండరాములుఁగలిగింతురే. నేఁడు నాకొనర్పఁబోవు దుష్కృతికిసాక్షిభూతులుగానుపఁబడితిరే? నేనుమిమ్ముండనీయను. (అన్నియునార్పి) హరీ! జలజేక్షణా! నిన్నేనమ్మియున్నదాన. నాకుమానభంగము గలిగించితివేని, నీసాక్షిగా నాత్మహత్యఁజేసికొందు.

(అనుబంధము 19.)

(లోనికిఁబోయిఁ బండుకొనును).

[ప్ర: శివ విటుఁడు మనోహరుఁడు.]

విట—ఆహా! ఒకసంవత్సరమున కెన్నిగంటలున్నవో యందఱుసానులతో సహవాసము చేసినాఁడ. ఇట్లయినను నీమోహినియెడకుఁబోవుటకు మనసు బెగడొందుచున్నది. అయిన నీనవోఢాప్రథమసంగమ సుకృతమెవ్వరికి లభింపవలయు?

(వాకిలి మెల్లఁగఁదెఱచిచూచి ఆశ్చర్యమునభినయించి)

శా॥ ఈరామామణిముద్దుమోముగనుటే యేకాధిపత్యంబగున్ ।
నారీరత్నము ముద్దుగొన్న యపుడే నాకాధిపత్యంబగున్ ।
నీరేజేక్షణ కౌఁగిలింపఁగనినన్ శ్రీవిష్ణుభోగంబుగా ।
దోరమ్యాంగియసంగకేళి వెలయెంతో చెప్పఁగాశక్యమే ॥

ఆహా! ఏమీసుందరి సౌందర్యము?

(అనుబంధము 19.)

దీని ముద్దుగారుమోము విటులముద్దులకాకర్షణమంత్రముగానున్నది. దీనిబొమలను మరువిండ్లఁగాంచిన నెట్టిభుజంగుఁడును భ్రమింపకున్నే? అందుఁజూపుటమ్ముల లెక్కవెట్టి విటహృదయములఁగాఁడ నేయుకళంబరారికి జోహారులిడనివాఁడెవఁడు?

సీ॥ పూర్ణేందుబింబంబుపోవమ్మ నేఁడుదీనిమోము
మోమునఁజేర్చి మొనయవలదె ।
రహిబింబఫలకాంతి రావమ్మ నేఁడు
దీనికెమ్మోవిసుధలానికేరలవలదె ।
లికుచఫలమ్ములలేలెమ్మ నేఁడు
దీనియుదుటుగుబ్బలఁగోరులుంచవలదె ।
తెలివిబంగరుచాయతేతెమ్మ నేఁడుదీని
నెమ్మేనుకౌఁగిటనింపవలదె ।

తే॥ గీ॥ మేలుటద్దాలజగడాలుచాలుజాలు।
ననెడునీకాంతచెక్కులసతిశయిల్ల।
మదనసామ్రాజ్యవైభవంబొదవినట్లు।
లేఁడుమీఱిన తమినిముద్దాడవలదె॥

ఇప్పుడుపోయి తొలిముద్దుఁగైకొందుఁగాక. (సమీపింప).

మోహిని—(భయమునలేచి) ఎవరు?

మనో—తరుణీ! నీచూపుగములకోడి, నీముద్దుమోము చూడవేఁడి, బిగుమానమువీడి దాసానుదాసుఁడనైన మనోహరుఁడఁగదా?

తే॥ గీ॥ రమణివాలారు నీచూపుగములకోడి।
సొలసినీమోముదమ్మిని జూడవేఁడి।
పెల్లుతమివాఁడిబిగుమానమెల్లవీడి।
యడరునీదాసుఁడను మనోహరుఁడఁగాదె॥

మోహిని—ఆర్యా! సర్వవిదుఁడవైన నీకు వనితల యంతరంగస్థలముల భేదించిచొచ్చుట ధర్మమా?

మనో—అందుకైకదా యింతపాటుపడితి. నన్నేల దూరపుచూపుచూచెదు? రూపమున, విభవమున, జ్ఞానమున, నేనేమిటఁదక్కువ?

మోహిని—కావుననే యిట్టియాగడమొనర్చుట పాడియాయని విన్నవింతు. ఆఁడువాండ్రందఱొక్కటియేగదా? వారిమర్యాదల వెలిబుచ్చుట మానిసిపాడియా?

కం॥ జ్ఞానంబునసుగుణంబున।
మానితుఁడవుగానధర్మమాదూరగన।
బ్జానసలపడకటెంటన।
సీనముగాననుచువిన్నవించెదదానన్॥

మనో—కామినీ! నీవు వెలయాలవై యాఁడువాండ్రందఱిలోనేల నినుఁగూర్చుకొనియెదు?

మోహిని—పురుషపుంగవా! నను వెలయాలంటివిగదా? జన్మమున నా, వృత్తివలన నా నాకు వెలయాలితనము?

మనో—జన్మముననన్న?

మోహిని—అదియెన్నఁటికైననగునా? జన్మమున వెలయెక్కడ నాలెక్కడ? ఈ జాతినిజనించిన మగవాండ్రయినవారు లేరా?

మనో—పోనీ! వృత్తివలననే కానీ!

మోహిని—నేనావృత్తి నవలంబింపలేదు. వెలయాలనెట్లగుదు?

మోనో—నీ వేమి పెండ్లిచేసుకొనుచున్నావా?

మోహిని—అందునకే మైనఁగాలము మిూరెనా?

మనో—మనసురాక మాటలాడెదవు. నీయందుఁ బెండ్లిచేసుకొను లక్షణములైననున్నవా? నేఁడుగాకున్న రేఁపైన నేను గాకున్న మఱియొక్కఁడైన నీయనంగసుఖము ననుభవించువాఁడు, నేఁదాళఁజాల. రమ్మా ననుఁబొంద. ఇమ్మానీకౌఁగిలి. (సమీపించి)

(అనుబంధము 20.)

మోహిని—పురుషచంద్రమా! ఇటు నాకడకువచ్చుట మేరగాదు. ఒక్కటియడుగుదును. నను నీవుపొందఁగోరునది మోహముననా కామముననా?

మనో—నేఁడేమి క్రొత్తమాటలవింటిని. మోహమునకు కామమునకుఁ భేదముగలదా?

మోహిని—ఎఱుకలేనితనమునఁ మోహమును గామమును బర్యాయపదములుగా భావింతురు కాని మనశ్శుద్ధత్వమునఁ బుట్టిపెరుగుటకు దాపలేక యాజన్మమునుండఁగల ప్రేమాతిశయము మోహమనియుఁ, దత్కాలమున దర్శనశ్రవణాదులవలనఁగలిగి తుచ్ఛేంద్రియ తృప్తిఁగన్న వెంటనే నశించునది కామమనియు నాయభిప్రాయము

మనో—(స్వ) ఔరా! ఈనారిపలుకులు! ముద్దులగులుకుచున్నవి. (ప్ర) అతివా! మోహముననే నినుఁగోరుట. నీకంటె మోహింపదగిన భామామణియుండునా?

మోహి—సత్యమా! ఐన ననుఁబరిణయమగుటకు నేసమ్మతించిన నీవియ్యకొందువా?

మనో—పరిణయము? పరిణయము? భోగముదానిఁ బెండ్లియాడువిధియా నాకు?

మోహి—అయిననిది నేనునిర్వచించిన మోహము కాదుగదా?

మనో—మోహమునఁ గాకున్న కామముననే కానిమ్ము. కామమునఁగాకున్న క్రోధమున, లోభమున, మదమున, దయ్యమున, భూతమున దేననైనఁగానిమ్ము. నను రతికేళి సోలలాడించినఁజాలు.

మోహి—పురుషసింహా! కామమునకు ఫలితార్థము క్షణికతృప్తియేకదా? ఆతృప్తి యయినను ననురాగమునంగదా కలుగు? నాకనురాగములేకున్న నీకేటితృప్తి. కావున ననుమానుము.

మనో—నినుమానుటకా యిన్ని మాటలు? అదితప్ప వేఱేదైన నడుగుము. నాధనము, నాభూమి, నాదేహము నాప్రాణములైన నడుగుము. రమ్మా సంశయింపకుము.

కం॥ అడుగుము నాధనసంచయ।
మడుగుము నావైభవంబు నడుగుము దేహం।
బడుగుము నాప్రాణంబుల।
విడిచెదనీకొఱకునిన్ను విడువలతాంగీ॥

మోహిని—అన్నా! ఎఱిగి యెఱింగి నీకీయవివేకమేల? క్షణిక నీచతృప్తి కీర్తికి మూలమా? ఇహమున సౌఖ్యమా? పరమునకుమార్గమా? ఏటికీమగ్నత?

సీ॥ అనురాగమెఱుఁగనివనజాతముఖియెడఁ
బోరిబలవంతంబుబోలదన్న।
క్షణికమై వెలయునీచపుతృప్తియగుఁగాక
సౌఖ్యముంచుకయుండఁజాలదన్న।
దునుకునదేనిదుష్కార్యమొనరింప
నీలోకమునఁగీర్తియొసఁగదన్న।
సన్మార్గగరిమసంచలనంబునొందంగ
బరలోకమార్గంబుపరగదన్న।
తే॥ గీ॥ నెలతలఁగలంపఁబుణ్యంబుదలఁగునన్న।
అవ్వనేయుంగవినువారునవ్వరన్న।
చెలఁగిధరనెల్లనపకీర్తిగలుగదన్న।
కనికరంబుననామాటవినఁగదన్న॥

మనో—మన్నతమో నన్నతియో తరుణీ! నీవేమన్న నుమానము. ఒకముద్దయినఁ గొనక విడువను.

మోహిని—అయ్యా? నీకుఁదల్లితోఁబుట్టువులు లేరా! వారివలె నన్నుఁదలంపుము.

మనో—కామిని! నాతల్లితోఁబుట్టువుల సాటియేటికి? సంసారులై ప్రతివ్రతలై యున్న వారికివి వెలయాలవై లోకపత్నివై యున్న నీకును స్వర్గమునకు నరకమునకున్నంత దూరము. ఊరకమాటలాడనిచ్చిన నీవుమాటలాడెదవా? బలిమినైన నినుమానను. నీవేమి చేయఁగలవు? ఊరకశయనింపరమ్ము. (చేపట్టి).

మోహి—(విదలించుకొని) (అనుబంధము 21).

అయ్యా! వలవనిపరవనితల నక్కచెల్లెండ్రకంటె హెచ్చుగాభావింపుము.

మనో—పరవనితలు? పరవనితలని నీవేడ్చెదవు. నీవెక్కడిపరవనితవు! రొక్కమిచ్చి యిష్టపడినవారికెల్లస్వవనితవు. భోగముదానితో నీతులువినవలసివచ్చెఁగా నా ప్రాప్తి?

మోహి—అయ్యా! భోగమువారికి పుట్టినమాత్రమున నీతులునుడువరాదా? అవి నీకేమి తెలియని నీతులా?

సీ॥ వేశ్యచేనీతులువిననాయెసంటివి
నీకేమి తెలియనినీతులయ్య!
దుడుకునవాకునీవెడరఁగల్గించిన
నేమ్మతిఁజెందుటనిక్కమయ్య!
యపదమైయింతయునపరాధమెఱుఁగని
పడఁతిఁజంపఁగనీకు బాడియయ్య!
యేపాపమెఱుఁగనియెలనాగయుసురన్న
బాణంపనూరకపోవదయ్య!

తే॥ గీ॥ వెలయతోఁబుట్టువులునీకుఁగలుగరయ్య!
కుందఁజేసెదు కార్పణ్యమెందుకయ్య!
ప్రాణదానమొసంగికాపాడుమయ్య!
మెచ్చినాతండ్రినామ్రొక్కుఁగాంచవయ్య॥

(అనుబంధము 22.)

(నమస్కరించును).

యిపుడొక నిమిషమునకుఁ బ్రాణములేదవే? ఈలోకము నందలిమరణముతో సుఖదుఃఖములన్నియుఁ దీరవనుకొందువా? ఇక్కడికార్యాకార్యముల విమర్శించి బహుమానదండనాదులొసగుటకు యముఁడున్నాఁడే? తత్కాలమున నుద్భవించిన బుద్ధిమాంద్యమున నీవు తెలియఁజాలకున్న నీకంటె కఠినాత్ముఁడుగా యముఁడు? వాడు నీకేమి తోఁబుట్టువా? నినుమానునా? అయ్యో! స్వవనితయని విలపింతువే? స్వవనితనైనను సమయమెఱుఁగక సమ్మతివడయక కూడుపతి చండాలుఁడనిపించుకొనఁడా? నీకంటెభిన్నమైన స్వవనితపై నీకధికారమున్న యావనితకుఁ దనతోడి నీడబాయకుండ శరీరము స్వాతంత్ర్యములేదా? తల్లియవక తోడఁబుట్టువవక కలయు పశుమృగాదులు సహితము సమ్మతిగొనక పొందగోరునే? అన్నరో! నీవేమైన దుష్కృతియొనర్చిన నీయెడనే నాప్రాణానిలముఁబాయుదు. అప్పుడు దుష్టవేశ్యావృత్తిమాని శిష్టసతీవృత్తి నవలంబింప నుత్సహించి యే పాపము నెఱుఁగని పడతియుసురు నిన్నూరకపోవనిచ్చునే? క్షమాగుణమెందును బూజనీయము. తనుచే శరణాగతుల రక్షించుట మఱియు భావ్యము. నేను నీచేఁజిక్కినదానను. నినుశరణొందినదానను. నీవు ననుఁజెనకుటననుజంపుటయే. మానదానమును, నామూలమున ప్రాణభిక్షమును వేఁడుదానను. నాకుఁ బ్రాణమిచ్చి తండ్రియనిపించుకొని కీర్తిగైకొందువో, మానభంగమొనర్చి ప్రాణములఁ బోకార్చి నాపాలిటికటికి పగదాయ యనుకింకరుఁడవనిపించుకొందువో యెఱుఁగను నావ్రాతలు నేను నీచేతున్నది. బ్రహ్మవ్రాయఁడు. నీవువ్రాయఁగలవు. అన్నా! ఇదిమూటికి ముమ్మాటికి సత్యము. రక్షింపుము. రక్షింపుము. రక్షింపుము.

(యని నమస్కరించును).

మనో—(స్వ) ఆహా! ఈకలికిపలుకు లెంతసకరుణముగానున్నవి ఎంతనామానసమును గరఁగించెను? అమ్మా! లెమ్ము,

సీ॥ తోయజాయతనేత్రినీయుపన్యాసంబు
కటికిమానసమైనగరఁచునమ్మ।
కడుపుణ్యమహిమంబుగలుగునంగ
నవునీవెట్లువేశ్యాజాతిఁబుట్టితమ్మ।

వెలయాలివలపులఁగులుకులమాని
యీనీతులనెన్నఁడునేర్చితమ్మ ।
కలనైనసద్ధర్మవృత్తులనెఱుంగనినీకు
ఘనసతీగుణమెందుఁగలిగెనమ్మ ।

తే॥ గీ। నాఁటినాకీవుగురుభూతవైతివమ్మ ।
వాసిమంత్రోపదేశంబు జేసితమ్మ ।
నెమ్మినానేరములనుమన్నింపవమ్మ ।
శాంతిమయినీకిదెనమస్కరింతునమ్మ ॥

నేనుద్రోహిని. చండాలుఁడను. చదువుచట్టుబండలెన్ని నేర్చియు నింతయర్థము గ్రహింపనైతి. ఇపుడునమస్కరించుట నావంతు, సర్వాపరాధముల క్షమింపుము. (నమస్కరించి) పూజ్యమగు నుత్తమవంశమున జనింపగల నీవు పూర్వజన్మమునఁ జేసిన యేతపోవైఫల్యమునవో యేశాపవైకల్యమునవో చెప్పరాని యీనీచజాతిని జనించితివి. జనియించినమాత్రమున బహుజన్మతపః పరిపాకఫలమునఁ గలిగిన సద్గుణ మెన్నటికైనఁబోవునా? నాకుబుద్ధిగఱపితివి. నీవుమాతల్లివి. నీపాదములయాన, నాయాన, యీపరమేశునాన నేఁడాదిగాఁ బరసతీసంగమవాంఛ సన్యసించితిని. ఈబీజమంత్రమును నీవనుపదేశించితివి. నాకానతిమ్ము. పోయివత్తును. నే నిను మరల సేవింతును.

(అనుబంధము 23.)

(ముందరి యవనికపడును.)

[ప్ర: మల్లిక.]

మల్లిక—(మనోహరుని కెదురుపడి చేపట్టినిలిపి) కాయా ? పండా ?

మనో—మల్లికా ! నేనొకటియడుగుదును. ప్రమాణపూర్వకముగ నుత్తరమొసంగుము.

మల్లిక—అదియేమి ?

మనో—నీవీబిడ్డ నే మహాపురుషునికిఁగంటివి ?

మల్లిక—అడిగుట యెందుకు? అనుకూలమాయెనా లేదా?

మనో—ఆతల్లి విషయమై యింక నీమాటలాడకుము.

మల్లిక—(ఎదకొట్టుకొని) అయ్యో! అయ్యో! ప్రభువా! కొంచెము నిలువుము. నా బిడ్డనుండను వేడుకొని ప్రార్థించి తిట్టికొట్టి చంపినైన నీకనుకూలపఱచెదను.

మనో—ఆమాటలింక నాడకుము. ఆమె మాతల్లి.

మల్లి—మీతల్లి యుండ మోసిరండీ నాకొంపపాడాయెను.

మనో—ఏల దుఃఖించెదవు? ఇంతసద్గుణసంపత్తి గలబిడ్డ నీకుండుటకు సంతోషింపవలయుఁ గాక—

మల్లి—అయ్యో! సంతోషమా? అయ్యో! సంతోషమా! దీనిపాడెగట్ట. దీని పుటము వేయా! ననుముంచెనే?

మనో—మల్లికా! ఊరక ప్రేలకుము. నేనడిగిన ప్రశ్నమున కుత్తరమిమ్ము.

మల్లిక—మీ ప్రశ్నమేమండీ? కడుపుకాలి చచ్చుచున్నాను. నానోట శరక్కాయ వేసును. అయ్యో! ఎంతద్రవ్యమిచ్చితిరండీ!

మనో—నా ద్రవ్యమేమి వెనుక కిచ్చెదవా? ఈద్రవ్యమా నేనుదీసికోవలయు? ఈబుద్ధి గలుగుటకంతకా కింకబదియంతలిచ్చినను దక్కువయే. నాకుత్తరమిమ్ము.

మల్లిక—(కన్నులు తుడుచుకొని) ఏమడిగితిరండీ?

మనో—నీవీచిన్నదాని నేమహాత్ముని కుగంటివి.

మల్లిక—మీకెంగుకది.

మనో—నాకు ముఖ్యముగాఁ గావలయు నీవేమడిగిననిచ్చెద. చెప్పుము.

మల్లిక—నేనుగనలేదండి.

మనో—సాఁకినకూఁతురా? కన్నకూఁతురని చెప్పుచున్నారు.

మల్లిక—చెప్పవలయునా?

మనో—నీతోడు. చెప్పవలయు.

మల్లిక—ఇరువది సంవత్సరముల క్రిందటఁ గొందఱు కాటిపాపలతో నెక్కడనైన నొక చిన్నదానిని తెచ్చియిమ్మనియంటి. తర్వాత నాలుగైదు వత్సరములకు నేనే గర్భవతినై యాఁడుశిశువును బ్రసవించితి. ఆశిశువు పుట్టినవెంటనే మృతిఁబొందెను. ఆతరుణముననే పదిదినముల యొక స్త్రీశిశువుం దెచ్చి యమ్మఁజూపిరి. అదిమిగుల రూపవతియవుటచే దానియొత్తువరహాలకు దానింగొని సకలవిద్యల నేర్పి యిల్లాకా భంగముఁ గలిగింపుకొంటి. ఇదియే దీనిచరిత్రము.

మనో—ఇదిరెమెవరిబిడ్డ యగుటయుఁ గాటిపాపలు చెప్పరా ?

మల్లిక—వారెఱుఁగరఁట. ఎక్కడనో వచ్చిపడినట్లుండినదఁట. అప్పుడేపారిణమువచ్చిన సద్యోజాతయఁట నాకొంపఁగూల్పఁగదా దీనికిప్రాణములువచ్చినవి ?

మనో—మల్లికా! ఇపుడు తెలిసినది. ఈమె సద్వంశమున జనించినదిగా నుండ నోపు. ఆమెవిషయమై మాటలాడవలసిన సంగతులు విశేషముగానున్నవి. ఇపుడర్ధరాత్రము మీఱినది. రేపువత్తును.

మల్లిక—పోయి నాయనుసుదీరఁగని దీర్చుకొందును. (నిష్క్ర-)

[ప్ర: శీఘ్రగమనమున నలుగురు విటులు.]

1వ విట—Success? Success? (Shake hand)

మనో—మిత్రులారా! ఊరకుండుడు. నేను మొదటిమనోహరుఁడఁగాను.

1వ విట—What is this ఓహో! అంతటి happiness కలిగినదా?

మనో—అవును. మహానందకరమగు నీతిపట్టుపడినది.

1వ విట—Talk of నీతి in a D G's house! ఏమిటిదది ?

మనో—సోదరులారా! కూర్చుండుఁడు. మొదటినుండి మీరు కీడునకు మేలునకు నెల్ల నాయనుచరులరై యుంటిరి. ఇప్పుడును, నాయుపదేశమువినుఁడు. ఈ మాతల్లియగు మోహిని నాకుపదేశకర్త్రియై నన్నుద్ధరించె. నేఁటినుండి మనమందఱము వనితాంతరేచ్ఛను సన్యసింపవలయు. వేశ్యాప్రసంగము దలఁచుకొననైనరాదు.

1వ విట—ఏమిది ?

మనో—ఇదియిట్లనే. అపకీర్తియొకటి. పాపమొకటి. చెప్పరాని యనుతాపమొకటి. ధనహానియొకటి. తనహానియొకటి. తుదకు భయంకర నరకమొకటి. కాఁబట్టి యీయిచ్ఛ మన మానసమున నింతనుండి విడువవలయు. మనము దృఢమానసమున బట్టువట్టిన, నిదియసాధ్యముకాదు.

1వ విట—ఇదేమిమాట. మనమంత discussions చేసియుండలేదా యీనాఁడు?

మనో—అదియంతయుఁ బొరపాటు. దీర్ఘముగ నాలోచించిన మనవాదము కుంటివాదమనుట స్పష్టమగుచున్నది. నేనంతయు సవిస్తరముగా వచించెద. శోధమురండు.

కాము—నేను నాఁడేచెప్పలేదా ? నావాదమేగెలిచె.

అందఱు—మాకింక వాదమేల? నీకు మోహినిగురువైన, మాకు నీవేగురువు, నీదారి యెట్లో మాదారియట్లే.

(అందఱు హరిభక్త వేషధారులై మనోహరునికి నమస్కరింతురు).

(అనుబంధము 16.)

(నిష్క్రమింతురు.)

(వెనుక యవనికయెత్తగా యుదేపడకటింట మోహిని ఆలోచించుచుఁ గూర్చునియుండును)

[ప్ర: మల్లిక (రభసమున).]

మల్లిక—(ప్రవేశించి) అయ్యో! ఎంతగయ్యాళివే? ఎంతటి రంపెలాఁడివే? ఎంత మాయకారివే? నాకులమున కపకీర్తిఁదెచ్చుటకు జనించితివే. నాయిల్లు పాడుచేసితివిగదే! ఏమి పతివ్రతముండ వనిపించుకొనను న్నావే? నానీతులన్నియు గాలికి పోఁగొట్టితివిగదే? సరసవిద్యల గోదావరిపాలు జేసితివిగదే? ఈనూచనకొంత తెలిసియున్న నప్పుడే నినుగుత్తుకపిసికి చంపుచుంటినే? నాద్రవ్యము నాకుఁదక్కుచుండనే! ఎంతపాడైతి! ఎంతమోసపోయితి! నిన్నిప్పుడు విడుతునా? నినుఁజేఁగాలు గట్టి చండాలుల దోలనా! (సమీపించును).

మోహి—(తప్పి యావలబోయి) నన్నేమియు ననకుము. నాయిచ్చచొప్పునఁబోనిమ్ము. లేకున్న నేనెందైన బావిఁజూచుకొందు.

మల్లిక—నీవుమాయకోసేల? నేనే చూపుదురమ్ము. అపుడు నిశ్చింతగానుండెదను.

(అనుబంధము 24.)

(పట్టి బలిమి కొలికి కొట్టును).

మోహి—మల్లికా! నీదుశ్చరితము మానుము. నీ నా మనోహరుండను విటునితోఁ జెప్పినమాటలన్నియు నిందేయున్నందున విధిలేక వింటిని. నీదుష్కృతియంతయు నెఱింగితి. నీవెప్పుడైన బలవంతముఁజేయుదువని నమ్మి యపుడు నాప్రాణమును గడచేసికొనుటకు సాధనముగా నుంచుకొన్న యీకటారి (పఱుపుక్రిందనున్న కటారిఁదీసి) మనయిరువుర ప్రాణములఁ గొనసాగింపఁగలదని నమ్ముము.

(మెఱయించును).

మల్లిక—అయ్యో! అయ్యో! (ఎదమోదుకొని క్రిందఁబడిమూర్ఛిల్లును)

మోహి—ఈదురాత్మురాలియింట నేనుండఁజనదు. నాలిలిదంత్రుఁల నెమకికొనుచు నెందేనియుంబోయెద. (పోవుచు తిరిగి) ఆహా! ఈదుష్కర్మురాలి సొమ్ములు చీరలు నాకేటికి?

(అనుబంధము 25.)

(నిష్క్రమించును).

—: తృతీయాఙ్కముసమాప్తము. :—

———:o:———

శ్రీ

చిరకారినాటకము.

———:o:———

తురీయాఙ్కము-ప్రథమరంగము.

అడవి.

[ప్ర. కొఱిచెవారు.]

1వ కొఱిచె—వకేశ్వైరే! చేసుకొ నేకివ్రాదు.

2వ కొఱిచె—నీపూన! ఓరయ్యో! బలుపాజేకి నీకునాపదోదాం.

3వ కొఱిచె—నీయా- ఏమిరో శ్శబాబు. చండేలో నేపోదాతాండే

4వ కొఱిచె—బూతుగుంటే. నీవుఖ్లేదే. నేనూపఖ్లేదే. శేరాదోడు.

అందఱు—

(అనుబంధము 26.)

(ప్రక్కకుఁబోయెదరు).

[ప్ర: మోహిని బీదవేషమున.]

మోహి—

(అనుబంధము 27.)

ఆహా! నాదౌర్భాగ్యమున కేమందును? నాల్గుదినములనుండి యాహారములేక కుందుచున్నానే? విచారించువారు లేరుగదా? ఎవరుచూచిన నుల్లసములాడి దుష్క్రియకుద్యమించువారుగాక కాపడువారు లేరే.

(అనుబంధము 27a.)

దైవమా! నాకేటికీరూపమునిచ్చితివి? ఈరూపమునకైకా మల్లిక నాపొడుగు ధనమునకు ననుఁగొన్నది? ఈరూపమునకైకదా యెందఱెందఱో విటులు దాని వాఁత ధనసంచయముఁగొట్టినది? ఈరూపమునకైకదా నాకెందునోలమిచ్చువారు లేకుండినది? ఇంతదౌర్భాగ్యమునకు మూలమగు నీరూపము నాకేటికి? ఇంత దుష్ప్రాప్తికి హేతువగు నీరూపము నాకేటికి? దైవమా! తుదకు నన్నీగతికిఁ దెచ్చితివా! నరకపాథేయమగు దుష్కృత్యమునకుఁ దప్పించిన నాకిట్టి యాపదఁ దెత్తువే? పాముకాటునకుఁ దప్పించి పులివాఁతకప్పగించినట్లుచేయుదే? కటకటా! మూఁడుదినములనుండి తినకున్న నిరాహార్యము నిగ్రహించుమార్గముఁగానఁగదా? నడయాడుటకు శక్తిచాలక కన్నులుమూసికొని వచ్చుచున్నవి. ఎన్నిసంకటము లనుభవించినను నొక్కింతాఁకలిఁదీర్చువారు లేరే.

(అనుబంధము 27b.)

మరలబోయి యామల్లిక శరణొందవలయునా? పొంది యభిమానముడిగి సువృత్తము మాని దుష్కృత్యముబూని యశోహానిఁజెందవలయునా? మార్గమేమున్నది? ఆమల్లిక గాక యింకొకరు ననుఁబోషించువారెవరు? ఈలోకమున నింతటికీడుకల్గునే? సన్మార్గమున మనవలెనన్న నింతయంతరాయము రాఁదగునే? లేదేని శరీరము విక్రయింపవలయు. ఒండేని కూడులేక చావవలయుననుభంగి కలుగునే! ఎంత యశోహానికైన నోర్తుఁగాక యీయాఁకలిబాధ కోర్వఁగలనా? ఎట్లయిననుజేసి మరల మల్లికయొద్దకే పోయెద. (పోవఁబోయి తిరిగి) ఆహా! మిన్నువిరిగి మైఁబడినను, బ్రాణానిలము వాసిపోయినను, నవయవములు పడిపోయినను, నాకలిచేఁ జచ్చినను మరల నాపాపకంటకము, నాకలుషమూలకందము, నా యన్యాయములదీవి, నాపంకములబావి, నాదుష్కృత్యములనునికి, నాదుడుకు చైదములయునికి, నా క్రూరకృత్యములప్రోవు, నాకరుణలేనితావు, నాయేవపుతావుఁ దిరిగిమాతునా? ఇక్కడనైన మడిసెదఁగాక— (కూర్చుండును).

(కోరిచెలు ముందఱికివచ్చి).

1వ కోరిచె—ఓరక్కో అపండిందిరారా! అపండిందిరారా!

2వ కొరిచె—ఓ౦దేఫణ్ణు యీటికి పోటికి పోతుందిరా?

3వ కొరిచె—ఎప్పుడైతేనేంరా? ఆపడింది.

1వ కొరిచె—పోయికొన్న దాంరా!

(సమీపమునకు వచ్చిచూచి)

1వ కొరిచె—ఛూ! బికారీ.

2వ కొరిచె—పకీరి.

3వ కొరిచె—ఎళ్ళపణ్ణం.

మోహి—పుణ్యాత్ములారా! నాకింతన్న దానమిచ్చి బ్రతికింపలేరా?

4వ కొరిచె—మైవన్నా వుండాదిరా! ఆపడించే ఆపదని—.

(అందఱు మోహినిసెత్తుకొనిపోవ).

మోహి—అయ్యో! మీకును నేనింతకంటి నెరపైతినా? మీరెక్కడి కటికివారు? ఆఁకలిచేఁ జంపక దైవమింతఱవ్వసేయునే? దారినున్న పుణ్యాత్ములారా! కానన్నున్న పశువులారా! చూచుచున్న విధియా! చూడకున్న దైవమా! నాప్రాణహరణమైన నొసర్చి మానదానము సేయరే.

శా॥ క్రూరాత్ములైచ్చి అవట్టినన్నుఁ జెఱుపంగొంపోవనుంకించిరే।
దారింగానను దిక్కు లేకడ లెదకా ధైర్యంబుగోల్పోయెసీ।
దారింబోయెడి పుణ్యులార ననునార్తుందీనఁ బాలింపఁగా।
రారే చూడరే కావరే తలఁపరే రక్షింపరే ప్రోవరే॥

[ప్ర: విశారదుఁడు (ఏకవైపున.]

విశారద—వనమున దగ్గులుగోయుచున్న నెక్కడనో కలస్వనము వినిపించె. అదియూ నా ర్తస్వరము (మారి) క్రూరాత్ములారా! తొలగిపొండు పోవకున్న నీక్షణమున భస్మీభూతులఁజేసెద.

1వ కొరిచె—నీవ్వాయడాబోడీ! ఇక్కణ్ణుంటిపోదు. కొన్నుపడేకి మువోచా—

(పైకివత్తురు).

(అనుబంధము 28.)

విశా— (అనుబంధము 29.)

(ఖడ్గము గైకొని కొట్టగను కోతిచేలు పరుగెత్తుదురు.)

మోహిని—(ఆయాసమున) మహాపురుషా! నాకుమానప్రాణములొసంగి రక్షించితిరి.

విశా—తరుణీ! నీ వెవ్వరు? ఏకసమున నేకతమున నిట్లువచ్చితివి.

(అనుబంధము 30.)

మోహిని—అయ్యో! నేను మోహినియను పేరిదానను. అయ్యో! అమ్మో! (నోరు చూపి మూర్ఛిల్లును).

విశా—ఈతరుణికి దాహబాధయో క్షుద్బాధయో కలిగియున్నది. ఎత్తుకొనిపోయి యుపచారముచేయుదుగాక. (నిష్క్ర.)

—o—

తురీయాఙ్కము-ద్వితీయరంగము.

మే ధా ని ధి యి ల్లు.

[ప్ర: మోహిని.]

మోహిని—నాభాగ్యమునకు సమానములేదు ఇదియే నాదుష్కాలమున కంత్యమై నటులఁ దోఁచుచున్నది. ఈమేధానిధి రాజర్షియుఁ జంద్రరేఖాదేవియు మాతల్లి దండ్రులకంటె నెక్కుడుగా నన్నుఁజూచుచున్నారు. వీరియొద్దఁజేరి యెనిమిదిమాసము లాయెఁగదా? పుట్టిననాటినుండి వీరింటనుండిన నెట్లోయుండునో నాకున్నది. వీరి "నయ్యా! అమ్మా" యని యేకవచనమునఁ బిలుచుచున్నాను. అంతచనవైతని. ఈ చంద్రరేఖాదేవి పట్టుంబట్టంబడుము నేమేమోహాస్యములాడుచును. ఎంత చేసినను నవ్వుచుండుఁగాక యొక్కమాటనదు. అన్నిటికంటె నెక్కువగా మరియొక సంతోషము. నేను నాజననాదుల నేమియుఁదాఁచలేదు. ఉన్నమాట నిక్కముగాఁ

చెప్పితిని. ఇట్లయినను నించుకైన ఖేదమెంచక ననుఁజూచుకొనుచువచ్చెదరు. అజ్ఞానమున నే మొనర్చినను దోషము కాదనియు నేనున్నత వంశమునఁ జనించియుండవలయునని యు నన్నారార్చి మాతల్లిదండ్రుల వరయుటకు బ్రాహ్మణులనయితే పంపియున్నారు. తల్లిదండ్రులు తెలుఁగకున్న పరైధితోఁ జంద్రరేఖా మేధానిధులు తలిదండ్రులైరి. పాపము పుణ్యభువాతి తెలుఁగకున్న నిర్భాగ్యురాలికిఁ బాపమనువారు నేఁడిందుఁగలిగిరి. రమ్మని యొలమిచ్చువారి వరయుచున్న యనాథను రమ్మని యొలమిచ్చువారు నేఁడేర్పడిరి. ఇన్నినాళ్లకు దైవమువలన నాపైఁగరుణ కలిగెఁగాఁబోలు. ఇంతసంతోషము నాయెనకునకిందుఁగలిగె.

(అనుబంధము 31.)

అయిన నొకటిమాత్రము చింతనీయము. దానివలన నాకున్న యీసంతసమంతయు నంతమొందునోయను భీతిగలిగెడు. ఈరాజర్షికుమారులు, కళానిధి విశారదులు ననుఁజూచుకీతి కొంచము సంశయాస్పదము గానున్నది. ఆయిరువురును ననుఁ బ్రేమంపుమాపునఁ జూచెదరు. కళానిధిని గన్నమాత్రనే, కడుపున చెయ్యిపెట్టి కలంచినట్లుసంకటమును, మనసున దిగులును నాకుఁగలిగెడు. ఏమిదైవాయత్తమో విశారదునిఁ జూచిన మరలఁజూడవలయునను వాంఛగలుగుచున్నది. నాకతఁడు ప్రాణదానమిచ్చినందువలననే యుండునా? ఛీ! రాజకుమారుండగు నతనికిని వేశ్యపంచఁ బడిజీవించిన నాకును ఎక్కడితారతమ్యము.

[ప్రః కళానిధి.]

కళా—మోహినీ! అదేమి యిందొంటిగానున్నావు?

మోహి—అయ్యా! కళానిధీ! ఏమియు లే దూరకయున్నాను.

కళా—ఏమో యోచించుచున్నట్లున్నది.

మోహి—అదియునూరకయే.

కళా—పనిలేని పనిగా నూరక యోచనగలుగునా? నాకుఁజెప్పుము.

మోహి—నాకేమియోచనగలదు? మీరు తలిదండ్రులుండగా నేమియోచన? వేశ్య యింటనుండిన నన్నింత గారవింతురుగాయుని యోచన.

కళా—దీని కేటికి శోచన? విధిబలమున వేశ్యయింటనున్న మాత్రమున నే సద్గుణసంపత్తి యెందుబోవును? అందున్నందున విద్యల నేర్చితివి. ఆవిద్యలచే నీసురూపమింకను రాణకలిగె. నినుం జేపట్టినవాని ధన్యుం జేయుట కాస్పదమయ్యె. నీయపాంగవీక్షణమునకు నర్హుండగు నాపుణ్యుం డెవండోయని నినుజూచువారందఱు విచారింపకుందురా? ఎవరిని జెట్టవట్టుదువో, ఎవరియిలు వెంచెదవో ఎవరిపుణ్యము రాణింపంజేయుదువో ఎఱి—

మోహి—అయ్యా! కళానిధీ! నిన్న మాయయ్యకు సమిధలం దెచ్చియిచ్చినదెవ్వ రెఱుంగుదువా?

కళా—(స్వ) ఆహా! కథమూఁగము పోయితింగాబోలు (ప్ర) ఎవరు తెచ్చియిచ్చిరి?

మోహి—అమ్మ చంద్రరేఖాదేవి నిన్న నాతోనొక మాటం జెప్పెను.

కళా—(స్వ) ఏమిది నాకు నానావిధచింతలచే మదిదప్పినట్లు ఈమోహినికిని నాదండనున్న మదిదప్పినట్లున్నది? (ప్ర) మోహినీ సమిధలు తెచ్చియిచ్చుటకును అమ్మ మాటాడుటకును నేమిసంబంధము?

మోహి—(స్వ) ఏమంటినో నే నేయెఱుంగను. (ప్ర) ఏమోయోచనలో నున్నందున నిట్లుమాటాడితి.

కళా—మోహినీ! నాకంటె నీకాప్తుం డెవండు? నాకేల నీయోచనం జెప్పవు? నీయోచనలన్నియుం దీర్పనేంజాలనా? అదియుండనీ! నీతో నొకమాటం జెప్పవలయు. అతోటలోనికింబోయి—

మోహి—కళానిధీ! మాయయ్య కాయసిద్ధికై పోవనున్నాండంటగదా ఇంకనెన్ని దినములున్నది.

కళా—(స్వ) నాకేటికిట్లారాటము గలుగుచున్నది? గుండె దిగులగుచున్నది. (ప్ర) మోహినీ! మోహాయనునదియేమి? నీకెట్టైన నెఱుంగుదువా?

మోహి—కళానిధీ! మావిశారదుని మాతల్లి గర్భముధరించియున్నపుడు నిన్నెవ్వరో దురాత్ములెత్తుకొనిపోయిరంట జ్ఞాపకమున్నదా?

కళా—జ్ఞాపకము లేకయేమి? అట్లెత్తుకొని పోయినవుడేగదా యాకస్మికముగా నిను విశారదుండు విడిపించెను.

మోహి—ఏమిట్లుమాటలాడెదవు? విశారదుండు పుట్టకమునుపు వృత్తాంతము నిన్నను గంగా నను విడిపించిన సంగతియేటికి?

కళా—మోహినీ! నేనుపోయివత్తును (స్వ) పాడుబుద్ధి, పాడుసంకటము.

(నిష్క్ర.)

మోహి—ఇదియే నాకున్న భయము. ఇతఁడు రాకుమారుఁడుగదా? నీచజాతిలో బెరిగిన నన్నియితఁడాశించిన నేనేల వెనుదీయవలయు? అకటా! ఆమాటతలఁచుకొన గూడకుండనున్నది. ఇతనిఁజూచినవెంటనే మదిభుగుల్లుమనుచున్నది. నింకు ప్రేమయు నధికమగు ననహ్యమును గలుగుచున్నది. మఱి ప్రేమయుఁగాదసహ్య ముకుంగాను. అదియే విశారదుఁడున్నాఁడుగదా?—ఏమిది? తలఁచుకొనఁగానె వచ్చెను.

[ప్ర: విశారదుఁడు.]

విశా—మోహినీ! మాయన్న యెందున్నాఁడు?

మోహి—ఇపుడె వెడలిపోయెను.

విశా—ఆహా! ఈకాలమెంత చలిగానున్నది? (కూరుచుండును).

మోహి—తెట్టివో నీయెడ కేలవచ్చితివి?

విశా—ఊరకవచ్చితిని.

మోహి—నిన్న నేమో చెప్పఁబోయి యూరకైతివి?

విశా—ఏమిచెప్పబోయితిని?—మఱి—(ఊరకుండును).

మోహి—(కొంత సేపూరకుండి) ఏమస్లెమ్రింగితివి? నాకేల నాఁచెనవు? నాప్రాణములు నీవలన నేగలిగె. ఆచరణము నీయెడఁ గృతజ్ఞనై యుండవలయు నాకును.

విశా—మోహినీ! నన్నేటికిఁ బ్రశంసించెదు? నేనే మొనర్చినాఁడ? నేఁబోయివచ్చెద. (నిష్క్ర-).

మోహి—ఎట్టివారియొద్దను మాటాడజంకు నేనివిశారదునొద్ద నిప్పేటికి మాటలాడెద? ఇట్టిదియే మోహము కాఁబోలును. ఇతఁడు ననుమోహించియున్నాఁడు ఇతని మోనముద్రయే లోకములోని మాటలకన్నిటికంటె నెక్కువగా నాకుఁదెలిపెను. వేశ్యాదత్తపుత్రికి నాకీసంతోషమేల.

(అనుబంధము 32). (యవనికపడును).

—o—

తురీయాఙ్కము-తృతీయరంగము.

చంద్రరేఖ యిల్లు.

[ప్ర: చంద్రరేఖ (కూర్చుండియుండును) పిదప మోహినీ.]

మోహిని—అమ్మా! అయ్య యీజాబుఁబంపియున్నాఁడు. ఈబరణియుం గైకొనుము.
చంద్ర—(తీసికొని) ఆహా! ఇదితిలక వ్రాసినజాబు. దీననేమున్నది చదువుము.
మోహిని—(చదువును).

"చంద్రరేఖాసతీ! మూఁడు నెలలో వత్తునని నీవలన సెలవుగైకొనివచ్చి తొమ్మిది నెలలైనను రాకున్నానని నను నిష్ఠురములాడి వ్రాసిన జాబంది యెంతయు సంతసించితి. నామాఱుదల్లికిఁ జాడ్యముబలిసి యిప్పటికిఁ బదునాల్గుదినముల క్రిందటఁ గాలధర్మమునొందెను. కావున విధిలేక నిలిచియున్నాను. ఇఁక నొకనాల్గుదినములలోఁ బయనమై యేతెంచెదను. నినుదర్శించుకొను నభిలాషమే కాక మా మోహినినిఁ జూడవలయునని మిక్కిలి కుతూహలముగలదు. నేను వెడలివచ్చిన నాఁడే యాకుమారి విశారదునిచేఁ బ్రాణాపాయమువలనఁ దప్పింపఁబడి నీయొద్దఁ జేరెనని వ్రాసితివి. నేనులేనికాలమున నా మోహిని నీకు దోడుగా ఘటించినందుకు సంతసించెదను. నీకంటె విశ్వాసపాత్రురాలగు మోహిని నెప్పుడు చూడఁగలనని తీవరపడియున్న. నేఁడే వెడలవలయునని యుంటి. కొంచెము జలుబు చేసినందున నాల్గుదినములిచ్చట నే యుందును.

భవత్సఖి
తిలక.

చంద్ర—(బరణివిచ్చి భయమునఁబారవేసి) ఇదేమే మోహినీ! తేలునుదెచ్చియిచ్చితివి? కట్టియుండినదెట్లు?
మోహిని—అమ్మా! అట్టియపాయముఁ దెత్తునా? నేనొక్కటియడుగుదును. మొన్న నీవెందుకు నాపెట్టెలోనున్న నాయుంగరమును ముద్దిడికొంటివి?
చంద్ర—ఇప్పుడదియెందుకు?

మోహిని—నాయొద్దనున్న పదార్థములన్నియు నీకుఁగడుముద్దంటివిగదా? ఇదియు నాపెట్టెలోనుండిన దీనిని ముద్దాడుదువో లేదో చూతుమని కొండెఁగత్తిరించి తెచ్చితి.

చంద్ర—అయిన నిటురమ్ము. (పిలిచి ముద్దాడి) మోహినీ! ఒకపాటపాడుము. నాకుఁ బ్రొద్దుపోవదు.

మోహిని—నీకేటికమ్మా పాటలు.

చంద్ర—అదేల?

మోహిని—నీవుముసలిదానవు.

చంద్ర—శిశువులకుఁ బశువులకుఁ బాములకుఁ గానరసముతెలియున్న ముదుసళ్ళకుఁ దెలియదా? చెవుడా?

మోహిని—నిన్న నేమాటకో ముసలిదాన వంటివే?

చంద్ర—కష్టమాయెను. ఊరకొక పాటపాడుము. విందము.

మోహి— (అనుబంధము 33.)

చంద్ర—ఈపాట నాకేటికే మోహినీ! నీదిమిక్కిలి వికటమతము. విటునికి భక్తిపాటలు పాడితివంటివి. ముదుసలికి నాకుమోహపుపాటలా?

మోహిని—నిన్న ముసలివంటివి. నేఁడు తొల్తఁగానంటివి. ఇపుడౌనంటివి.

చంద్ర—కాలదేశముల ననుసరించికదా యేదియు? నిన్న ముసలినైతిని. నీపాటవినఁగాఁ తరుణినైతిని. పాటలోని యర్థమునకు వృద్ధనైతిని.

మోహిని—మంచిదికాని నాకొకటితోఁచుచున్నది. ఈపదునారేండ్లనుండి నీమగఁడు శయ్యారహితవ్రతము బూనియున్నాఁడుకదా? నేఁబాకవేళ నతఁడువచ్చి నిన్నాశించిన తరుణివయ్యెదవో వృద్ధవయ్యెదవో?

చంద్ర—(నవ్వి) ఏమిమాటలివి? (పోవఁబోవును).

మోహిని—అమ్మా! ఒకమాట.

చంద్ర—నాకుఁబనియున్నది. మరలవత్తును. (నిష్క్ర-).

మోహిని—నేఁపుత్రికవచ్చిన నొకవినోదముచేయుదు.

(యవనిక పడును.)

తురీయాఙ్కము-తురీయరంగము.

మే ధా ని ధి యి ల్లు.

[ప్ర: కళానిధి.]

కళా—ఆహా! ఏమియీదుఃఖము? మోహినిని జూడకున్న తాపము కన్నులకుఁ గట్టినట్లయి మోహపూరము వెలిబారుచున్నది. చూచితినా, యేమియు నెఱుఁగరాని మోహము భయము మనుగలుగు. మోహమో, లజ్జయో, మరేమో తెలియదు. కల్లో, దుష్టమో తెలియదు. అనర్థములకు మూలమో, సౌఖ్యమునకుఁ గారకమో తెలియఁజాల. ఊరకుందునా యూఱటగలుగదు. మోహాతిశయమందునా ధైర్యాధిక్యముగలదు. అట్టి మోహమగునా? భయాతిశయమేయున్న మోహమున్నదిగదా? ఇట్టిస్మృతిరేక మనోధర్మముల కాశ్రయమేమో తెలియదు. ఇఁక నాతన్వంగి యాశయమెట్లో? మోహముగలదందునా? ననుమాటలాడనియ్యదు. లేదందునా? వలదనియేల చెప్పదు? లజ్జయందునా, మిగిలినమాటలన్నియు నిశ్శంకముగానాడును. దానిఁదలఁపవలదన్నఁ దలఁపునకుఁ దప్పకవచ్చును. తలఁచితినా, మనసు ఘుగుల్లుమనుచున్నది. చూడఁజాల. చూడకుండఁజాల. తలఁపఁజాల. దలఁపకుండఁజాల. పోవఁజాల. పోవకుండఁజాల. ఊరకుండఁజాల. మాటాడఁజాల. హా! దైవమా!

(కూర్చుండును).

[ప్ర: విశారదుఁడు.]

విశా—అన్నా! జననిపిలుచుచున్నది.

కళా—విశారదా! ఏమిపని?

విశా—నే నెఱుఁగను.

కళా—ఎవరెవరున్నారు?

విశా—మోహినియుఁదిలకయు.

కళా—మోహినియున్న జష్టిగలిగె. దానిఁజూచియున్నావుగదా? నీయభిప్రాయమేమి?

విశా—ఏమభిప్రాయము?

కళా—ఎట్టిదియని నీతాత్పర్యము?

విశా—ఏవిషయమున?

కళా—రూపమున, గుణమున, సౌభాగ్యతను, నడతను, స్వభావమున.

విశా—నేనెల్ల చెప్పఁగలను?

కళా—రూపమున రతీసతిగదా?

విశా—ఏసతియో?

కళా—గుణమున నరుంధతిగదా?

విశా—ఏటికిప్పుడామాట? మనకుఁ బ్రొద్దుపోవదా?

కళా—విశారదా! మోహినియున్న నాకుఁ బ్రొద్దుపోవదు. అదిలేకున్నచోఁ బ్రొద్దుపోవదు.

విశా—అన్నా! జననిపిలిచె. ప్రొద్దయినదిపొమ్ము.

కళా—ప్రొద్దు- జనని- జననియేప్రొద్దు. ప్రొద్దేజనని.

విశా—నిన్నుఁబంపెదనని నేవచ్చితి. నీవుపోవకున్న నేనైనఁబోవలయు.

కళా—ఏల నేనేపోయెదను. నీవుపోయెదవా? నీవేలపోయెదవు? ఏలపోరాదు? నేనేపోవలయునా? ఏలపోవలయు? ఏలపోరాదు? ఏమీ! జననిపిలిచెనంటివి మనజననియా మనజననికాదా? (నిష్క్ర.)

విశా—ఆహా! ఆమోహినిపై నితనికి మరులుగలిగినట్లున్నది. ఇదియింతకైన నూహింపఁగదా? అనవమోహినిపై మోహముపూని తలఁపునంతయుఁ దానిపాలుచేసియున్నాను. మోహము మానసమునందే మరియొకమాట కనములేనందున నది యింతకైన వెలికిఁదెచ్చినఁ దగ్గుఁగదా యని భీతిమాటాడకున్నాను. అగ్రజుఁడగు నితఁడు పెండ్లియాడకమున్న నేఁబాణియామాడుట యనుచితము. ఇతనికి మోహిని యొక్క తెరయేనా యుండినది? ఆమోహిని నను మోహించి నన్నెడిచియున్నానుగదా? అని నాకుఁ దక్కకున్న నెట్లుజీవింపఁగలను? హా! శ్రీహరీ!

(నిష్క్రమించును).

—:o:—

తురీయాఙ్కము-పంచమరంగము.

చంద్రరేఖనగరు.

[ప్ర: మోహిని.]

మోహిని—నాచమత్కారములో నొకభాగమైనది. ఇంకొకభాగము కావలయును. తిలకను గనుగొంటిని. చంద్రరేఖకుఁ జెవుడుకలిగియున్నదనియు గట్టిగామాటాడువఱకు వినరాదనియుఁ జెప్పితి అట్లనే యీమెకుఁజెప్పితి మిక్కిలి వినోదమగును శ్వాసకోశములు పగులువఱకు నవ్వెదరు.

గీ॥ ఒకరినొక్కరుచెవుడంచు నుఱుముఁబోలె।
నడరిగొంతులుచినుగఁగా నఱచువారు।
బలువినోదంబువెలసెను శ్వాసకోశ।
ములువగలుదాఁక నవ్వంగఁగలుగునాకు॥

[ప్ర: చంద్రరేఖ.]

మోహిని—అమ్మా! తిలకవచ్చియున్నది.
చంద్ర—ఎక్కడ?
మోహిని—ఈయుద్యానవనమునన్నది. వచ్చుటకుఁ గొంకుచున్నది.
చంద్ర—ఎందుకు?
మోహి—మొన్నసయిన జలుబువలన నత్యంతము చెవుడుపట్టియున్నదఁట. గట్టిగా నఱచువఱకు వినరాదఁట ఇదెనమకొను వేళకువచ్చెను. (ప్రక్కకుబోయియుండును.)

[ప్ర: తిలక]

తిలక—(గట్టిగా) చంద్రరేఖాదేవీ! కుశలమా?
చంద్ర—(గట్టిగా) తిలకా! నీకుంగుశలమా? నాకుమిక్కిలి వ్యసనమౌచున్నది.
తిలక—ఎందుకు?
చంద్ర—ఈచెవుడువచ్చినందుకు.

తిలక—ఎప్పుడేది రాఁగలయునో యది రాకమానదు.

చంద్ర—నీవిందున్నప్పుడు లేదుగదా?

తిలక—ఏమీ! మొన్నఁగదా! ఇంతలోవచ్చినదానికేమిచేయవలె?

చంద్ర—ఊఁ?

తిలక—(స్వ) వినఁబడలేదేమో, ఊరక "ఊ" యనుచున్నది (గట్టిగా) మొన్నఁగదా వచ్చినది?

చంద్ర—(స్వ) దీనికిఁ జెవుడైనమాత్రమున నెదుటివారికట్లే యనుకొనుచున్నదేమో? ప్రాణముపోవ నరచుచున్నది. (ప్ర) మొన్ననే సరేకాని యిట్లేటికి నీవు నాలుక పీఁకుకొనుచున్నావు?

తిలక—(స్వ) తనకుఁ జెవుడైన నన్నిట్లనుచున్నది. తానెందుకిట్లుకూయవలె? నాకేమి చెవుడా? (ప్ర) చెవుడని నేను నాలుకపీఁకుకొనుచున్నాను. నీ వేటికి గొంతుచించుకొనుచున్నావు?

చంద్ర—నేనుఁ జెవుడనియే తెగనఱచుచున్నాను.

తిలక—నీకుఁ జెవుడైన నాకు లేదుగదా?

చంద్ర—నాకుఁ జెవుడు?—

తిలక—సరిపోయె? మఱి?

చంద్ర—ఏమిసరిపోయె?

తిలక—(స్వ) ఓయబ్బా! నాప్రాణముపోవుచున్నది. (ఇంకను గట్టిగా) ఇంతఱచిన నొక్కనాటిలో నాకూపిరిపోవుచున్నది. ఇంతపాపిష్ఠి చెవుడు నీకెక్కడఁగలిగె.

చంద్ర—(గట్టిగా) నాకెక్కడిచెవుడే? హాస్యములాడెదవు?

తిలక—నీకుఁ గాక మఱినాకా?

చంద్ర—(స్వ) చెవిటి ముస్తకోలు! (ప్ర) నీకుగాదేమే చెవుడు?

తిలక—నీకుఁగాదా?

చంద్ర—ఎవరు చెప్పిరి?

తిలక—మోహిని చెప్పెను.

చంద్ర—మోహిని యేమిచెప్పెను.

తిలక—నీకుఁ జెవుడనియు నొక్కరితోడనుఁ జెప్పవద్దనియును.

చంద్ర—(మెల్లగ) నీకుఁ జెవుడనివింటినే?

తిలక—ఇంక నేఁటినుండి కలుగవచ్చును. ఇంతగూటములు కొట్టినట్లగపడితివి. చెప్పకు కలుగకుండునా?

చంద్ర—మోహినియెక్కడ?

మోహిని—ఇంతవఱకు నవ్వుచుండి ముందుకువచ్చి) అమ్మలారా! నాకడుపు కుట్టు పట్టియున్నది. ప్రక్కలొమ్ములు పగిలిపోవుచున్నవి మీకెవరికిఁ గాదు.. నాకుఁ జెప్పకు.

తిలక—ఇది యీతన్వికుత్పిత్తమా? భోగముదానింటఁ బెఱిగినందు కింతమాత్రమైన నేర్వకున్న నెట్లు?

చంద్ర—తిలకా! ఆమాటనకుము. నాకుఁ గోపమగును. పసిబిడ్డయే మెఱుఁగును? మనము బుద్ధిహీనులమైతిమి.

(మోహిని నిష్క్రమించును.)

[ప్ర: మేధానిధి, కళానిధి, విశారదులు (భయమున)]

అందఱు—ఏమి? ఏమి? ఏమైనది?

మేధా—చంద్రరేఖా! ఏమి యీయార్భాటము?

చంద్ర—నాకును దిలకకును జెవులుగల్పించి మమ్ముఁ దెగవఱిపించినది.

మేధా—ఎవరు?

చంద్ర—మోహిని.

మేధా—ఏదీ?

చంద్ర—ఉండెనే. పోయినేమో.

కళా } ఇంతమాత్రమేనా?
విశా }

(నవ్వుచు నిష్క్ర-).

తిలక—దేవీ! నాకుఁ బ్రయాణాయాసము. పోయివిశ్రమింతు.

(నిష్క్రమించును).

మేధా—చంద్రరేఖా! మోహినివిషయమై మాటలాడ నేవచ్చుచుంటి.

చంద్ర—దానివిషయమేమి? ఇంకను నాకునవ్వుతీఱదు.

మేధా—కళానిధివైఖరి యీలోపలఁ గనియున్నావా?

చంద్ర—కనియున్నాను. చిత్రవిధముగానున్నది.

మేధా— నేఁగుర్తించియున్నాను వాఁడుమోహినిని మోహించియున్నాఁడు.

చంద్ర— నాకటులతోఁచదు. మోహినియుఁ గళానిధియు నేకతమున సంభాషించినది చూచియున్నాను. ఎవరైనపుడంతయు వీఁడోరఁగాఁబోవును. పిచ్చివానివలె మాటాడును. మోహమున్నఁ బ్రేమపుమాపు వెలువడదా? నేకత్యమెంచినదని యసహ్యపడుచున్నాఁడనియెంచి నేనుదండింపనైతము దండించితి.

మేధా— నేనుజూడఁగా వానికిఁబిచ్చిమోహమని యెంచెద. ఒకమాటడిగిన వేరొక మాటచెప్పును. ఒకచోటికిఁ బొమ్మన్న నొండొకచోటికిఁ బోయిరాకుండును. ఏకతమున నధిక విచారగ్రస్తుఁడై. తనలోఁదానే మాటలాడుకొనును. ఇదిమోహమునఁగా కొండువలనఁగాదు

చంద్ర— విశారదుఁడును మోహినిని మోహించియున్నాఁడు. అదిసైతము విశారదుఁ బ్రేమపుమాపునఁజూతును. ఎప్పుడైన నీకళానిధి విశారదుల చిన్ననాఁటిసంగతులు చెప్పుచుండుముగదా. కళానిధిచరిత్రము విసువిసముల వినును. విశారదుచరిత్రమన్నఁ జెవులుబెంచివినును.

మేధా— ఇందువీఁదనే నీనిర్ధారణమా?

చంద్ర— మఱియొకటి. నేనెప్పుడైనఁ గళానిధిఁబిలువుమన్న నేదోయొక నెపమిడి పోకుండును. విశారదుఁబిలువుమన్నఁ జెప్పుటకంటె ముందుగాఁబోయి పిలుచును.

మేధా— ఆఁడుదానవు. ఆఁడువాండ్రు మోహమెట్లు ప్రకటించుటయెఱుఁగవా? కళానిధిపై మోహమువలననే వానిఁజూడఁగోరదు. విశారదుపట్ల నేవిశేషములేకుండున నూరకపోవును. పోనీ. కళానిధియేకానీ విశారదుఁడేకానీ మనమిందులకు సమ్మతింపకలెవా యని యడుగుటకేవచ్చితిని. నీవేమందువు?

చంద్ర— ఏమా తేపణము? సంవత్సరమునుండి యీపనుగోరినిఁ జూచియున్నాను. ఆచారమర్యాదలనెల్లఁగంటిమి. ఎంతమంచిపడచు! ఇట్టిదికోడలగుటకేమాతంకము?

మేధా— మంచిమాట. నేనువట్లే పరిష్కరించియున్నాను. మోహినీ!

[పునః ప్రవేశము మోహిని.]

కళానిధి విశారదులఁబిలిచికొని నీవునురమ్ము.

మోహి— (నిష్క్ర.)

చంద్ర—నాథా! ఇదియేటి కిపుడే పరిణయముఁ జేసెదువా?

మేధా—నేను వీరియెదుటఁ గొన్ని మాటలాడఁగోరెద.

చంద్ర—ఏమిమాటలు?

[పునః ప్రవేశము మోహిని, కళానిధివిశారదులు.]

మేధా—మీరందఱుఁ గూర్చుండుఁడు. సతీసుతులారా! ఆలకింపుఁడు కుమారీ! మోహినీ! ఆలకింపుము.

(అనుబంధము 34.)

నినుజూచిననాఁటినుండి నీయందుమాకందఱకు సదభిప్రాయముగలిగె. ఆయభిప్రాయమునకుఁ గుందు రాకుండునట్లును మీఁదుమిక్కిలి యిందునకువన్నె వెట్టునట్లును నీవుమాయెడ వర్తించితివి. నిన్ను సమధిక విశ్వాసమునఁ గూఁతురికంటె నెక్కువగా భావింతుము. నీ జననీజనకుల వృత్తాంతమరయఁ బంపఁబడియున్న చంద్రమౌళిభట్టారకుఁడు నాల్గుదినములలో వత్తునని వ్రాసియున్నాఁడు. అతఁడు కార్యము సాధింపక రాఁడు. నిష్ఫలమైనట్లుండెనా యిన్నిదినములుండియుండఁడు. ఎవరినేల విచారింపవలయును? నీదుసద్గుణమాహాత్మ్యమును, నీదుసత్ప్రవర్తనా విశేషమును, నీసుశీలనాప్రభావమును, నీదు మానసనిశ్చలత్వగరిమమును నీ యున్నతవంశఖ్యాతియు జననమును దప్పక చాటెడు. మామనసునకెక్కియున్నది. ఆదరపూర్వముగ నేనొకటిఁ జెప్పెదను. అదినీవాచరించిన మామనసున మహానందముజనింపఁగలదు.

మోహి—జనకా—

మేధా—కుమారీ! నేఁజెప్పెడుమాటలన్నియు వినుము—మహానందముజనింపఁగలదు. అదియేమన్న, నా కుమారియిపురిలో నీమనసునకునచ్చినవానిఁ బరిణయముగావలయు ననుటయే. ఇదినిన్నుఁ బ్రార్థించుటగాని, యాజ్ఞాపించుటగా గ్రహింపకుము. ఈవిశారదు జననమునకుమున్న నాకుఁగూఁతురుగలుగవలెనను నభిలాషముండెను. కలుగునని యుఁబెద్దలు చెప్పుచువచ్చిరి. కూఁతురుఁగలిగిన సులోచనయను పేరిడఁదలఁచుకొనియుంటి. దైవమట్లుచేయక మరియొకకుమారుని విశారదు నాకిచ్చె. కూఁతురులేకున్న నేమాయెను? అంతకంటె నెక్కువగు కోడలివి నీవయ్యెదవుగా? అతుచ్ఛవేశ్య నీకొసఁగిన మోహినియను నామకరణము నేఁటినుండి నీకువలదు. నాకుఁబ్రియమైన

సులోచనాభిధానమే యుండనిమ్ము. సతీసుతులారా! ఇంతనుండి యీకుమారిని మీరు సులోచనయనియే పిలువవలయును. మోహినీ! కాదు సులోచనా! ఈమోహిని యను పేరు నీకెంత సుస్థిరముగానున్నను నెంత యన్వర్థముగానున్నను వలను. నీకు నామకరణ మొనరించితిమి. నీవింక మాదానవు.

సులో—జనకా! నాభాగ్యము నెంతని నుతింతును.

(అనుబంధము 35.)

నీయాదరణమతిలోకము. నేనావేశ్యయింటనున్న పుడు కొన్ని దినములలోనే నాయంతము సన్నట్టు భావించుచుంటిని. అదితప్పక నను చెఱుచును, నేదప్పక హత్యఁజేసికొందునని యెంచియుంటి. తప్పె. తప్పినను శనముపైనుండి ద్రోయఁబడిన చందమున దిక్కులేని యనాథగతి ప్రాప్తించె. ఒకనిమిషమునఁ జావనుంటిని. అదియుఁ దప్పె. ఇన్ని భంగముల నాకొనర్చిన దైవమన్నియుఁ బోవునట్లుగాఁ గడకు మిముఁ జూపించెను. ఇచ్చటి సంతోషము నావెనుకటియాపదల నన్నిటిం గాలఁగూలఁదన్నె. తొలుత నాకున్న దుఃఖము లాజన్మముండునని భావించియుంటి. చచ్చునపుడు మఱవనని యెంచియుంటి. మీయిల్లు చేరిన రెండవనాఁడే వానినన్నిటిని మఱచితి. మఱచితి—నిక్కముగా మఱచితి. మీయాదరణము మీవిశ్వాసము నేమనవలయును? నీప్రియతనయకియ్యనెంచియుండిన సులోచనాభిధానము నాకు నేఁడొసఁగిన ఋణమెన్ని జన్మములకుఁ దీరును? అదియుఁగాక, యజ్ఞాత మాతాపితృకనై, యవిదితకుల గోత్రనై, యపరీక్షిత బాంధవనై, యవమానిత బాల్యప్రవర్తననై, యగతికనై, యనాథనై, యనవధీతాశయనైయున్న నామాట—నేను నిష్కలుషననుమాట—నేఁజెడకున్నాననుమాట—ఈమాట—నామాటమాత్రమున నమ్మి, ననుఁగోడలిఁగా జేసికొన నెంచితివి. నాభాగ్యమున కేమందును? నాపుణ్యము నెంతనియెంతు? నాదైవము నెంతనుతింతు? ఇంక నేమాటాడఁజాల. నాసంతోషము నామాటల మ్రింగుచున్నది. కంఠము నడ్డగించుచున్నది. నాలుక బిగఁబట్టుచున్నది. నోరు మూయుచున్నది. (సాష్టాంగముగ నమస్కరించి దుఃఖించును).

మేధా—(లేవనెత్తి) కుమారీ! దుఃఖింపకుము. ఈచిఱుతఁదనముననే యెన్ని దుఃఖములకుఁ బాలైతివి! ఎన్ని యసిధారావ్రతముల సలిపితివి? ఎన్ని విషమ పరీక్షల మీఱి నిష్కలుషవై వెలికివచ్చితివి? అమ్మా! నీవు దుఃఖించిన నాకుఁదుఃఖముగలుగు. అమ్మరో! సులోచనా! దుఃఖింపకు. (అందఱు దుఃఖింతురు)

శ్రీ

చిరకారినాటకము.

———:o:———

పంచమాఙ్కము-ప్రథమరంగము.

మేధానిధి యిల్లు.

[ప: సులోచన (నిద్రించుచుండును) తిలకప్రవేశము.]

తిలక—సులోచనా! సులోచనా! ఏమొ తెల్లవారవచ్చినను నింకను లేవకున్నది. కళానిధిచందము మిగుల వింతగానున్నది. ఈసులోచనను మిగుల మోహించి యున్నాఁడని నాభావము. ఏమాశ్చర్యము. ఎవఁడుగాని యాసతీమణిని మోహింపఁడా? ఇంతటిగుణవతి, రూపవతి, సరసవతి యెవరికబ్బవలెను? నేవచ్చి నాల్గు దినములైనఁగాలేదు. నాకింతచనువైనది ఇట్టిదానిఁగళానిధి మోహించుటాశ్చర్యమా? మాచంద్రరేఖయో విశారదుఁడు మోహించినట్టుచెప్పెను. ఉండదు- అతనియందా భావమేలేదు. అంతమాఁగ మోహముండునా? ప్రొద్దుకావచ్చెను పోయిరైన మేలుకొలుపుదు. (సులోచనయొద్దకువచ్చిపిలిచి దేహమును బరీక్షించి హా! శ్రీహరీ యనిమూర్ఛిల్లును).

సులో—(లేచి, ఏమిది వికటారావమువింటిని ఎవరిందుబడియున్నారు? ఆహా! తిలకా! తిలకా! యిట్లేటికిఁబడితివి? లెమ్ము.

తిలక—(లేచి) సులోచనా! నీవునాప్రాణపదకమవు. నిక్కముచెప్పుము నిన్నెవరు మల్లికయను భోగముదానికమ్మినది?

సులో—తిలకా! నీచందముచిత్రము ఏలయిట్లువికారపు చూపుచూచెదు?

తిలక—నాచందముండనీ! నేనడిగినదిచెప్పుము. ఎవరో అమ్మిరంటివే.

సులో—ఎవరో యమ్మినట్టు మల్లిక చెప్పెను. వారేదోకులమువారఁట. మఱచినాను.

తిలక—కాటిపాపలా?

సులో—ఔనే కాటిపాపలు. కాటిపాపలు. నీవెట్లెఱుఁగుదువు? తిలకా! యట్లేటికిఁ జూచెదు. నాకుభయమగును చెప్పుము.

తిలక—మఱియొకటి చెప్పుము. దాఁపకుము. కళానిధి నిను మోహించియున్నాఁడా?

సులో—ఇదేల యడిగెదవు?

తిలక—నేనడిగినది తొల్తఁ జెప్పుము. మిగిలినసంగతులు నీకుఁబిదప నెఱిఁగింతు. మోహించియున్నాఁడా కళానిధి?

సులో—నేనెఱుఁగను. కాని మాయయ్య మాత్రమతఁడు నాకొఱకుఁ బరితపించుచున్నాఁడనెను.

తిలక—మీయయ్యయెవరు?

సులో—దినమునిను చూచి యిట్లడిగెదవు? మేధానిధి రాజును నే నయ్యయనిగదా పిలుతు!

తిలక—అట్లనే పిలువుము. నీవేమైనఁ గళానిధిని మోహించితివా?

సులో—తిలకా! ఆకళానిధిపట్ల నామనసిట్టిదని చెప్పఁజాల. అది మోహమెన్నటికిని గాదు. ప్రీతిగలదు. మోహమను పేరుఁ జెప్పినఁ జెప్పరాని యసహ్యముగలుగును.

తిలక—దైవమా! నీచేఁతలు చిత్రములుగదా?

సులో—ఇదేమే యిట్లాడితి? నాయట్టి మిత్రభావముననే నీసంగతియుఁ జెప్పుము.

తిలక—సులోచనా! నేనూరక వినోదమున నడిగితినని యెంచకుము. నీవెన్నఁడును కళానిధి కాస్పదమీకుము. ప్రేమింపకుము.

సులో—ఏల?

తిలక—నేను పిదపఁ జెప్పెదను—

(లోపల సులోచనాయని ధ్వని).

నిన్నెవ్వరో పిలుచుచున్నారు పొమ్ము. తరువాత మాటలాడుదు.

(సులోచన నిష్క్ర-).

తిలక—ఆహా! నాదౌర్భాగ్యమున కేమందును. ఈ విధిమాయ కేమందును? దైవము విపరీతమున కేమందును? ఈసులోచనను జూచినమాత్రముననే నాకేదో జ్ఞాపకమునకు వచ్చినటులే యేదో యోచనలు తోఁచినట్లుండును. అయిన నొక్కటియుఁ జక్కని జ్ఞాపకము కాదు. ఒక్కటియుఁ జక్కనియోచన లేదు. నేఁడాకస్మికముగా స్తనభాగము క్రిందట మత్స్యాకృతి పుట్టుమచ్చఁ జూచుటకు నిదితోఁచకపోయె. పుష్కరాగ్రహారమున స్మశానమున నేనుంచిన చచ్చినట్టుండిన మేధానిధి పుత్రియేకదా యీసులోచన? నేనుఁబలుల నాశిశువుం గానక విచారింపఁగాఁ గాటిపాపలయొద్దను

వచ్చియుండిరని తెలిసె. ఇంకేమి దృష్టాంతము కావలయును? ఈసులోచనకును జన్మరేఖ పోలికకలదు. ఒక్కొక్కప్పుడు ధ్వనియు నొకటియైయుండుచు ఇన్నియు నొకటగా నాకుఁదెలియకుండెఁగదా? దైవికముగా నీసతీమణి మఱలఁ దన తలితండ్రుల యొద్ద జేరినది. ఆకస్మికముగా నేవచ్చినంతన పరిపోయెఁగాక. లేకున్నఁ గళానిధి ఈసులోచనం బెండ్లిచేసికొనుచుండెనేమో. అకటకటా! ఎంత కార్యము కుదుర్చెను? జననీజనకులతో నీవివాహమంతయుఁ జెప్పుదునా? నన్నెంత ఘాతుకియనుకొందురు? ఏమైన ననుకొననీ. ఈవిశారదుఁ డెవరికొడుకెక్కడనుండి వచ్చెనన్న నేనుని చెప్పఁగలను. ఈవిశారదునిపై వీరికిని నీకృత్రిమ జననీజనకులపై వానికిని ప్రీతిమెండు. దానినంతయు భంగమొనర్చినదాననగుదు ఏభంగమైననుగాని. నేనంతయుఁ జెప్పినను నామాటలు వారు నమ్మ నేవలయునను కట్టేది? నాయొద్ద నే దృష్టాంతములున్నవి? పుష్కరాగ్రహారమున దృష్టిదోషముగలుగును భీతిచే నొకరికైన నీకుమారుఁ దొలుతఁ జూపకుంటి పిదపఁ జూచినవారు వయసుమాచి యాశ్చర్యపడిరిగాని సంశయింపరైరి. నను నమ్మకున్న సాహసకత్తెయు మృషాలాపయునగుదు. కావున సులోచనగాని విశారదుఁడు గాని మృతిబొందువఱకు దీనివెలిఁబెట్టరాదు. లేదేని నాయవసానకాలమునందైన నీరహస్యమంతయు దాఁచక వ్రాసియుంచెద. ఇపుడు నిమాత్రపోయినదేమి. సులోచనా కళానిధుల సమాగమము వారించెదను. పిదప దైవమున్నాఁడు.

(నిష్క్ర).

——o——

పంచమాఙ్కము-ద్వితీయరంగము.

చంద్రరేఖ యిల్లు.

[ప్ర: చంద్రరేఖ.]

చంద్ర—మాయన్న మంత్రిగుప్తుఁడు నేఁడు రావలసియున్నది. ఇపుడు మధ్యాహ్నమయినది. ఇఁక నొకపదిగడియలకు రావచ్చును. ఆపదిగడియలనునది యెప్పుడవునో యనుపించెను—ఎవరది ?—

[ప్ర: సులోచన (మగరూపముతో)]

సులో—చంద్రరేఖవు నీవేయా ?

చంద్ర—నీ వెవర విట్లంతఃపురమునకు వచ్చితివి ?

సులో—ఆహా ! నీవే చంద్రరేఖవు. నీముద్దుమొగమున నే చంద్రరేఖాత్వము నెలకొనియున్నదిగదా ? ఎన్నిజన్మముల సుకృతఫలముగా నిను నేఁడుకంటి. నేరాకుమారుఁడ సోమశేఖరుఁడనువాఁడ. పదియామడనుండి నీకొఱకై—

చంద్ర—పాపాత్మా ! ఏమిట్లు ప్రేలెదవు ? కన్నునొడలుగానవో ? నిన్నెవరిందు రానిచ్చినది ?

సులో—తరుణీ ! నీమాటలు నాకుమఱింత మోహము పెంచె. నిజముగా నీపై మోహమున నాకుఁగన్నునొడలు తెలియవు. ఆమోహమే సర్వాటంకములమాన్పి నన్నిందుఁ దెచ్చె.

(అనుబంధము 37.)

చంద్ర—పాపాత్మా ! చండాలా ! నీమోహమునకు అగ్ని పెట్టుము. రాజాంగనల యంతఃపురమునఁజొచ్చి యిట్టి ద్రోహపుమాటలాడెదవా ? నీనాలుకను దీయించి చించి చెండాడింతు.

సులో— (అనుబంధము 37॥.)

తరుణీ ! నీరూపవిఖ్యాతి జగములనిండియున్నది. పసినాఁటినుండి నీమగఁడు తపసుపిచ్చిపట్టి నిముఁజూడఁడట. నాకొకముద్దిచ్చిన నతనికి బుద్ధిఁగఱపెదను.

చంద్ర—హరిహరీ! నేఁడెవరి మోము చూచితిని? నీచ చాండాలా! నీవే విధవను జన్మించినాఁడవు? మృత్యువును పేరంటము పిలుచుచున్నావే? నీకేమి వినాశకాలము.

సులో—తరుణీ! నీముద్దెంత బంగారము చేయుదు. నినుమానను. (సమీపించును).

చంద్ర—ద్రోహీ! నీపాపిష్టి నెవరుదప్పింతురు? నీకుశాపమొసఁగుదు గాక. నీవెట్టి కులటాసుతుఁడవు?

సులో—(నవ్వి) అమ్మా! ఎంతపిచ్చిదానవే? ధ్వనినైనగుఱుతింపవా? (అని స్వరూపముమాపి మరల పురుషరూపము ధరించును).

చంద్ర—(చూచి) సులోచనా! ఏమికార్యముచేసితివే? ఈమగరూపమున నెంతముద్దుగానున్నావు? రమ్మిందు. (కౌఁగిలించును).

సులో—నీపై మోహముననే చేసచ్చుట.

చంద్ర—నాకును మోహమే. రమ్ము కూర్చుందుదము. (కూర్చుందురు).

[ప్ర: మేధానిధి (ప్రక్కన).]

మేధా—(స్వ) మంత్రగుప్తుని వృత్తాంతము దెలుపుట కిందువచ్చిచూడఁగా నాకన్నులేమయిన భ్రమఁజెందెనా? లేక నిక్కమముగాఁ జూచుచున్నానా?

సులో—చంద్రరేఖా! నన్నొకముద్దుగొమ్ము.

చంద్ర—ఇంక సందేహమేమి? ఇదిగోముద్దు. మఱియొకటి- ఇంకొకటి (ముద్దిడి).

మేధా—హా! పాపాత్మురాలా! హా! హా! (నిష్క్ర).

చంద్ర—సులోచనా! నిన్నించుకైన గుఱుతింపనైతిఁగదా?

సులో—అమ్మా! మఱియొక వేడుకచేయుదునా? మాయయ్యయొద్దకు నిట్లేపోవుదునా? అతఁడు గుర్తించునేమో?

చంద్ర—మంచి వినోదము. పొమ్మామారమువఁ బర్ణశాలలోనుండును. తిరిగివచ్చి యేమిజరిగినదియుఁజెప్పుము. (నిష్క్ర)

—o—

పంచమాఙ్కము-తృతీయరంగము.

చంద్రరేఖ యింటిముందర భాగము.

[ప్ర: కళానిధి.]

(అనుబంధము 38.)

కళా—అకటా! నావంటి పాపాత్ముఁడెందైననుండెనే. అయ్యో! మాతండ్రి నన్నంతటి పనికి నియమించెను! తల్లిశిరశ్ఛేదనమెటుచేయుదు? నాచేతు లెట్లాడు? మా తల్లియందేమైన నపరాధముండినఁ దానేమేమైన నొనర్పరాదా? నన్నేటికి నియమింపవలయు? అకటా! కన్నతల్లియే. తొమ్మిదినెలలు మోసి, యెంత వేదనకైన నోర్చి, కని, పెంచి పెద్దఁజేసినమాతయే- జగమునఁబుట్టి యిన్ని దినములుండినందులకు మాతృఘాతకుఁడనిపించుకొందునా? ఛీ! ఈదురిత మొనర్పఁజాల. ఒనర్పకున్న విధియేమి? అవతారమునిచ్చి భార్యయందు తానేజన్మించి, విద్యలనేర్పి పోషించిన వాఁడుగదా జనకుడు? అతనియాజ్ఞ నెఱవేర్పకుండుటధర్మమా! ఎట్లును నిర్వహింపనేవలయు. అయ్యో! ఎట్లునిర్వహింతును? తల్లియే—కన్నతల్లియే. ఆమె లేకున్నఁ దండ్రివలన నేమగును? ఊరక చూచి సంతోషించువాఁడుగాక, చన్నిచ్చి పెంచునా? అనవరతము కాపాడునా? ప్రక్కఁబోయక పండించుకొనునా? చెప్పక ముందే యాఁకలిగుఱుతించితీర్చునా? బాధలుగలిగిన లోకముమునిగినట్లు చింతించునా? ఎందునఁ దల్లితోఁ దండ్రి సరిపోలును? దైవమా! నాకెట్టిపాటుగలిగించితివి? అయ్యయ్యో! నాకరవాలమువాడి పరీక్షింపను నాతల్లికంఠమాయెనా? హా! శ్రీహరీ!

(మూర్ఛిల్లును).

[ప్ర: చంద్రరేఖ.]

చంద్ర—తనయా! కళానిధీ! ఎట్టివంతలు నీకుఁగలిగె? (లేవనెత్తును).

కళా—అమ్మా! నేఁగ్రూరకర్ముఁడ. కటికిచండాలుఁడ. ననుముట్టకుము.

చంద్ర—కుమారా! ఇట్టులేల మాటలాడెదు?

కళా—నేనెక్కడికుమారుఁడ? నీవెక్కడితల్లివి? నేఁగటికవాఁడను. కటికవానికైనఁ గరుణగలుగు. నాకుఁ గరుణలేకుండఁజేసినాఁడు మాతండ్రి.

చంద్ర—తనయా! నీమాటలు భయంకరములు. ఊరకమాటలాడెదవుగాక విషయము చెప్పవు. ఇంకఁ దడసిన నాప్రాణములు నిలువవు వృత్తాంతము చెప్పుము. చెప్పకున్న నను జంపిన పాపము నీకగు.

కళా—అయ్యో! తల్లీ! నిను జంపుటకే వచ్చియున్నాను. క్రూరహృదయుండై మా యయ్య నినుఁ దలనఱుకుమనియె. హా! నారాయణా!

చంద్ర—నారాయణ! నారాయణ! (మూర్ఛిల్లి లేచి) తనయా! నీమాటనిక్కమా! నా నాథుఁ డెందులకు నను జంపుమనెను?

కళా—అమ్మా! అది యింతైనఁ జెప్పఁడు. నేనడిగితిని కసరిపొమ్మనెను.

చంద్ర—అపరాధము లేక దండింపఁ బంపునా? (యోచించి) కళానిధీ! మఱియొకమాట. ఇంతకొక్కగడియకుముందు నానాథుఁ డిక్కడికేమైన వచ్చియుండెనా?

కళా—ఎక్కడిదమ్మా! పర్ణశాలలో జపమొనర్చుచున్నట్లుండి నన్నాజ్ఞాపించెను.

చంద్ర—(స్వగతము) నాకీశిక్ష తగినదే. స్త్రీనైన నేమి-పురుషరూపమున నున్న దాని ముద్దాడితి. ఈదండనము విహితమే కదా? (ప్ర) కుమారా! యోచింపక ఆజ్ఞ నిర్వహింపుము. పతియాజ్ఞమీఁద, వందునను, స్వసుతునితోఁ జంపఁబడు పుణ్యమెట్లు లభింపవలయును? అయిన నామూరకుమ నేనుఁ గట్టించియున్న విద్యాలయమునఁ జావ నభిలాషమాత్రఘుకలను. నాకోరిక నెఱవేర్పుము. (యవనిక పడును)

———:o:———

పంచమాఙ్కము-తురీయరంగము.

మేధానిధి పర్ణశాల.

[ప్ర: మేధానిధి.]

మేధా— (అనుబంధము 39.)

ఆహా! నాదుఃఖమున కేమందును? ఇంతటి దౌరాత్మ్య మెన్నఁడైన వింటిమే? చేపట్టిన నాఁటినుండి యొక్కద్రోహమైన నెఱుఁగని యీయంగనకిట్టి బుద్ధి పుట్టునే? అకటా! నేనెట్టి కులాంగనఁగా భావించియుంటిని? ఎంతనమ్మి యుంటిని? నానమ్మకము నమ్ముకజేసి నాకీయ్యఁ జెఱిచి వంశమునకపకీర్తి దెచ్చెఁగా? ఇరువదిరైదేండ్లనుండి ననుబాయకుండి యిరువురు కుమారులఁగని యీనలువది యేండ్ల యీఁడునకా యీమున్ప్రిక్రియ? ఈయరణ్యములో దీనికి నెఁజేదగలిగె? నాదుఃఖమున కేమందును? ఈయిరువదియైదేండ్లును నీఱంకులాఁడి నాకీయనమును దప్పక కాఁచియుండెనను టేమి నమ్మకము? దీనికుమారులు నాకుమారులని యేమినమ్మకము? నాకేమైన భ్రాంతియా? నేఁజూచినది మాచితినా? అయ్యో! ఎంతనమ్మితిని? ఎంత మోసపోయితి? ముందున్న మోహములు ముద్దులు కౌఁగిలింపులన్నియు వింతలయ్యెనే? బాసలన్నియు నమ్ముకలయ్యెనే? ఇట్టి యీఁడునకు నాకీ యపయశము గలిగింపఁ గారణమైన యాపలనాపకుఁడెవఁడు? ఎల్లప్రుడు నాయందలి మోహమునప్పక నను దైవముగా భావించుచుండిన నాసతీమణి మనసు హరించి చెఱద్రోవఁద్రొక్కించిన యాద్రోహాత్ముఁడెవఁడు? అదుష్టులుఁడెవఁడు? అదుష్టుఁడెవఁడు? ఆహా! నేనెంతమతిపుమసించితి? నాశయ్య నాకార్యము నవరంపఁ బొల్పడిన యానురాత్ముని జూచినప్పోటనే వానిప్రియతోడఁదునుమాడక వెడలివచ్చి నాకొడుకు నేల యాపనికిఁబెట్టితి? అయ్యో! నాకొడుకని మరులుఁగలుకుసు. నాకొడుకెవఁడు? అప్పుడే యాయిరువురిపని తీర్చియుండిన మనసునకుఁ గొంత యూఱటగల్గుచుండెనే? ఈపశ్చిమబుద్ధి నాకేలగలిగె? అకటా! ఇరువదిరెండేండ్ల తనకొడుకుకంటె నాలుగేండ్ల పసివాఁడుగానున్నాఁడే? అట్టివానితోడనా, యీహీనాభిసారిక కృత్యము? ఈనాఁటికి నాకులము మర్కటకులమాయెనే? (లేచి) ఏమిది? సిద్ధపుంగవుఁడరుదెంచినట్లున్నది. భ్రమ మేమైనఁగలిగెనా?

[ప్ర: సిద్ధుఁడు.]

ఆహా! నిశ్చయము. సిద్ధచంద్రమా! నమస్కృతులు ఇట్టివేళ నన్నుఁజూడవచ్చితివా?

సిద్ధ—మేధానిధీ! జ్ఞాపకమున్నదా? పదునాలుగుసంవత్సరములకుముందు మలయ శైలమున నాయొద్ద యోగనిష్ఠనుండఁగా నాల్కలుగోయుచున్న సర్పమును వేఁటబట్టి నీచేతికీవవచ్చితి. నీవు భయమందితివి. మనోదార్ఢ్యతో నీకింకను గలుగవలేనని నిన్నుఁ బురికొల్పి పదునాలుగు సంవత్సరములు వ్రతమును సలుపు మపదేశించితి. నేనాడినతీరున వచ్చియున్నాను. కామమును గొంతజయించితివి గాక, క్రోధమును జయింపలేవైతివి. మహోగ్రహమునఁ దప్పులేని దప్పునకు భార్యను వెలికిఁబంపితివి. మద్యగ్రబాధితుఁడ వైన నీకుఁగాయసిద్ధి యెట్టుఁబోలెఁ గలుగనేరదు. రాజయోగమే నీకింక న్యాయము.

(నిష్క్ర-).

మేధా—ఇదేమీపిడుగుపాటు? ఈసిద్ధుఁడేటికిఁ దప్పులేనితప్పని నుడివె నాకన్నులు వోయియున్నఁగదా "తప్పులేనితప్పు"? సిద్ధుఁడు కాదా విశ్వేశ్వరుఁడు చెప్పినను నాకన్నుల నేనమ్మకుందునా? ఇంక నాకుఁ గాయసిద్ధియేటికి? మాచంద్రరేఖయే నాకుఁగాయసిద్ధిచేసియున్నది. ఆహా! ఈపగ నే నెట్లుతీర్చుకొందు? సిద్ధుఁడు చెప్పుటకేమి? ఆజన్మబ్రహ్మచర్య వ్రతమాచరించినవానికి నాదుఃఖమెట్లు తెలియు? హా! దుఃఖము దుఃఖము (మోము మోడ్చుకొని) ఏమిది? ఆకులనాశకుఁడిక్కడికే వచ్చుచున్నట్లున్నది? అరెర్యా! వీనిముఖము నే నెట్లు మాతును? నావంశ యశోహాని యొనర్చినదిచాలక తన నీచాకృతి మహా గర్వసంరంభమున నాకుఁజూప నెతెంచుచున్నాఁడు

[ప్ర: సులోచన (పురుషవేషమున)]

నీచాత్మా! నిన్నిప్పుడే ఖండించెద—(మీదికిఁబోవును).

సులో—(భయమున) ఏమయ్యా! చూచియుఁజూడక ముందే చంపవచ్చువానివలె వచ్చెదవు? నన్నెఱుఁగవా?

మేధా—పాపాత్మా! ఏయభిసారికకు నీవుకొడుకవు? నినుఁజంపువఱకు నాకొనర్చిన యవమతి తీఱదు. (కత్తినెత్తును).

సులో—(స్వరూపముపూని) అయ్యా! ఈసులోచనను గుఱుతింపవా?

మేధా—సులోచనా! నీవిపుడెక్కడినుండి వచ్చుచున్నావు?

సులో—మాయమ్మయొద్దనుంటిని. ననుముద్దాడి నీయొద్దకుఁబంపెను.

మేధా—హా! నాభాగ్యలక్ష్మిపోయె. (అని మూర్ఛిల్లును)

సులో—ఆహా! ఏమీవిపరీతము? అక్కో! మాయయ్య యూరక పెనుమూర్ఛ నొందెనే. నేనెట్లుచేయుదు? అయ్యో! అయ్యో!

[ప్ర: ఋషికుమారుఁడు.]

మునితనయా! ఇపుడయింటికిఁబోయి యెవరికైన రక్షింపుము. మాయయ్య మూర్ఛ నొందియున్నాఁడు.

మేధా—(లేచి) తనయా! ఎంతఘాతుకకార్యమొనర్చితి? నిన్నా కాపురుషవేషమునఁ జంద్రరేఖయొద్దఁజూచి యాగ్రహించివచ్చి కళానిధితోఁ జంద్రరేఖతల తడవుసేయక తెగవేయుమంటి. ముగిసియుండునేమో?—

సులో—హా! శ్రీహరీ! (మూర్ఛిల్లును.)

మేధా—(లేచి) ఇందుండి నేమిప్రయోజనము. పోయివిచారింతరమ్ము.

(యవనికపడును.)

పంచమాఙ్కము-పంచమరంగము.

[ప్ర: విశారదుఁడు.]

విశా—నేనడివికిఁబోయి కొంతతడవుచేసితి వచ్చువేళకేమాశ్చర్యము! పర్ణశాలలోఁగాని యింటఁగాని యొకరులేరు ఈసాయంకాలము వేళ నందఱు నెక్కడఁబోయి యుందురు. ఏమిది? నాదక్షిణభుజమదరుచున్నది.

గీ॥ తలఁప ప్రాణబంధుదర్శనమునకు వేళఁ,
దనరుకార్యసిద్ధిఁగనెడు వేళ,
మనసులోన లేనియనుపమానశుభంబు,
లలరు వేళదక్షిణాంగమదరు॥

ఏమిశుభముగలుగఁగలదు? శుభములన్నియుఁగలిగింప మాసులోచన చేతనున్నది.

[ప్ర: మంత్రిగుప్తుఁడు.]

మంత్రి—కుమారా! నీ వెవరు?

విశా—స్వ) ఎవరతఁడు. ఎక్కడనో వినిన ధ్వనిగానున్నది.

మంత్రి—కుమారా! నీపోలికయెక్కడనో చూచినట్లున్నది. నీవింతకు వాఁడవా లేక ఎక్కడనుండియైన వచ్చినాఁడవా?

విశా—అయ్యా! నేను మేధానిధిరాజన్యసుతుఁడ. విశారదుఁడని—

మంత్రి—ఆహా! నా మేనల్లుఁడవా? (కౌఁగిలించి) అందుకనే నీరూపము గుర్తించితి. నీవు మేనమామనగు నాపోలిక కలిగియున్నది. (కన్నీరునించి యాశ్లేషించును.)

విశా—మామా! మంత్రిగుప్తమహీపతీ! నేఁడుగా సుదినము? నీ వేటికిఁ గన్నీరునించెదవు? తొలుత నీకుఁ గన్నీరుగలిగినప్పుడు చిరకాలదర్శన జనితానంద బాష్పములని యెంచితి. ఇప్పుడును బ్రవహించుచున్నవిగదా? ఇవి దుఃఖాంబువులు.

మంత్రి—విశారదా! నీకు మేనమామనగు నాపోలికయుండుటచూచినంతనే పదునేఁడు సంవత్సరముల క్రిందట నాచేదప్పిపోయిన నాసుతుఁడు జయసేనునిపై స్వాభావికముగా జ్ఞప్తిగలిగి దుఃఖముగలిగె.

విశా—జయసేనుఁడు. జయసేనుఁడు. ఎక్కడనో వినియున్నా నీపేరుపిలిచినది.

మంత్రి—నా కొమారునిసంగతి నీజననీజనకులు చెప్పఁగా వినినావేమో.

విశా—వారు చెప్పినట్టులేదు. ఎక్కడనో వినినట్లున్నది.

[ప్ర: ఋషికుమారుఁడు.]

ఋషి—ఓయబ్బా! ఎంతా గాసమాయె తిరిగి తిరిగి కాళ్ళులుపడిపోయెను ఇంకా నాపాడుదేవళ్ళు యెనకు నెరవుపోదురు? (విశారదునిచూచి) ఆహా! విశారదా! నీవెక్కడనుంటివి? ఎంతోగ్గనములు జరుగుచున్నవి? చంద్రరేఖాదేవిని శిరశ్ఛేదనము చేయఁ గళానిధిని మీతండ్రి యాజ్ఞాపించినాఁడు. అందఱు విస్వాలయమునకుఁ బోయియున్నారు ఈపాటికేమైయుండునో—

విశా / మంత్రి } హా! శ్రీహరీ! (మూర్ఛిల్లుదురు)

(యవనికపడును).

పంచమాఙ్కము-షష్ఠరంగము.

విష్ణ్వాలయము.

[ప్రః చంద్రరేఖ (ధ్యానించుచు) కళానిధి (ఖడ్గముతో)]

కళా—(అనుబంధము 40.)

అకటా! చూచిచూచి యీఘోరకృత్య మెట్లు చేయుదు? మాతృవధ మహాపాపము. పితృవాక్యము మీఱుటయు నట్టిదే. తల్లి మొదలగువారు వలదనినను శ్రీరాముఁ డరణ్యమునకుఁ బోవుట పితృవాక్యమునకే కదా? అంతయేల? పరశురాముఁడు పితృవాక్యమునకై కదా మాతృవధనైనఁ జేయుట. అయిన నాజామదగ్నికిని నాకును నీభేదము-తండ్రి బ్రతికింపఁగలఁడను శక్తియు, తానైనను బ్రతికింపఁగల శక్తియు నాతనికుండెను. దైవమా! నాప్రాణములిపుడే హరింపరాదా? నేనే యీకరవాలమునఁ గుత్తుకఁ గోసికొందునా? దాననేమి ప్రయోజనము? పితృవాక్యము నడిపినట్టా? ఆత్మహత్య దోష మొకటికూడ వచ్చుఁగదా? అయ్యో! దేవతలకుఁ బశువులకు సయితము తల్లివలయు. తల్లిలేని లోక మేటికి? అట్టితల్లిని నేనెట్లు వధింతు?

చంద్ర—కళానిధీ! మనమువచ్చి రెండుగడియలు కావచ్చె. ఊరక యోచింపనేల? నీవీ కార్యమొనర్పకున్న నీవు పితృవాక్యమునకుఁ దప్పినవాఁడవగుటయే కాక నీతోఁ గూడఁ బతియాజ్ఞ నుల్లంఘించిన పాపము నాకగు. ఊరక కాలహరణము చేసినపిదప జనకునాజ్ఞ నెఱవేర్చియు నాలస్యమొనరించిన పాపముగలుగు.

కళా—అమ్మా! ఇంకవిధిలేదు. చేయుదును. దృఢమానసరాలవై యుండుము.

(అనుబంధము 41.)

చంద్ర—నాకిందైనఁ జాంచల్యముగలదా? నారాయణా! నేను నిష్కల్మష పతివ్రత నేని, పతిని దైవముగా ననవరతము పూజింతునేని, మనోవాక్కాయకర్మములఁ బతిభక్తి దప్పనేని నిరాయాసముగ నీసన్నిధికి నన్నుఁ గైకొనుము. నాకుజన్మములిచ్చితివా జన్మజన్మముల మేధానిధిరాజునే పతిగాఁ జేయుము. ననువిధించినందున కాతనికిని, విధిని నెఱవేర్చినందున కీకళానిధికిని నేపాపమును గలుగకుండఁ జేయుము. తనుజా! సిద్ధముగానున్నాను.

తే॥గీ॥ నీదుసువిచారతయె ప్రోచె నీలవేణి।
నీదుచిరకారితయె మాకునెమ్మినించె।
నేఁటినుండియు నీకీర్తిఁజాటునట్లు।
నీకుఁజిరకారినామంబె నెగడుఁగాత॥

నీకుఁ జిరకారియను నామమిచ్చితి. నేఁడు మొదలుగా నీయశోంకజేగీయమానమగు చిరకారియను పేరఁ బరఁగుదువుగాక.

సులో—కళానిధీ! నీవెవరికెంత యుపకారమొనర్చినను, నాకొనరించిన యుపకృతికి గణనయే లేదు. నీవింత తడయకున్నను యపకీర్తిభరమున నే మడియుచుంటి. మడిసిననేమి? అపకీర్తితప్పకుండును. అయ్యో! వినోదవశమున నేనొనర్చిన చైదమీగతికిఁ బరిణమించెఁగా? నేఁడు మొదలుగ నీదూవ్యవినోదములన్నియు మానితి. నమరక్షించితివి. నాయపకీర్తిఁబాపితివి. మాయమ్మను మాకిచ్చితివి. మీయమ్మను దక్కించుకొంటివి. చిరకారీ! నీచిరకారితమాత్రము నేఁడుండకున్న—అక్కటకటా! తలఁపఁజాల. నేఁడు కృతకృత్యనైతిని. నీకెల్లప్పుడు కృతజ్ఞనైయుందు.

(అనుబంధము 48.)

మేధా—సులోచనా! ఇదిగదా సమయము? నీవై మాచిరకారినింత ప్రశంసించితివి. ఈసంతోషకాలమున నే వాఁడపేక్షించి పరితపించుచున్న నీపాణినిచ్చి ధన్యుఁ జేయుమా!

సీ॥ నానాఁటరాగమున్నతిఁజెందనీయెడ
నిన్నుఁజూడకయున్నవిన్నఁబోవు।
ఆరభిదురపాణి యాభోగమునవహించు
సంతోషమునను నీచెంతనున్న।
గౌరికాంభోజినీకాంతంబునైననీ।
కన్నులఁజూడ నేకోరుచుండు।
మోదంబునను దనకేదారగావలె
నీవంచుఁబూజించుదైవతముల।

తే॥గీ॥ మోహనంబగు నీముద్దుమోముగాక।
చూడఁగాఁగోరఁడన్యంబు సుదతినిన్ను।
ఘనరసావేశితముగాఁగఁ గాంతుఁ జేసె।
నెలమిఁజిరకారినీపాణికితఁడుదగఁడే॥

మంత్రి—(స్వ) ఇందునకేకాఁబోలు నాతిమ్మనిబిడ్డ విషయమై ప్రత్యుత్తరము వ్రాయకుండినది.

సులో. } (సిగ్గుపడుదురు).
చిర. }

మేధా—కుమారీ! ఇంకేటికాలస్యము? (అనియొకచేత సులోచనచేతిని మఱియొకటఁ జిరకారిచేతిని బట్టికలపఁబోవ).

తిలక—(నెదుమదూరి) రాజర్షిచంద్రా! ఈకార్యమువలదుజ్జగింపుము.

మేధా—తిలకా! ఇక్లేల?

[ప్ర: ఋషికుమారుఁడు.]

ఋషి—రాజేంద్రా! చంద్రమౌళి భట్టారకుఁడీబాబును, నీసంపుటమును బంపియున్నాఁడు. (బాబు సంపుటమునిచ్చును)

సులో—మాజననీజనకుల నరయ నీవుపంచినవాఁడా చంద్రమౌళిభట్టారకుఁడు?

మేధా—అవునతఁడే? ఇందేమున్నదో పిదప నరయుదము. తిలకా! ఈశుభకార్యమున కేల యభ్యంతరముఁ జేసితివి?

తిలక—రాజేంద్రా! సదస్యులారా! ఆలకింపవలయు. సూర్యచంద్రులారా! మీరిందులకు సాక్షులు. నేను ఘోరకలుషమొనర్చినదానను. నేముగించువఱకు సద్దుమాడకుఁడు. ఈచంద్రరేఖాసతి పుష్కరాగ్రహారమున మూర్ఛాజాడ్యముతో బాధపడుచున్న పుడొకశిశువుం బ్రసవించె. ఆశిశువువామస్తనముపైన మత్స్యాకృతిగల మచ్చయొకటియుండె. పుట్టిన యాఘడియవఱకుఁ బ్రాణముండకున్నఁ జచ్చినదని యెంచి స్మశానమునకుఁగొనిపోయి ఖననకృత్యమునకు సన్నాహములుచేసి యొకయంబరము మూసి యందుంచియుండ నాకస్మికముగా వనజంతువుల యారావమువిని భయమునఁ బరువెత్తితిని; పోవునపుడు శిశురావము వినఁబడెను. ఆశిశువునకుఁ బ్రాణమువచ్చి

నట్లూహించితి. తిరిగిపోయి నాచేతఁగా నీశిశువుండెదయ్యా విచారింపఁగా నయ్యెడకుఁ గొందఱు కాఁటిపాపలు వచ్చియున్నట్లు తెలిసె. వారేయయ్యుందురని పోయిరో లేక వనమృగములేమైన భక్షించెనో యని సంశయించితి. కాఁటిపాపలవలన నెత్తుకొని పోఁబడి హేమనగరమున మల్లికయను వేశ్యకమ్మఁబడి యందు పెరిగి దైవవశమున మీయొద్దఁ జేరిన యీసులోచన మీకూఁతురను కళానిధి చెల్లెలును గాక యితరము గాదు [illegible] వాకస్మికముగా నీకన్య నాశ్రయించియున్నపుడు పోయి మస్సు గుఱుతించి యంతయు నెఱిఁగితి.

మేధా—ఏమీ? ఏమీ? తిలకా! నిజమా! అహో! ఈచంద్రవశాళి భట్టారకుఁడేమి జాబువ్రాసినాఁడో చూతము. (చదువును).

"రాజర్షి చంద్రా! నీయాజ్ఞ గైకొని హేమనగరమునకు వచ్చి విచారింపఁగా మల్లిక మృతిఁబొందియుండెను. అందుకు విచారించి దానియింటికి వచ్చుచుండిన విటుల విచారింప, వారిలో మనోహరుఁడను వాఁడు కొందఱు కాఁటిపాపలు తనకా కన్నె నమ్మినట్టు మల్లిక చెప్పియుండెనని చెప్పె. వారి పేరులు తెలియవయ్యె. తరువాతఁ గాఁటిపాపలున్న నెలవులఁ బరీక్షించి దాదాఁపుగఁ బదునాల్గేండ్ల క్రిందట హేమనగర ప్రాంతమునకు వచ్చియుండిన వారెవ్వరని విచారించితి. శైలధామపురమునను న్న బొమ్మనాయకుఁడు, వీరలింగము, భైరదేవుఁడు మొదలగువారు వచ్చియుండిరని తెలిసె. ఇది తెలియుట కాఱు నెలలు పట్టె. శైలధామపురమునకు వచ్చితిని. వారిలో బొమ్మనాయకుఁడను వాఁడు మాత్రము జీవించియున్నాఁడు. మోహినియమ్మగారి చక్కనద్రవ్యమున ధనికుఁడై యుండినాఁడు. రెండు మూఁడు నెలలు వానినాశ్రయించినను వాఁడించుకైన సందియమయ్యె తనకేమియుఁ దెలియదనియే చెప్పుచుండె. ఈ వాఁడు మాత్ర మేదోపిల్ల నమ్ముటవలన వానికి ద్రవ్యము వచ్చెనని చెప్పుచుండెను. ఇట్లేయాశ్రయించియుండ వానికిని నవసానకాలము వచ్చె. నన్నే వాఁడు పిలిపించి పుష్కరాగ్రహారమున స్మశానమున గుంతత్రవ్వి పాఁతిపెట్టుటకై యందునుపఁబడిన యప్పుడే ప్రాణములు వచ్చినట్లుండిన యొక్క యాఁడుశిశువుఁ దాను హేమనగరముననున్న మల్లిక కమ్మియుండెననియు, నా చిన్నది యెవరైనది యేదనకుఁ దెలియదనియు నయిన నాశిశువు మచ్చపైఁగప్పఁబడి యున్న యంబరమును మాత్రము తనకాశిశువువలన ధనప్రాప్తి గలిగిన కృతజ్ఞతతో భక్తియుక్తముగాఁ బూజించుచున్నట్టును జెప్పి యీయంబరము నాకిచ్చినాఁడు.

ఈచరిత్రమంతయు కాగితముపైన్ వ్రాసి వానిచే నాలుగు గైకొని నాయొద్దనుంచుకొని యున్నాను. అంబరమును మాత్రము మీకుసంపుటమువేసి బంపియున్నాను. వాఁడు మృతిబొందెను. కొంచమైనను సంశయమిడినఅకుఁ దెలియకున్నందున నిదివఱకు మీకు వ్రాయుటకువచ్చిన జాబులలో విశేషములేవియు వ్రాయకుంటి. నేఁడే పుష్క-రాగ్రహారమునకుఁ బోవుచున్నాను. అంగువిచారించిన నింకను విషయములు తెలియవచ్చునని తోఁచుచున్నది శీఘ్రకాలముననే వచ్చెదను.

శైలధామపురము.

ఇట్లు భవదాశ్రితుఁడు,
చంద్రమౌళి భట్టారికుఁడు.

మేదా—(సంపుటమువిప్పి యందున్న చీరఁ జూపును).

చంద్ర—(చేతఁదీసికొని) ఆహా! ఏమినాపుణ్యము? ఇదినాయది. కళానిధికిఁ గప్పి యుంటిని. అతని నాఁడరణ్యములో హత్యకారులెత్తుకొనిపోవ నిదినాయొద్దనుండె. నాటినుండి మాడ్చనైతి. రావమ్మా! ప్రియపుత్రీ! సులోచనా!

(అనుబంధము 44.)

విశా—ఇఁక నాగతియేమి? నేనెవఁడను?

మేదా—అయ్యో గాఁ! ఇదివఱకు నమగను దోఁచలేదు. ఈవిశాగదుఁడెవఁడు?

అలక—నాశేంద్రా! ఇక్కడనే నాయపరాధము నాకుట. నీవేమి శిక్షవిధించినను నియ్యకొందును. నేనాశిశువునాసక మఱలివచ్చుచో నడుచున్న యొకశిశువు నెత్తుకొని యానారినిచ్చు శూద్రిని నొక్కెంతె గాంచితి. నాశిశువనియుంచి నిలువఁజేసితి. అదిభయగ్రస్తురాలై నాకు నొకసంవత్సరము మీరిన వయసుగల తేజోవంతుని పురుషశిశువు నమ్మెను. శిశుమరణ దుఃఖితురాలకు చంద్రరేఖకుఁ బ్రొద్దుపోవుటకుఁ గారణముగానుండునని యింటికిఁ దెచ్చితి. చంద్రరేఖకుఁ దెలిసిన చిన్నపిమ్మట నామె దుఃఖముఁ జూడఁ జూపక, యాశిశువు నేకనినట్లు చెప్పి విశాసపుచ్చితి. ఆవిశాసమును స్థిరపఱచుటకై, పుట్టినపుడే పండ్లుండెనని, మూఁడుదినములకు మెడలునిలిచెననియు, నెలదినములకు నడువసాగెననియు, రెండు నెలలకు మాటలజేర్చెననియు మృషాలాపములఁ బల్కి విశ్వసింపఁజేసితిని. మూఁడు నెలల తరువాత నీవిషయము మంత్రినంతునకు జాబువ్రాసితి. ఈయపరాధానుసరము నీవెట్లుదండించినను శాపనము,

మేధా—అయిన నీకుమారుఁడెవఁడు? నీవిదివఱకు నెఱుఁగవా?

తిలక—నే నెఱుఁగఁగాని వాని మొలత్రాటనుండిన యీయుంగరమును బ్రాణపదముగా నొద్దనే దాఁచుకొనవచ్చితి. దీనిపై నేమేమో యక్షరములున్నవి. ముందు నీవెందైన విచారించినఁ దెలియవచ్చునేమో (ఒడిలోనున్న తాయెతునిచ్చును).

మంత్రి—(చూచి) హా! జయసేనా! జయసేనా! (విశారదునిఁ గౌఁగిలించిమూర్ఛిల్లును).

మేధా } (సేదదీర్తురు.)
చంద్ర }

మంత్రి—(లేచి) రాజన్యనందనా! వీఁడే నాకుమారుఁడు జయసేనుఁడు. ఈయుంగరము మా తాతలకాలమునుండి మాయింటనుండినది. నాభార్యకళేబరము నేఁజూచిన విశ్వనాథపురమునకును పుష్కరాగ్రహారమునకును సమీపము—

(అనుబంధము 45.)

తిలక—ఔను మఱచితి. ఈకుమారునిఁదెచ్చిన శూద్రుఁడు చచ్చియున్నతల్లియొద్దనుండిన శిశువును దెచ్చినట్లు చెప్పియుండె.

మేధా—ఇంతసంతోషమెందైనఁగంటిమే? ఏమహోన్నత పదవి దీనికెన? మంత్రిగుప్తా! ఆనందవార్ధిలో మనమందఱము మునిఁగి ప్రవాహమునఁ బడిపోవుచున్నాము. నీతమ్మునిఁ జక్రపాలుని పుత్రీసహితముగా రప్పింపుము. మాప్రియపదము మాచినకారికిని మాసులోచనను మీజయసేనునకిని బరిణయము చేయింతము. తిలకా! నీయుపకారమగణ్యము. నీకీర్తి యావచ్చంద్రార్కమై వెలయుఁగాదె? ఈనాటక సూత్రధారిణివి నీవకాదే మాపాలిదైవమవు మాభాగధేయమవు నాకు సులోచనను, మంత్రిగుప్తుని కతని జయసేనుని నీవయిచ్చితివి. మనకందఱ కింత సమ్మద మీమహానుభావుఁడు సింధుకన్యామనోహరుఁడు కలిగించె నతనిధ్యానింతము.

దండకము:-జయజయజయలోకనాథా! బుధారాధ్య వేధోనిలింపాదినాథాదివంద్యా-కళాధామపంకేజనాథాంబకా - సజ్జనాధారనిస్సంగబోధావిధానప్రమేధా సమంచజ్జటాభార వాచంయమాకీనలీలా రమాకోకిలాలాపనిత్యానులోలా-సమాయుక్తనీలా-సమావందితేలా - పరిభ్రాంతకాలాతిగవ్యూప్రవేలా-ఘనాంచత్సుశీలా - శ్రితాశేసమాజాల

నాచాకుబాలాంబుజాతారిఫాలా-విరాజన్మరాళాశ్వతాతా -విశాలాబ్జ నేత్రా-కృపాలోకసంగా-సదాలోకమాతా-సుశీలావినోదా- పరబ్రహ్మ వీవే-జగత్కర్తవీవే-పరేశుండవీవే-గిరీశుండవీవే సురేశుండవీవే - దిగీశుండవీవే-జగత్సాక్షివీవే-త్రికాలుండవీవే-త్రిలోకుండవీవే-త్రిరూపుండవీవే-త్రివాచ్యుండవీవే-త్రివంద్యుండవీవే-త్రిధాముండవీవే-చరాత్ముండవీవే-స్థిరాత్ముండవీవే - సమస్తప్రపంచంబులందున్న జంతుప్రకాండంబులం దున్న తేజోవిలాసుండవీవే - జగద్గర్భ నిన్నున్నుతింపంగ నేనెంత వాఁడన్-హరీ నీప్రభావంబు, నీరూపవిఖ్యాతి, లోకంబులన్ నిండియుండంగనీరమ్యభావంబు వర్ణింపశక్తుండనే వాఙ్మనోగోచరంబౌనె దేవాదిదేవా మహత్త్వంబు,మత్స్యంబవై వారిరాశిం జొరంబాఱి యా సోమకుంజంపవే పెంపవే వేదసందోహముల్, కూర్మరూపంబు వాటించి దేవాసురుల్ మోవఁగా లేనియామందరాగంబు సందియ్యవే-ఇయ్యవే నిర్జరుల్ పొంగఁగా నాసుధాసంపదల్ శ్వేతవారాహవేషంబుఁ జేకొంచు భూమిన్ వరారోహ నీకోరచే నెత్తవే మొత్తవేతుండ్లుగా నాహిరణ్యాక్షు దేవా నృసింహావతారంబు పొంగన్ సభాస్తంభసీమం బ్రభూతుండవై యాహిరణ్యున్ విదారింపవే, నింపవే వత్సలత్వంబు బ్రహ్లాదుపై వామనాంచత్స్వరూపంబు పొంగార వైరిన్ ధరాదానమిమ్మంచు యాచింపవే, యంపవే భూరిపాతాళలోకంబు చేరంగ వానిన్, భృగూత్తంసరాముండవై కార్తవీర్యున్ మహాశౌర్య దోర్దండసాహస్రమున్ గండ్రగొడ్డంట మర్దింపవే, త్రుంపవే వానికంఠంబు, రాముండవై యాజిభీముండవై భూరికాంతారముల్ చేరి నీతండ్రిసత్యాజ్ఞఁబాలింపవే, త్రెంపవే రావణున్, రౌహిణేయుండవై దానవానీకమున్ జించి చెండాడవే, కూడవే రేవతిన్, వల్లవీలోలకృష్ణుండవై, మాతులున్

దైత్యుఁ గంసున్, నృశంసున్ సుపర్వుల్ ప్రశంసింప శాసింపవే, పెంపవే
పాండుభూపప్రజాపాళిపైఁ గూరిమిన్, సారగీతామహార్థంబు బోధింపవే
కల్కిమూర్తి నినున్ నేనుగొండాడఁ జాలన్, విలోకింపఁజాలన్, గుణం
బెన్నఁ జాలన్, మునీశానసందోహప్రేమావలోకా, ఘనహార్యచం
చన్మహాధైర్యరేఖా, సునీడోద్భవాధీశదివ్యోత్తురంగా అనాయాస
నిర్ధూతదైతేయసంఘా, ధనూత్తం. సకారమ్యనిధ్యాతశార్ఙ్గా, మనో
మాత్రసంసృష్టలోకప్రపంచా, మనోజ్ఞప్రకారత్నమాయూరఫించా,
దినాధీశమిత్రాదిదేవేశపూజ్యా, జనాలోకదుర్గమ్య మహాత్మ్యజంఝూ,
అనాధారలోకాధికాధారవిజ్ఞా, దినేశానతేజోతిగమ్యప్రభేటా, అనూ
చానసేవావ సన్నిలకంఠా, అనాధేయగర్భస్థ బ్రహ్మాండభాంఠా, క్షణా
గమ్యావృత్తిప్రకృష్టప్రగూఢా, అనార్ద్రప్రధారావిరాజత్కృపాశా, సుని
ల్పాధరిత్రీ రమాసత్సమేతా, ఖనీభూతకారుణ్యాభంగీసనాథా, అనాయు
త్త్రమాహాత్మ్యశ్రీ వేదాంతపాద్యా, సునాభీసరోజాతస భూతవేధా, అనా
ఖ్యాతదుర్జ్ఞేయలీలావిధానా, సునామప్రభాజాలనిర్ధూతపాప్తా, సునా
శీరచేతస్సరోజద్విరేఫా సునాకద్విషత్కుంభిహర్యక్షశాబా, వినాయు
త్నసీవృత్తసల్లోకగర్భా, సనాథప్రభోపేతవైకుంఠధామా, మనీషావి
చారప్రపనిర్దగ్ధమాయా, వినీలాంచదుత్తుంగదీప్యచ్ఛరీరా అనాదిప్ర
కారస్వసంబోధలీలా సునారాయణా కేశవా వాసుదేవా, దినాధీశమధ్య
ప్రకాంతప్రకాశా, గుణాతీతవాఙ్మానసాతీతవేషా, ఘనానంతసానంద
శశ్వద్విలాసా, మనోబుద్ధికర్మేంద్రియాతీతదేహా, వినాశప్రభాపూరక
ల్పాంతవేళా, నుసిడాయతాకల్పచక్రప్రదక్షా, సురారాతిశిక్షా, సురే
శానపక్షా, మదేభేంద్రరక్షా, సదాదివ్యమోక్షా, నమస్తే నమస్తే నమః

(మంగళం యవనికపడును)

—: చిరకారినాటకము సమాప్తము :—

ఉత్తరరంగము (Epilogue).

———:o:———

[ఒకానొక నటుఁడు ప్రవేశించి.]

హ్లాద: — శ్రీమహనీయ మీచిరకారియనెడు
నామంబునను బొల్చు నాటకరాజ
మాలికించితిరె మహాజనులార
పోలనీనాటకంబునఁ దేలునట్టి
సారాంశమింత యెసంగెడుఁగాదె
కారుణికాఢ్యుఁడు గ్రతపోధనుండు
అమలమానస మనీషాంచితోత్తముఁడు
దమశమాధికుఁడు మేధానిధియొకఁడు
వెలయనయాఢ్యుండు పితృభక్తియుతుఁడు
లలితసద్గుణుఁడు కళానిధియొకఁడు
వీతమర్యాదుండు విటచక్రవర్తి
నూతనమరుఁడు మనోహరుండొకఁడు
బాలిశుండతుల నిర్భాగ్యుండు కలుష
కీలితుండగు శ్వేతకేతుండొకండు
ఉత్తమవంశ మహోన్నతసుగుణ
వృత్తమైతగు చంద్రరేఖయొకర్తు
భూరిశాంతసమేత పుణ్యవిఖ్యాత
ధీరగుణోపేత తిలకయొకర్తు
ఈహారిఘనవేణి యిగురాకుబోణి
మోహనశుకవాణి మోహినియొర్తు
వీరిచరిత్రంబు వీరివృత్తంబు

గారవంబునమీరు గంటిరిగాదె
అలవారిభంగి యింపలరంగఁజూడ
ఫలితార్థమింత యొప్పారెనుఁగాదె
తనరమున్మున్ను మేధానిధిఁగనుఁడు
ఘనకృపాపరుఁడు సంగతభక్తిపరుఁడు
కాయసిద్ధికిఁగాఁగఁ గడఁగిరాజ్యంబు
నాయతమతిఁబాసి యడవికిఁబోయె
అతికలుషాత్ముఁడౌ నతనిసోదరుఁడు
మతిలేనితనమున మానినీమణికి
వినరానియవమాన విధములమిగుల
నొనరించినదిచాల కురతరుకలుష
భరమునవాతన్వి వరతనూజాతుఁ
గరుణయెంచకహత్యకారులచేతఁ
బట్టించిచెఱనుంచి పాపుఁడైబాలుఁ
గట్టావిధింప నాజ్ఞాపించెఁగాదె
ఒకవత్సరంబు దానుగ్రతపంబు
సకలంకగరిమ నింఢారంగఁజేసి
యొలమిమేధానిధి యేతెంచెఁబురికిఁ
దెలిసెఁదోఁబుట్టువు దృఢపాపమెల్ల
నట్టులఁదెలిసియు నతఁడేమిచేసెఁ
గట్టిడియనక దుష్కలుషుండునాక
క్షమియించియాతని కన్నులనిచ్చి
యమరుప్రేమమున రాజ్యంబుననిల్పె

శాంతగుణముమేలు జగతిలోనెందు
శాంతితోఁ ధారుణి సాటిరాఁగలదె
వంచించితలఁగోయు పరిపంథినైన
మంచిమాటలఁజంపు మాదిరివినరె
ఇంత శాంతగుణంబు హితరీతినుండి
కొంతయునరయక గుణమోర్పలేక
ఇదియేమియనక, యొక్కింతయుఁగనక
తుదమొదల్లరయక తోరమైవచ్చు
కోపాగ్నిదహియింపఁ గొడుకునుబంపె
నేపారఁగాఁ దనయింతిఁజంపంగఁ
జూచితిరేయెంత సొబగుఘటించె
నీచిత్రభంగి యీహీనకోపంబు
నాకన్నులనునేను నమ్మనేయంచు
వేకారి తెగఁదీయు విధిఘటియించెఁ
దప్పెఱుంగఁడు తనకన్నులైన
నొప్పక నమ్మరాదొకసారియంచు
చిరకారి తడయుటఁజెల్లగాకున్న
నరుదే కులక్షయంబగుచుండెనని
ఒడలెఱుంగని భంగినోగిఁగలిగించుఁ
గడయంచుమొదలంచుఁ గనలేమినించు
సుతుఁడంచుఁబితయంచుఁ జూడంగలేమి
హితమంచుఁగాదంచు నెఱుఁగంగలేమి
సతియంచు నమ్మంచు సంధింపలేమి
బ్రతుకంచుఁజావంచుఁ బరికింపలేమి

పాటింపఁగా హెచ్చు పాపంబుఁ దెచ్చు
కోపంబ దెన్నఁడు గొఱగాదుసుండి.
ఈచిరకారి మహిమయిందుఁగనరే
వాచామగోచర వైఖరిగాదె
జనకుండు దల్లినిఁ జంపఁదన్పంచె
జననిఁజూడఁగ శోకసంయుక్తిముంచె
మెల్లనఁబిత్రాజ్ఞ మీఱరాదాయెఁ
తల్లిఁ జంపఁగఁ బాపతతి దప్పదాయె
ఇట్టిచో ధైర్యవిహీనతఁగనక
నెట్టనఁబిత్రాజ్ఞ నెఱవేర్ప నెంచ
నమల మానసుఁడితఁడైన కతమున
నమిత సంతోష మేయలరారెఁదుదకు
దల్లిదండ్రుల మాటతలఁబూని సేయ
నొల్లని సుతుఁడుదానుర్వి వ్యర్థండు
శాంతగుణంబునఁ జందంబు లరయ
నింతసంతోష మిట్లితనకిగలిగె
నేకార్యమైనఁ బరీక్షించి యోర్చి
ప్రాకటగతిఁ జేయ వలయునుసుండి.
ఈమనోహరుఁగంటిరే జనులార
శ్రీమీఱ విహరించి చెలఁగినవాఁడు
ఉన్న వేశ్యాలయిండ్ల నొగి లెక్కలేని
కన్నెఱికంబులఁగని మించినాఁడు
మోహినిపట్ల నీమూర్ఖుండు పూర్ణ
సాహసమొనరించె సతిఁగూడనెంచె

ఆమోహినీసతి యతులవాఙ్మహిమ
నేమాయె వీనితుచ్ఛేచ్ఛలనెల్ల
ఇరవారఁజెలుపంగ నెంచినతన్వి
గురువాయెఁ దుదకునీకుటిలచిత్తు
వెలయు మోహినిబుద్ధి వెలయాండ్రకున్న
నిలలోన విటరాజు లెందుండువారు.
శ్వేతకేతునినింకఁ జెచ్చెరఁగనుఁడు
ఘాతక బుద్ధినిల్కడఁగాంచినాఁడు
కనుగొనరాని దుష్కార్యము ల్సేసె
గొనకుఁదానందేమిఁ గొనియెఁగనుండి
తనపాప భరమునఁదానీల్గెగాక
మనయంగ నాయొరులేమైనఁ జెడిరె
నిత్యుండ నేనన్న నెఱినించిపాప
కృత్యంబులొనరింప గీడగుసుండి.
చెలులార పల్లవశ్రీపాణులార
కలవాణులార యోఘనవేణులార
చంద్రరేఖాసతి చందంబుఁగనరె
సాంద్రపాతివ్రత్య సరణికినెలవు
ఏపాపమెఱుఁగని యీమెలనాగఁ
గోపించిపతిఁజంపఁ గొడుకునుబంప
నొక్కమాటనదు సైపోపకపలుక
దక్కటాయనదు కీడాడదు భయము
జెందదుపతిభక్తి చెదరదుదుఃఖ
మొందదుపోలదే యొనరఁగీర్తింప

సతియైననేమి నెంచకమగరూప
మతిశయముగఁగన్న యంగనామణిని
ముద్దులాడినపాప మునకునీశిక్ష
తద్దయుఁదగునంచుఁ దలపోసిచూచె
నాపతిభక్తి యొండధికమైయుండ
నీపైఁదలికిసౌఖ్య మేపారగలిగె
కావునపతిభక్తికంటెనంగనకు.
నేవేళభూషణం బిలలేదుసుండి.
ఈతిలకనొక్కింత వీక్షింపవలదె
యీతన్విసరిసఖువెంబైనఁ గలతె
మఱదిచేసిన యవమానమోరువక
తెఱఁగుమాలంగ గాఁడిలిచంద్రరేఖ
వెనువెంటఁదగిలి బల్విపినంబులనక
వనభూములనక యవారితదుర్గ
సీమలనకపోయెఁ జెలితనంబలర
భామామణియు బెండువారిబల్మూర్ఛ
నామూఁడుమాసంబులలరఁబోషించె
నేమార కుపచారమేపారఁజేసి
నీడఁజాలనియప్డు నెఱినీడనిచ్చు
వాఁడునిక్కపుమిత్ర వరుఁడగుసుండి.
ఈమోహినినిఁజూడుఁడీ చెలులార
ప్రేమంబుదైవారఁ బెంపు చేకూర
నెలతలమేల్బంతి నిక్కమీయింతి
లలనాలలామ యీలావణ్యధామ

ఈనాటిచరితంబు హితదాయకంబు
ఈనారిగుణముల కెనగల్గదెందు
పదిదినంబుల చిన్నిప్రాయమునాఁడె
యొదవెను నెలయాలికొనర నీరమణి
వెన్నతోఁగూడంగ వెలయాలినడక
లన్నియుఁబోసె నీయతివకావేశ్య
పదియునాఱేఁడ్ల ప్రాయంబుదాఁక
నొదవెనాశిక్షిలే యుర్వినీసతికి
బుద్ధివచ్చినదినం బులనుండిచెలువ
శుద్ధవర్తనమన్నఁ జూచియెఱుంగ
దలవ్రాకవిద్యల నన్నియునేర్చె
నలరార సరసవిద్యలఁగూడనేర్చె
ఈరీతినుండియు నీకృత్యమునకు
నారీమతల్లిమనంబొప్పదాయె
ఇదియేమికారణం బిదియేమివిధము
మదిరాక్షులార నెమ్మదినెంచికనుఁడు
బహుజన్మగురుతపః పరిపాకఫలము
అహాహా! యిదేయందు రదిగాదుసుండి
పుట్టఁగావచ్చిన బుద్ధిపుల్లలను
బెట్టినబోవదు పృథివి నట్లౌట
ఘనవంశమునఁబుట్టు కతన నిట్లాయె
ననఁబోదు రేమొ యల్లదిగాదుసుండి
అరయంగనామనోహరుని మోహింప
దరవిందలోచన యటుగానవానిఁ

బరికింపదయ్యె నొప్పకపోయెఁదీన
నరుదేమియనియెద రటుగాదుసుండి
అదియుఁగా దిదియుఁగాదన్న నెట్లన్న
మదిరాక్షులార నామాటవినుండి 168
హృద్యవిద్యలవేర్పటిది కారణంబు
విద్యగా కేమింక వేఱుకారణము
స్త్రీలకువిద్య వచ్చినఁజేటుగల్గు
నాలరులగుదురం చజ్ఞులుకొంద 172
అత్యంతమగుభంగి నాడెదరదియు
సత్యంబుగాదది సత్యంబుగాదు
అతికలుషంబు విద్యలుదెచ్చుననుట
శ్రీతినమ్మఁబోకుఁడీ చెల్లియలార 176
తన్నెందు సన్మార్గదాయినియంచు
సన్నుతించుచునుండ సతులఁజేరంగ
హృద్యేతరమటన్న నీమాటవిన్న
విద్యాసతియునెంత విలపించునదియొ 180
ప్రజ్ఞావిశేషమఙ్ఞ భానునిమాని
యజ్ఞానతిమిరంబు నడుగంగవలెనె
శీతాంశుముఖులార చెల్లియలార
ఈతీరుమీమది నెంచిపాటించి 184
యీవిధిమీసుతల్ హితమతినుండఁ
గానలెననిమీరు కాంక్షింతురేని
మీసుతలకునెల్ల విద్యచెప్పింప
వాసిఁజెందుదు రిది పథ్యంబుసుండి 188

అనుబంధములు.

—:o:—

అనుబంధము.

1. రాగము-ఫరజు ఆదితాళము.

చంద్ర—ఈపగఁజేసెద-వేమిదినాథా-కావవెకరుణనుగైకొనిమనవి ॥ప॥

ఇన్నిదినంబుల-నెన్నడుబాయక-నిన్నుగలిసినె

నున్నతమతితో-నున్నదాన-నే-నున్నదాన-ఇటు

చన్ననౌనా-నె-మన్నమాన-నా-విన్నపమాలకింపుమా॥

2 రాగము-ఖమాజు ఛాపుతాళము.

మేధా—భామాచనదీమానసము-నామోహపు

ప్రేమాయతి-నీమాటల-నేమాడెద-ప్రేమానిని॥

ఇటుతారుమారుగ-సాశెసారెకుసడలియెడదను

బడలికడునడలేదు-ధీరాయతిపైరాజిలకీరీతిగా-నారీమణి ॥౧॥

బాలామణిలీలాయుత-మీలోకము-వాలాయము

చాలావెత-దూలాంగనీ-కేలామతి-యీలాగున ॥౨॥

3 రాగము తోడి అటతాళము.

చంద్ర—అహోవిధినా-కీహీనభంగి

నూహించి తెచ్చిపెట్టె-ద్రోహంబుజేసె ॥పల్లవి॥

మానరానియన-మానంబుగలిగె

నానేరమేమున్న-దోసితివేదీ ॥౧॥

4 రాగము-పీలు ఆదితాళము.

నీతి—ఇంతపాపము-వింటిమె-యెందును వంతలన్నియు వచ్చెనాకునుఁ॥ప॥

ఈనెరమునకు-నింతటిదండన-మానవేశుఁడు-దీనరీతిగనిలిపెను

దీనరీతిపూననైతి-మానిపోతి॥

అనుబంధము.

5 రాగము-ఫరజు ఆదితాళము.

చంద్ర—దీననైతి-దిక్కులేని-నేమిసేతు ॥పల్లవి॥

ధారుణీవరసుతా-దయమాలిపోయితె

రారయిందు-తనయా-రారాయిందు ॥౧॥

6 ఇంగ్లీషు నోటు.

దొంగలు—బాపురేబాపురెజంటగాడి-మాపటియేల నేమాటలాడి

కాపురాలన్నిగూల్చించిసూడి-దోపుదె లేనియాదొంగయేడి॥ప॥

వళ్ళికినూనెలు బాగబూసి-నల్లనిబట్టలుముసుకు వేసి

పల్లెలుపల్లెలెదోసిదోసి-మళ్ళియిల్లుచేరువాడువాసి ॥౧॥

బాకులుగొడ్డలిమచ్చుకత్తి-సాకినకుక్కలుబువ్వతిత్తి

వాకిలితల్పులుపగలమొత్తి-నూకిమోరాకులుచించిహత్తి

6a ఇంగ్లీషునోటు.

దొంగలు—కోబలికోబలికోబలిచల్ - తేబలి తేబలి తేబలిభల్

మాబలి యీబలిసామివాలె-ముందుతావ్రయీపంజులెల్ల

॥బాపు 3॥

7 రాగం-జంఝూటి రూపకతాళము.

కాటిపాపలు—సోలిగాణి యేస్కం-సొంపుచేరి చేసేస్కం

కూళిభాణిబాస్కం-కొంపజేటిచెకోస్కం ॥పల్లవి॥

పెద్దభాంటిదెజ్జా-వెక్కితిరిగమాజ్జా

యెద్దనోటికజ్జా-యెక్కలేకబజ్జా ॥౨॥

మంచిబాతుబాళి-మాకువచ్చెచూళి

పంచితుమ్మెరాళి-సరిసరిమాంకాళి ॥3॥

అనుబంధము.

8 రాగము-కమాజు ఆదితాళము.

తిలో—ఎన్నినాళ్లకయ్యో-యింతమాటవింటి

విన్నదనమెల్లి-పేడెచంద్రరేఖా ॥పల్లవి॥

రావెయోమాయమ్మా-రావెయోమాతల్లీ

రావేచంద్రరేఖా-రావెమోహనాంగి

9 రాగం-ఖమాజు ఆదితాళము.

చంద్ర—తిలకపీఁడెకళానిధి-తలపఁవెలయగనలసుఁతునిక ॥పల్లవి॥

పీఁడెనాదైవము-పీఁడెనాబంగారము

పీఁడునారత్నము-పీనికిగా-నిఘమలబడియడలితి ॥౧॥

ఓరివిశారద-యోరివిశారద

యూరకనవ్వెదె-కేరుచుగిలకిలకిలకిలయుని ॥౨॥

10 రాగము-బేహాగు ఏకతాళము.

చంద్ర—సంతసింపజేసెనేఁడు-గాదెసుదినము

కాదెసుదినము-నేఁడుగాదెసుదినము

ఘనముగనేఁడు-మనసునదీత

ననుమానమెల్ల ॥నేఁడుకాదె॥ ॥౧॥

11 రాగము-దర్బారు రూపకతాళము.

చంద్ర—అన్నయెన్నినాళ్లకయ్యో-నిన్నుజూచితి

విన్నవైతినేఁడుగంటిఁ-గన్నులారఁగా ॥పల్లవి॥

హాకుమారనిన్నుబాసి-శోకవారిధి

పీకమాలిసోలిదిక్కు-లేకయుంటిని ॥౧॥

12 రాగము-హిందుస్థాని తోడి రూపకతాళము.

శ్వేత—క్రూరకర్ముఁడ-నే-ఘోరపాపుఁడ ॥పల్లవి॥

తల్లితాల్మిలేకనిన్ను-బెల్లుశోకవార్ధిముంచి

అనుబంధము.

తల్లడిల్ల జేసినాఁడ-తాళఁజాలనన్ను గావు॥
కోపమేఁచినీకుమారుఁ-బాపివానిజంపనుంటి
శాపమిచ్చియైననాదు-పాపమింతఁబాపుమమ్మ ॥౨॥

13 రాగము-కమాజు ఏకతాళము.

మోహిని—తాపమేప్పైపరాని-పాపిమాటలు-పాపమెంచకింతయైన
నోపినంతనీపనిగా-నాడెదె-దురితమునీ-వాడెదె
పెండ్లిపాటపాడెదె-సరసమువిడ-నాడెదె ॥పల్లవి॥
మాటిమాటికాటలయ్యొనేఁటిమాటలు-సాటిసూటి
పాటిలేనిమాటలెల్ల-నోటనునీ-వాడెదె ॥౧॥

14 రాగము-జంఝూటి రూపకతాళము.

మోహిని—ధీరా-కమలనేత్ర మురవి-దారమాధవా
క్షీరవా-రాశిశయన-శౌరి భూధవా ॥పల్లవి॥
మంగ-ళాంగభూరితరవి-హంగవాహనా
రంగదా-నందసుజన-సంగమోహనా॥

15 రాగము-శాహన రూపకతాళము.

మోహిని—వనధిసుతాలోల-వారిదనీల ॥పల్లవి॥
అనఘాంచితలీలబహు-మునిసంచయపాలా ॥అను॥
సుమదాసురహరణాపరి-సరదాయతఖరకిరణా
విమలాంబుజనయనా-భుజగమహీక్షితశయనా
కమలాసనవినుతనామ-ఘనదైవతగణలలామ
రమణీయాగమభూష-రామకృష్ణసుకవిపోష॥ ॥౧॥

అనుబంధము.

16 రాగము-సురటి ఆదితాళము.

మోహిని—హరికథామృతంబు గలిగిన-నరులకుసుఖదంబు ॥పల్లవి॥

17 రాగము-జంఝూటి ఆదితాళము.

మోహిని—చూచితె-తల్లిరో-నీచవాక్యములాడసాగిరి-నను ॥పల్లవి॥
పాపులై మేనున-నోపనిచోటులఁ-జూపసాగిరి-నీచ ॥౧॥

18 రాగము-శహాన ఆటతాళము.

మోహిని—దీపావళి నెల్లఁ-దెలిసియీమర్వ్రతి-చూపోపకతీసితి॥
నీపాదములనె-నేనమ్మి-తినినాకు-బాపముకాకుండఁ
బరమేశ కావవే ॥౧॥

• హరినారాయణ-నిరతమునీపాద-సరసీజములెనమ్మితి
వరపీతకౌశేయ-పరిపాలింపుమునన్ను-దురితమురాకుండ
సరసీజలోచన ॥౨॥

19 రాగము-కాంభోజి ఆటతాళము.

మనో—చాలదే-ఈబాలజూచిన-జాలదే
బాలసోమునిలీలగేరెకు-ఫాలమునుగన-జాలదే ॥అను॥
కావికెంపుల-దీవి-తేనెల-బావియులరుల
తావిగలిగిన-మోవిచవిగని వెలసిన-జాలదే ॥౧॥
హాళిమీఱిన-మేలిమోమున-బాళిదనరగ
దేలిమదనుని-కేళి నెనయగ వెలసిన-జాలదే ॥౨॥

20 రాగము-ధన్యాసి ఆటతాళము.

మనో—మరుబారికి-దాళజాలగాంతా
గురువైరముజూపదగునె యింత ॥పల్లవి॥
మోహిని—ఘనమానసపాడిగాదీచింత
వినవేటికి-నావిన్నపమునింత ॥పల్లవి॥

అనుబంధము.

మనో—సూనశరంబుల-మానసభవుడే సై

దీనుని ననుగావవే ॥౧॥

మోహిని—పరనారులనుసో-దరులనిచూడక

పరిభవింపగ-బాడియే ॥౨॥

21 రాగము-యదుకుల కాంభోజి ఆటతాళము.

మోహిని—ఇటుబాధింపగా-బాడియే-యాలాగిదేల ॥పల్లవి॥

కటకటాయిదెల్ల-కుటిలరీతిగాదె ॥అను॥

మనో—సుదతీయీచలమేటికే-చూడరాదే ॥పల్లవి॥

మదనుఁడేచసాగె-నదిగో-తాళజాల ॥అను॥

మోహిని—ధీరా-సారా-చారా-మేరా-సముదారమతి ॥ఇటు॥

మనో—బాలా-యీలా-గేలా-మేలా-ప్రతికూలగతి ॥సుద॥

మోహిని—ఘనమా-జనరం-జనమా-మనవిన్-వినుమా-యనుతాప

మగు ॥ఇటు॥

మనో—కలికీ వలపుల్ గులుకన్ వెలయన్ వలదె బలుమోదమున ॥సుద॥

మనో—బలుపాపం బొదవంగన్ ననునీవి ట్లలయింపన్ జనునెదో

సనుగాదె చలమూనంగ లలనావార ములగారించి తలకిం

చంగ ॥ఇటు॥

మనో—ఘనవేణి ననునీవీ గతిద్రోవన్ జనునే-విడజాలన్ విడజాలన్

మనసారంగ ఘనమోదంబు జనియింపగ దనియించంగ ॥సుద॥

మోహిని—కడుపాపంబు జడరూపంబు విడురాగంబు మిడిమేలంబు

దుడుకుననను కడుకొనియిటు దొడరగవల దెడరగుబలు

తడువాటుగద ॥ఇటు॥

అనుబంధము.

మనో—అతులాపాంగ హితమారంగ నుతిసేయంగ మితిమీఱంగ మత
మగునోకో మతిదలపగ నతులిడియను మతియొసగక యతి
వాతగదు ।సుద॥

మోహిని—ధీరాయిదేమి మేరావిరాళి రారానికాంత గోరంగనౌనె
పారంబులేని ఘోరాఘమాయె మారుండనంగ-నేరూపు
వాడౌ మనుజులమ-దిననయము-వాడమడె ।ఇటు॥

మనో—కామాశుగంబు నామానసంబు వేమాఱునాటెనేమంబులేల
వామాక్షియింక-వేమాటలేల యేమన్ననిన్ను నేమానజాల
తమకమునడపగ వశమగునటె ।సుద॥

మోహిని—అతికలుషపుమార్గంబీ - గతిగలపగనీకేలా- హితమతినిదిగో
నీకుఁ - నతులిడెదనుమాయన్న - నుతిగొనిస - మ్మతిగనవె
హితమతియేగతియెఱుగఁ - విశోకొనర - సతీమణుల
ప్రతారణము-మతంబగునె వితావితల్-సంతంబగునె ।యిటు॥

మనో—వనజనయన మేల్వారాం - గనగలసినబాపంబె - వినవలసెనెనీ
మాటల్-ఘనసతి వైతయ్యారె - మనసునసీ-జననమురీ - తిని
మఱువఁ -గనుదర మే-మనంబలర - కనఁదుడుకు - తనంబనగ-
వినంజనునె-మనోజవే-దనంగనవె ॥సుద॥

22 రాగం-కాపి ఆదితాళము.

మోహిని—నరవరకావవే-కరుణాకరయూం-దరిణచే ॥పల్లవి॥
శరణమునొందితి-సరసములాడక-మురహరుసాక్షిగమరలవే॥
నీకునమస్కృతి-రాకుమునాయెడ-జేకొనిమనవిని-జేయవే॥

23 రాగం-కేదారగౌళ తాళంరూపకం.

మనోహర— మానుమునీయనుమానము - జననీ -
హీనపాపుఁడనైననేను-గానని తిసీవిధము ॥పల్లవి॥
పాపుఁడ నెపరమదూరుఁడ-జననీ
శాపమైనసిచ్చినన్ను-ఊపుమరితమీగెడ ॥౧॥

అనుబంధము.

16 రాగం-సురటి ఆదితాళం.

విటులు— హరికథామృతంబు-గలిగిన-నరులకుసుఖదంబు ॥పల్లవి॥
గురుతాపత్రయపరిహరణంబు-సురుచిరంబుఘన
దురితహరంబు ॥అను॥
వినయాధికములు-ఘనసద్గుణములు- వినుతిమెసంగగ-జననం
బొందగ- ననుతాపంబుల- నణంగింపగజా- లినబహుళశక్తుల్
జనితవిరక్తుల్ - దినదినమునుజనుమనమునదనరిన- గుణమునవె
నపిన-జనగణమునుభా-వనులన్-జనులన్-ధనులన్ - ఘనులన్
మునులన్- జేసెడు-ఘనంబు-సువ్రత-దనంబు గురుసద్గుణంబు
పాపనిధనంబుసత్కృతి-ఘనాంబుదంబు॥హరి॥

24 రాగం-గత్తు తాళం.

మల్లిక— ఇంతఅంపముచేసి తెమె-నా-కొంపపాడాయెనయ్యో॥
నినుగుంపటి గాలిచి-చింపి-నింపిచంపకమానసే-మాయలాడి
అంపెలాడి - అంకులాడిసీ - దుంపగోయించి విస్సంపుదాన॥

25 రాగం-కాపి ఆదితాళం.

మోహిని—ఈచీరలుసొమ్ము- లేలావలదు-ఇవియేలా - నీచములగునే॥
పడుపునవీనిని-బడసెనీవేశ్యా-ఉడిగెద-వెడలెద-నొల్లనొల్ల॥
సదనమెయింతయు - సహ్యామునించె - వదలెద-
నొదవదీ-పాపిసొత్తు ॥౧॥

26 రాగం-నాథనామక్రియ ఆదితాళం.

కోటిచెలు—భలిరెమాకొరిచెకులమేకులము - మాకొరిచెకులము॥పల్లవి॥
తిణ్ణాళ్ళైనచోట్ల - తిరిపెములంటపోయి- తిణ్ణాలుమీరిసారి -
తెలిసెటితిరుడుతనము-పణ్ణేమా- అఆ- ఎణ్ణేమా- ఎవరి-
సూణ్ణీకకత్రించేము ॥౧॥
ఎల్లదుత్తిగ్గితిగ్గి-తల్లులెయెత్తుకొన్న పిళ్ళలకళుతులోని-జిల్లెలు
కత్తిరించి-శొల్లెమా-ఊహు-యెల్లెమా-
అఆ కుల్లాయివేయలెమె॥

అనుబంధము.

ఎప్పటికాలికాంత్లు - యెంతెంతో చేసిపట్టి - పప్పించిగుమ్మి
గుమ్మి-పానార్ధీసినగాని- సెప్పేమా- అ ఆ- యిప్పేమా-
మాత్తప్పేమియనలేమె ॥౩॥

27 రాగం-పున్నాగవరాళి తాళం(త్రిపుట.
మోహిని—కరుణాత్ములైనవారు-ధరలేరె నన్నుఁబ్రోవ
భరమాయెఁదాళఁజాల-పరిపాలింపఁగరారే॥పల్లవి॥

27 (a)
మోహిని—జలపానమైన లేక-సొలసితిమూడునాళ్లు
పొలిసెదనడుగైన-నిలమీఁదఁబెట్టఁజాల॥౧॥

27 (b)
మోహిని—అకటామల్లీకయొద్ద-కేఁకబోవవలయునే
వికలంబులాయెఁబ్రాణ-నికరంబులెల్లనాకు॥౨॥

28 రాగం-నాథానామక్రియ ఆదితాళం.
కోటిచెలు—పోతులన్న-దున్న పోతులన్న ॥పల్లవి॥
ఊరకుండ్లే వేమిరా-ఊగులాడే వేమిరా
పారిపోకుంటేసీ-పానాల్దక్కవురా ॥౧॥
పొన్నుసీదెమిరా-పోరుతా వేమిరా
కన్నుగాన వేమిరా-కొన్నుతాంసూడరా ॥౨॥

29 రాగం-ఖమాజు ఆదితాళం.
విశా—దుర్మతులారయీ-కర్మమెలా ॥పల్లవి॥
మర్మముచీల్చెద-మానుడింక ॥పల్లవి॥
దుర్జనులారయో- దుష్టులారా- కర్జముదీర్చెద- గానిరండి ॥౧॥

30 రాగం బాగ్ రూపకతాళం.
విశా—సారసాక్షి యిందురాగ-గారణమేమి
భూరికాంతారసీమ- జేరనేటికి ॥పల్లవి॥
ఏకతంబు కాన జేరు- టేమి కార్యము
శోకమేచిబీదపడితి- వీకమనగా॥౧॥

అనుబంధము.

31 రాగం-కల్యాణి ఆదితాళం.

మోహిని—విధినాకీ-సుఖమిచ్చెను-విధవిధాలసంతోషమే హెచ్చెను॥
ఇన్నాళ్లదుఃఖము-లన్నియుదీఱిచి-సన్నిందునిలిపి-పున్నెముగని
సంతాపమంతయు - నంతమునొందెను-ఎంతోయుల్లాసము -
సంతోషమాయె ॥౨॥

32 రాగం-బాగ్ ఆదితాళం.

మోహిని—చందమొప్పనిట్టిదనుచు-నిందుదెలిసెమోహము
అందమారజూడవెలసె-గ్రందుకొన్న దాహము ॥పల్లవి॥
మంగళాంగదర్శనమున-బొంగునంతరంగము
పొంగికోరెసూనసమా-లింగనంబు సంగము॥౧॥

33 రాగం-పూర్వి ఆటతాళం.

మోహిని—గంభీరమై- రాజిలె॥ జృంభితరంభోరువు
పుంభావముసంభోగము ॥పల్లవి॥
పీడఁగ మేఘమటు-వాడఁగఁజందురుఁడు
ఆడఁగకులగిరు-లాకాశమేయల్లాడగ ॥౧॥
కొంకక యింకామఱి యింకామఱి యింకామఱి
యింకామఱి యనునల పంకజాక్షియుపరతి॥
ధారుణిసోలఁగఁ-దారలురాలగ
సారెకుసారెకును-జంఝానిలమేపారగ ॥3॥

34 రాగం-కల్యాణి ఆదితాళం.

మేధా— రావమ్మా-కీర్తి-తేవమ్మా-పుత్రి ॥పల్లవి॥
విలసిలసీకునీ-సులోచనయనుపేరు
బలముగనిచ్చెద-నెలఁతగై కొమ్మా ॥౧॥
నీవుమాదానవు-నెమ్మిగగోడలు
గావలెనమ్మ యో-కనకఁపుఁబొమ్మ ॥౨॥

35 రాగం-జోగిసావేరి ఆటతాళం.

మోహిని—నను బ్రోచి-కరుణించి-చనవిచ్చి జనకా
అనురాగమునమన్నిం-చినవాడవనఘా ॥పల్లవి॥

అనుబంధము.

గురుకారుణ్యాము-జూపి-తరు ణాసిఖుణము
బెరిగెనాపయిదీక్ష ధరజాలఘనము ॥౧॥

36 రాగం మోహన తాళం రూపకం.

సులో—ఎంతనన్ను బ్రీతిచేసితి. అంతరంగమందుజూడ
జింతమాన నేనుజాల ॥పల్లవి॥

మేధా—ఇంతభూరిచింత యేటికి పంతమానుమింక
గుటిలకుంతలా సరోజపాణి ॥పల్లవి॥

సులో—మా న-జా ల-నా వ్ర-త॥౧॥

మేధా—కాం-తా యే లా యీ-లా-గు ॥౧॥

సులో—మాన జాల-నిక్క-. మేను-మాన జాల నీ॥౨॥

మేధా—మాన-సంబు-లోన జింత మాన-వేల.నీ ॥౨॥

సులో—ప్రీతని-మానుడు-నన్నను వంతల-మానగజాలను నీ ॥3॥

మేధా—కాంతరో నీవిటు మానక-చింతల-నాకగు శోకము-నీ॥3॥

సులో—నీమెచ్చిన-యీమచ్చిన-ప్రేమాయతి-నేమాదిరి-నేమారక-
యేమిఋదు-నీ॥౪॥

మేధా—ఈక్రైవడి శోకింపగ నీ కేటికి రాకాసుని శాకాంతము ఖీకామిని నీ

సులో—ఇదెతగునె-మ్మదిగనినీ- సదనమునఁ- గుదురుకొనఁ-పొదలిన
వగలు-చెదరిచెదరి-మొదల-మొదలనే వదలెనుజనకా-నీ॥౫॥

మేధా—ఘగువరోనీ- వగణితరీ-తిగనిటులీ - వగబొగల-దగవిదియగునే-
మిగుల-నెగులు-దగిలి-పొగిలెదు-పగదియుదగునే॥౫॥

37 రాగం-అఠాణ తాళం రూపకము.

సులో—చెలినిన్ను జూడగంటి-చాలఁగ
భళినీదుమోమె చాటదె వెలయంగజంద్ర రేఖాత్వము ॥పల్లవి॥

చంద్ర—పాపాత్మ యెవడవీవు-వచ్చితి
నాపాలనిట్టులాడి నాకోపానలంబుపాలయ్యెదు ॥పల్లవి॥

37 (a)

సులో—నినుజూచిమోహమేచి-చనుదెంచినాడనింతిరో
అనుతాపమాఱ్చుకం తాలిం-గనమిచ్చినన్ను మన్నింపవె ॥౧॥

అనుబంధము.

సులో—అలసితిసిలబడి బలువిడుమలబడి నలికితిపలికితి సొలయుచు నలఘుసు మలమడిదలచినగలకలు గలుగనెవిలయము వెల యుటగలదె॥

మేదా—వినయముదనరగ వనితరొమనమున జెనుపకుమనయము ఘన విఘయొనసిన దినమున దనరినచను వెత లనుపొగలు నగడు ఘప ముగదనయ॥

("వడిపుత్రభిక్ష" యను మెట్టు)

45 రాగం-శ్రీరాగము ఆదితాళము.

మంత్రి—నన్ను గన్నతండ్రి చూడరా రారా జయసేనకుమారా ॥పల్లవి॥
ఎన్నాళ్ళకునిను గన్నులజూచితి మన్నించిజనకు నన్నా చేకోరా ।౧।
నాపుణ్యమునను నాకులభించితి కాపాడిటినను భాపాడారారా ।౨।

రాగము తాళము.

నారక్క—చింతమానిచిగురుసూడి చిన్నదానిబిగువుసూడి వస్త్రపోత నాదిసూడి ఒకరాత్రినిదురసూడి॥

(ఈపాట 9వ పేజీన నారక్క పాడుచు ప్రవేశించునదిగా భావించవలయును.)

మంగళం.

రాగం-మోహన ఆదితాళము.

మంగళమగణితనామా-మణియుతధామా
మంగళాంగపరమా దేవా భవలోకేశా
దితికులమదరిపు సంహారశశిధర శ్రీకర
పురహార దీనపాల వరదా ॥మంగళం॥
సారధీరమన సురేశవినుతా
మారవైరిఘన విరాగకలితా
దురితహరణ విమలచరణ
భూరితర పాపహార గాండీవర ॥మంగళం॥
విమలవేష విగతదోష అమరపోష
అమృతభాష రామకృష్ణ ధీరకవి వరనుత ॥మంగళం॥

బళ్ళారి రమావిలాస ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.